మాలెక్
గత వారం రోజులపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం : fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
27-7-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 177, పేజీలు : 10+4 వెల : 6.50

మచిలీపట్టణంలో మహిళా డాక్టర్ హత్య 2లో

బీహార్‌లో కాల్పులు.. ఒకరి మృతి, పలువురుకి గాయాలు 5లో



# మోడీ సర్కార్‌పై అవిశ్వాస తీర్మానానికి స్పీకర్ అనుమతి

**న్యూఢిల్లీ, జులై 26:** కాంగ్రెస్ ఎంపి గౌరవ్ గగోయ్ ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై చర్చ చేపట్టేందుకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అనుమతి ఇచ్చారు. అయితే తీర్మానంపై చర్చకు చెందిన తేదీని, సమయాన్ని త్వరలో ప్రకటించనున్నట్లు స్పీకర్ తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ కూడా అవిశ్వాస తీర్మానంపై నోటీసు ఇచ్చింది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఆగస్టు 11వ తేదీన ముగియనున్న విషయం తెలిసిందే. ఇక ఈ రోజు లోక్‌సభలో విపక్ష పార్టీలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై చర్చించేందుకు కేవలం 13రోజులు మాత్రమేఉన్నాయి. అయితే పద్ధతి ప్రకారం అవిశ్వాస తీర్మానంపై చర్చను షెడ్యూల్ చేసేందుకు లోక్‌సభ స్పీకర్ 10 రోజుల సమయాన్ని తీసుకునే వీలుంది. బిఆర్ఎస్ ఎంపి నామా నాగేశ్వరరావుతో పాటు కాంగ్రెస్ ఎంపి గౌరవ్ గగోయ్ కేంద్రంపై అవిశ్వాస తీర్మానం నోటీసు ఇచ్చారు. సుమారు 50 మంది ఎంపిలు ఆ నోటీసులపై సంతకాలు చేసినట్లు తెలుస్తోంది. ఇవాళ లోక్‌సభ, రాజ్య సభల్లోనూ మణిపూర్ అంశంపై రభస కొనసాగింది. రెండు సభలను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. ≫2



ప్రకాశం బ్యారేజీ నుంచి దిగువకు వరద నీరు విడుదల చేస్తున్న దృశ్యం

# రాష్ట్రమంతా కుండపోత

- పొంగిపొర్లుతున్న వాగులు, కాలువలు
- బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం
- మరో మూడు రోజులు భారీ వర్షసూచన
- కాకినాడ, కృష్ణా, ఎన్టీఆర్, అనకాపల్లి, విశాఖ జిల్లాల్లో పంటలకు భారీ నష్టం
- ప్రకాశం బ్యారేజ్‌కు భారీగా చేరుతున్న వరద నీరు

గోదారి-శబరి నదుల ఉగ్రరూపం 2లో

**విజయవాడ, జులై26, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో మరో మూడు రోజులు వర్షాలు కొనసాగుతాయని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. బుధవారం రాష్ట్రమంతట వర్షాలు కురుస్తునే ఉన్నాయి.నాలుగు రోజులుగా కురుస్తున్న వానలతో ప్రజాజీవనం అతాకుతలమవుతుంది. భారీ వర్షాలను దృష్టిలో ఉంచుకుని పలు జిల్లాలను వాతావరణ శాఖాధికారులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.వానలకు పలు జిల్లాల్లో వారి నారుమళ్ల నీట మునిగాయి. వేకువ జాము నుంచి దాదాపు రోజంతా మధ్య,మధ్యలో కొంత తెరపి ఇచ్చినా వాన జల్లులు పడుతున్నాయి.బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడనం నేడు వాయుగుండంగా మారే అవకాశాలున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది.దీని ప్రభావంతో మరో 72 గంటల పాటు వానలు రాష్ట్రమంతటా కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖాధికారులు చెబుతున్నారు. ఇది ఉత్తర ఆంధ్రప్రదేశ్ - దక్షిణ ఒడిశా తీరాల మీదుగా వాయవ్య దిశగా నెమ్మదిగా కదులుతోందని వెల్లడించారు.దీని ప్రభావంతో కోస్తా,రాయలసీమల్లో బుధ, గురువారాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విజయవాడ (అమరావతి)వాతావరణ కేంద్రం డైరెక్టర్ స్టెల్లా తెలిపారు.గంటకు 30-40 కిలో మీటర్ల వేగంతో జలమైన గాలులు వీయవచ్చునని తెలిపారు.

అల్పపీడన ప్రభావంతో కోస్తాలో ఎడతెరపి లేకుండా వానలు పడుతున్నాయి.కాకినాడ, కృష్ణా, ఎన్టీఆర్,అనకాపల్లి,విశాఖ పట్టణం జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి.వానలు ప్రభావంతో కృష్ణా జిల్లాలో భారీగా వరి నారుమళ్లు నీట మునిగాయి.తిరువూరు,నందిగామ, మైలవరం నియోజకవర్గాల్లో వాగులు పొంగుతున్నాయి,ఎన్టీఆర్ జిల్లాలో కట్టలేరు. వైరా, మున్నేరు,పాలేరు వంటి కృష్ణానది ఉపనదులు పొంగుతున్నాయి. కంచికచర్ల సమీపంలో మున్నేరుపొంగిచెవిటికల్లు రోడ్డుమీదకురావడంతో ఆ దారిలో రాకపో ≫2



చింతూరువద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న శబరి నది



# సంక్షేమ హాస్టళ్లు డిజిటల్

## కలెక్టర్లు హాస్టళ్లను పర్యవేక్షించాలి : సిఎం జగన్

**విజయవాడ,జులై26.ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అన్ని సంక్షేమ వసతిగృహాల్లో పూర్తి మౌలిక సదుపాయాలు కల్పించాలని సిఎం జగన్ ఆదేశించారు.ఈ అంశంలో చేపట్టిన పనులన్ని త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు, రాష్ట్రంలోని అన్ని సంక్షేమ వసతి గృహాలను ఆధునీకరిస్తున్నారు.వీటన్నింటిని డిజిలైటేషన్, కంప్యూటర్లు సదుపాయం కల్పిస్తున్నారు. ఈ దిశలో సిఎం జగన్ ఆదేశాలను అనుసరించి అధికార యంత్రాంగం కార్యచరణను చేపట్టింది. కొత్తరూపం కల్పించే దిశలో ప్రభుత్వం చర్యలు చేపట్టింది.అన్ని విధాలు మెరుగైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ప్రణాళికబద్దంగా ప్రణాళికా యుతంగా కార్యచరణ చేపడుతుంది. ఆధునీకమైన రీతిలో సంక్షేమ హాస్టళ్ల గదుల్లో సదుపాయాలు,టాయిలెట్‌ల సౌకర్యం అందుబాటులోకి తీసుకుని వస్తున్నారు. ఈ సదు ≫2



# సీమ ప్రాజెక్టులు రద్దుచేసిన జగన్

## ఇరిగేషన్ ప్రాజెక్టులపై చంద్రబాబు పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్

**అమరావతి, జులై 26, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర చరిత్రంలో ఏ ముఖ్యమంత్రి చేయనంత ద్రోహం జగన్ రాయలసీమకు చేశారని, జగన్‌రెడ్డి ముమ్మాటికీ రాయలసీమ ద్రోహి అని అనటానికి ఆ ప్రాంతంలోని ప్రాజెక్టుల్లో నాలుగేళ్లలో జరిగిన పనులే నిదర్శనమని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు అన్నారు.. జగన్ పోవాలి సీమలో సిరులు పండాలని అన్నారు. ఒళ్లు చించుకుని నోటికొచ్చినట్టు మాట్లాడటం కాదని, సీమకు చేసిన అన్యాయంపై సమధానం చెప్పాలనిఅన్నారు.. కరువుప్రాంతాన్ని కరువు ప్రాంతంగా చూడకుండా, కులాలు, ≫6





విశాఖపట్నంలో భారీవర్షాలకు చెరువులను తలపిస్తున్న రోడ్లు


బుట్టాయగూడెం మండలం కెఆర్‌పురంలో రహదారిపై పొంగి ప్రవహిస్తున్న తూర్పు కాలువ


నందిగామ ఆర్టీసి బస్టాండ్‌లో భారీగా చేరిన వరదనీరు

# కుండపోత

≫ కలు నిలిచిపోయాయి. ప్రకాశం బ్యారేజీ నుంచి 7400 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. ఆనకట్టకు భారీగా వరద నీరు వచ్చిచేరుతుంది. జిల్లాలో వత్సవాయి, పెనుగంచి ప్రోలు శివారుల్లో మున్నేరు పొంగిపోర్లుతుంది. వత్సవాయి మండలం పోలంపల్లి ప్రాజెక్టు వద్ద వరద ఉధృతి పెరుగుతుంది. ఉమ్మడి గోదావరి జిల్లాలో గోదావరి నది ఉప్పొంగుతుంది. అల్లూరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, పల్నాడు, గుంటూరు, బాపట్ల, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో అక్కడక్కడా నేడు భారీ వర్షాలు కురవచ్చునని విపత్తుల నిర్వహణ సంస్ధ ఎండీ బీఆర్ అంబేద్కర్ తెలిపారు.

విజయవాడ నగరంలో వర్షం భారీగా కురుస్తుంది. నగరంలోని లోతట్టు ప్రాంతాల్లో వాననీటిలో మునిగి ఉన్నాయి, కారల్‌మార్క్స్, మహాత్మాగాంధీ రోడ్లు క్రాస్‌ల వద్ద అక్కడ వాన నీరు రోడ్డు మీదకు చేరుతుంది. రాష్ట్రంలో గుంటూరు, విశాఖ, ఏలూరు. కాకినాడ, శ్రీకాకుళం, భీమవరం, రాజమండ్రి నగరాలపై వర్షం ప్రభావం కన్పించింది.

# మచిలీపట్టణంలో మహిళా డాక్టర్ హత్య

**విజయవాడ,జూలై26,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణాజిల్లా కేంద్రం మచిలీపట్టణం నగరంలో పిల్లల వైద్యనిపుణురాలుగా మంచి గుర్తింపు ఉన్న ముచ్చెర్ల రాధ హత్యకు గురయ్యారు. డాక్టర్ రాధ, తన భర్త డాక్టర్ ఉమామహేశ్వరరావుతో కలిసి నగరంలోని జవ్వారుపేట జంక్షన్‌లో నివాసముంటున్నారు. అక్కడే చిన్నపిల్ల వైద్యశాలను నిర్వహిస్తున్నారు, గత రాత్రి ఆమెను గుర్తు తెలియని దుండగులు గొంతు కోసి అతికిరాతకంగా హత్య చేసారని బుధవారం ఎస్పీ రవి ప్రకాష్ తెలిపారు. మంగళవారం రాత్రి ఆస్పత్రిలోని కిందిఅంతస్తులో ఓపీ(అవుట్ పెషెంట్)లను చూస్తున్నారు. తన భార్య ఎంతకు కిందకు రాకపోవడంతో ఫోన్ చేసారు. అయినప్పటికి ఆమె స్పందించలేదు.


హత్యకు గురైన ముచ్చెర్ల రాధ (ఫైల్)

ఉమాహేశ్వరరావు మొదటి అంతస్తుకు వెళ్లి చూడగా, తల, గొంతు భాగంలో తీవ్రగాయాలతో రాధ రక్తపు మడుగులో పడి ఉంది. దీంతో వెంటనే ఆయన పోలీసులను ఫిర్యాదు చేసారు. ఇంట్లో కారంపొడి చల్లి ఉండటంతో పాటు, రాధ ఒంటిపై ఉన్న బంగారు నగలు అపహరణకు గురయ్యాయని చెప్పారు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు క్లూస్‌టీం సాయంతో ఆధారాలు సేకరించే ప్రయత్నం చేసారు. నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టారన్నారు. ఘటన స్థలానికి క్లూస్ టీమ్ చేరుకుంది. డాగ్ స్క్వాడ్‌ను రంగంలోకి దించినట్లు పోలీసులు తెలిపారు. ఇందుకు సంబంధించి ఆధారాలు సేకరిస్తున్నా రన్నారు, హత్య జరిగిన ప్రదేశాన్ని ఎస్పీ రవి ప్రకాశ్, డీఎస్పీ మాధవరెడ్డిలు పరిశీలించారు. ఇంటికి సమీపంలోని సీసీ పుటేజ్‌ను పోలీసులు పరిశీలిస్తున్నారు

# సంక్షేమ హాస్టళ్లు డిజిటల్

≫పాయాలతో పాటుగా హాస్టళ్లలో డిజిలైటేషన్, విద్యార్థులకు ఉపకరించే రీతిలో కంప్యూటర్లు ఏర్పాటు చేసే దిశలో ఆలోచన చేస్తుంది. సమాచార, ప్రజాసంబంధ వ్యవహారాలశాఖ ద్వారా లభించిన సమాచారాన్ని అనుసరించి రాష్ట్రంలో వసతి గృహాల్లో అన్ని మెరుగైన పరిస్థితులుండాలనే దిశలో ప్రభుత్వం కార్యచరణ చేపట్టింది, ఆయన సంక్షేమశాఖల పరిధిలో పనిచేస్తున్న ఈ వసతి గృహాల స్థితిగతులపై అవగాహనను అధికారులు కలిగి ఉండాలన్నారు. సంక్షేమ హాస్టళ్ల కీలకంగాను, వివిధ అభివృద్ధి కార్యక్రమాల అభివృద్ధిని గురించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సంబంధిత అధికారులతో ప్రత్యేకంగా మాట్లాడారు, నాడు-నేడు రెండో విడుత కార్యక్రమాలను అమలుచేసి, సంక్షేమ హాస్టళ్లను అభివృద్ధి చేయాలనుకుంటుంది. రాష్ట్రంలో సాంఘిక, గిరిజన, బిసి, మైనారిటీ సంక్షేమశాఖలకు సంబంధించి 4,472 హాస్టళ్లలో 4,84,862 మంది విద్యార్థులున్నారని అధికారుల నివేదికలను అనుసరించిన సమాచారం. నాడు-నేడు 2వ దశ కార్యక్రమంలో ఆ హాస్టళ్లలో మార్పులు జరుగుతున్నాయని సిఎం జగన్ వ్యాఖ్యానించారు. విద్యవ్యవస్థలో అమ్మఒడి ఒక కార్యక్రమం విప్లవాత్మక మార్పులకు నాంది పలికిందన్నారు. అనేక విధాలుగా విద్యవ్యవస్థను పటిష్టం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గోరుముద్ద, కంటివెలుగు, చిరునవ్వు కార్యక్రమాలను వారి క్షేమం కోసం ఏర్పాటు చేసామన్నారు. గోరుముద్ద ద్వారా నాణ్యమైన ఆహారాన్ని అందిస్తున్నామన్నారు నాడు-నేడులో భాగంగా హాస్టళ్లలో పూర్తి వసతులు కల్పిస్తామన్నారు.

అన్ని హాస్టళ్లలో నాణ్యమైన ఆహారం, పరిశుభ్రత (శానిటేషన్), చక్కటి వాతావరణం, విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు ఉండాలన్నారు. బెల్టులు, దుప్పట్లు, అల్మరాలు, మంచాలు, ఇతర కనీస వసతులు కల్పించాలన్నారు. ముఖ్యంగా పిల్లలకు మంచి పౌష్టికాహారం అందించాలన్నారు. జగనన్న విద్యాకానుకను హాస్టల్ విద్యార్థులకు కూడా అందజేయాలి. కాబట్టి హాస్టళ్లలో కూడా స్థితిగతులు పూర్తిగా మారాలి. వసతి గృహాల్లో ఉన్న పిల్లల అవసరతలపై పూర్తి అధ్యయనం, అవగాహన ఉండాలన్నారు. అక్కడ మంచి వాతావరణం, మంచినీటి వసతి, టాయిలెట్స్, మంచి నివాస వసతి ఉండాలన్నారు. దీనిపై మనం ఏది చెప్పినా తప్పనిసరిగా అమలు చేయాలన్నారు. జిల్లా కలెక్టర్లు కచ్చితంగా ఎప్పటికప్పుడు హాస్టళ్లపై అప్డేట్ సమాచారాన్ని తీసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించి సమగ్ర అవగాహన కోసం జిల్లా కలెక్టర్లు ఒక షెడ్యూల్డ్ నిర్ణయించుకుని హాస్టళ్లపై ఆకస్మిక దాడులు చేయాలన్నారు.

అవసరాన్ని బట్టి హాస్టళ్లలో నిద్రచేయాలన్నారు. హాస్టల్స్‌లో వైద్య సదుపాయాలు విషయంలో అధికారులు పూర్తి శ్రద్ధపట్టాలన్నారు. విధిగా ఆరోగ్యకార్యకర్తలు సంక్షేమ వసతి గృహాలకు వెళ్లి వైద్యపరీక్షలు అందించాలన్నారు. బి-12 వంటి విటమిన్‌లు అందించాలన్నారు. కీలకంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు విధిగా హాస్టల్స్‌కు నిర్దేశిత ప్రణాళికను అనుసరించి వెళ్ళాలన్నారు. అదే విధంగా ప్రతి సంక్షేమ హాస్టల్స్‌లో టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉండాలన్నారు. హాస్టల్స్ వాతావరణం పరిశుభ్రంగా ఉండాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యస్థితిగతులపై కచ్చితమైన పర్యవేక్షణ ఉండాలన్నారు.

# అవిశ్వాస తీర్మానానికి స్పీకర్ అనుమతి

≫ మధ్యాహ్నం 12 గంటల తర్వాత సమావేశమైన లోక్‌సభలో స్పీకర్ ఓం బిర్లా అవిశ్వాస తీర్మానంపై చర్చ చేపట్టేందుకు అనుమతి ఇచ్చారు. అవిశ్వాస తీర్మానాన్ని గగోయ్ సభలో ప్రవేశపెట్టారు. అందుకు స్పీకర్ స్పందిస్తూ త్వరలో చర్చ, తేదీ, సమయాన్ని వెల్లడించనున్నట్లు చెప్పారు. మణిపూర్ అంశంపై చర్చకు సిద్ధమే అని కేంద్రం అంటోంది. కానీ చర్చను తీసుకురావడం లేదని కాంగ్రెస్ ఎంపి కె సురేశ్ తెలిపారు. ప్రధాని మోడీ సభకు రావడం లేదని, ఆయన తన ఛాంబర్‌లో కూర్చుంటున్నారని, కేవలం మీడియాతో మాత్రమే మాట్లాడుతున్నారని ఎంపి సురేశ్ ఆరోపించారు. అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు తమ వద్ద కావాల్సిన సంఖ్యాబలం ఉందన్నారు. బిఎస్పీ ఎంపి మాలూక్‌నగర్ లోక్‌సభలో మాట్లాడుతూ అవిశ్వాస తీర్మానంపైచర్చిస్తామన్నారు. మణిపూర్‌పై పూర్తిస్థాయిలో చర్చ జరుగుతుందన్నారు. సిఎంను మార్చాలని డిమాండ్ చేశామన్నారు. రాజస్థాన్‌లో దళితులపై జరుగుతున్న దాడులు, అత్యాచారాల గురించి కూడా చర్చించాలన్నారు.

మణిపూర్ అంశంపై పార్లమెంట్‌లో విపక్షాల ఆందోళన కొనసాగుతోంది. మణిపూర్‌పై ప్రధాని మోడీ మాట్లాడాలని డిమాండ్ చేస్తూ లోక్‌సభలో ప్రతిపక్ష ఎంపిలు నిరసనకు దిగారు. ప్లకార్డులు చేతబట్టి నినాదాలు చేశారు. విపక్షాల ఆందోళన నడుమ లోక్‌సభను స్పీకర్ బుధవారం ఉదయం వాయిదా వేశారు. ప్రధానమంత్రి పార్లమెంటును గౌరవించాలి. ఇది రాష్ట్రపతి పాలన కాదు, ఇది పార్లమెంటరీ ప్రజాస్వామ్యం లోక్‌సభ స్పీకర్ ఆమోదించిన అవిశ్వాస తీర్మానంపై కాంగ్రెస్ ఎంపి కార్తీ చిదంబరం మాట్లాడారు. ఢిల్లీ పాలనాధికారాల బిల్లుపై కాంగ్రెస్, బిఆర్ఎస్‌లు విప్ జారీ చేశాయి. లోక్‌సభ ఎంపిలు సభకు తప్పనిసరిగా హాజరుకావాలని విప్‌జారీ చేశారు. ఢిల్లీ పాలనాధికారాల బిల్లుకు వ్యతిరేకంగా ఓటేయాలంటూ విప్‌లో పేర్కొన్నారు. మణిపూర్ అంశంపై పార్లమెంట్‌లో నెలకొంటున్న గందరగోళంపై రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జునఖర్గే కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు లేఖ రాశారు. ప్రధాని మోడీ వచ్చి మాట్లాడమని మేం కోరుతున్నాం. ఆయన మౌనం ఆయన ప్రతిష్టకే భంగం కలిగిస్తుంది. దేశ ప్రజలకు మేం కట్టుబడి ఉన్నాం. అందుకు తగిన మూల్యం చెల్లించుకుంటాం అంటూ లేఖలో పేర్కొన్నారు. ప్రధాని మోడీ గైర్హాజరు విపక్ష సభ్యులు నిలదీయడంతో సభలో గందరగోళం నెలకొనగా లోక్‌సభ మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా పడింది. బిఆర్ఎస్ ఎంపిల అవిశ్వాస తీర్మానంపై ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపి అసదుద్దీన్ ఒవైసీ సంతకం చేశారు. రాజ్యసభలో కాంగ్రెస్ నేత మల్లిఖార్జునఖర్గే మైక్‌ను ఆపేశారంటూ ప్రతిపక్షాలు నిరసనకు దిగాయి. మైక్ ఆపేయడం వల్ల తన ఆత్మగౌరవం దెబ్బతిందని వాదించారాయన. అయితే తాను మైక్ ఆపలేదని చైర్మన్ ధన్‌ఖడ్ స్పష్టం చేశారు. అయినా ఆ వివరణతో ప్రతిపక్ష సభ్యులు సంతృప్తి చెందక నిరసన కొనసాగిస్తున్నారు. రాజ్యసభలోనూవిపక్షాల మొండిపట్టు. మణిపూర్‌పై చర్చ జరగాలని డిమాండ్ చేశారు. మణిపైర్ పరిస్థితులపై ప్రధాని మోడీ స్పందించాలని బిఆర్ఎస్ ఎంపిలు డిమాండ్ చేశాయి. లోక్‌సభలో ఎన్డీయే కూటమి బలం 330, ఇండియా కూటమి బలం 141, ఏ కూటమిలో లేని మరో 64 మంది ఎంపిలు. ఆరు ఎంపి స్థానాలు ఖాళీ ఉన్నాయి. అవిశ్వాస తీర్మానంపై 50 మంది ఎంపిలు సంతకం చేశారు. వీగిపోతుందని తెలిసికూడా. అవిశ్వాసంతో మణిపూర్ అంశంలో కేంద్రంపై ఒత్తిడి తెచ్చే దిశగా విపక్షకూటమి ప్రయత్నిస్తోంది. మణిపూర్ అంశంపై విపక్ష కూటమి ప్రభుత్వంపై పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను అడ్డుకుంటున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే ప్రధాని చర్చకు రావాలన్న డిమాండ్‌కు కేంద్రం సంసిద్ధత వ్యక్తం చేయడం లేదు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:26/07/23

DAY - SINGAM SERIES Dr No:197
1st Prize Rs.100000/- 965830
2nd Prize Rs.7000/- 37358
3rd Prize Rs.3500/-
08020 15746 23397 42944 45683
45963 64446 85633 89789 90962
4th Prize Rs.200/-
0453 0477 2704 3186 4367 5268 5505
8160 9037 9875
5th Prize Rs.100/-
1237 1820 2104 3180 5779 7124 7600
8205 8936 9960
6th Prize Rs.50/-
0245 1572 3406 4525 6436 8474 9635
0320 1789 3420 4588 6498 8560 9650
0361 1812 3480 4611 6601 8591 9733
0386 1823 3533 4702 6611 8660 9764
0494 2093 3705 4781 6837 8867 9806
0627 2144 3737 4788 6840 8893 9872
0711 2227 3873 5048 6985 8932 9897
1309 2327 3877 5329 7429 8939 9908
1330 2582 3916 5342 7545 8963 9910
1331 2707 3962 5442 7603 9016 9953
1407 3014 4178 5466 7615 9054
1420 3016 4187 5787 7754 9117
1466 3071 4273 5826 7978 9297
1502 3072 4396 5829 8159 9369
1556 3216 4409 6348 8164 9428

DAY - KUIL SERIES Dr No:197
1st Prize Rs.100000/- 253459
2nd Prize Rs.7000/- 16405
3rd Prize Rs.3500/-
01346 10403 18242 43523 58854
62672 67535 84444 90639 91827
4th Prize Rs.200/-
1046 1282 1864 1880 5105 5506 6045
6193 7565 9984
5th Prize Rs.100/-
0529 1561 3217 4666 6467 6948 7362
7598 8000 9387
6th Prize Rs.50/-
0223 1188 2230 3210 5613 7224 8704
0388 1201 2289 3400 5730 7289 8776
0496 1231 2650 3498 5912 7299 8959
0543 1298 2662 3546 6170 7373 8998
0558 1314 2847 3695 6302 7417 9021
0596 1393 2851 4178 6468 7447 9133
0663 1674 2889 4320 6516 7458 9465
0865 1717 2915 4322 6565 7597 9670
0894 1754 2920 4359 6618 7631 9685
0944 1775 3000 4376 6786 7721 9779
0948 2058 3021 4405 6955 7764
1068 2097 3074 4483 7005 7784
1096 2139 3116 4720 7026 7870
1138 2167 3165 5276 7047 8145
1143 2198 3180 5458 7145 8363

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:26/07/23

DAY - ROSA SERIES Dr No:197
1st Prize Rs.100000/- 594593
2nd Prize Rs.7000/- 25617
3rd Prize Rs.3500/-
12518 39334 46287 50507 56979
61998 78425 80789 86859 89032
4th Prize Rs.200/-
0040 0504 0923 2577 3606 4232 4751
5136 6453 6526
5th Prize Rs.100/-
0006 1917 2653 3547 4396 4890 7637
7897 9013 9644
6th Prize Rs.50/-
0127 1778 4037 5580 6507 7604 9224
0137 1907 4055 5703 6582 7646 9239
0188 2563 4111 5751 6835 7675 9348
0280 2695 4120 5800 6852 7691 9387
0518 2722 4239 5890 6929 7766 9397
0631 2906 4248 5892 7033 7843 9572
0688 2989 4714 5980 7135 8041 9648
0756 3037 4862 6090 7247 8194 9752
0775 3052 4884 6095 7336 8231 9783
0930 3281 4930 6134 7338 8316 9809
1003 3402 5006 6199 7399 8387
1084 3587 5238 6290 7440 8819
1235 3659 5377 6356 7544 8830
1567 3832 5406 6456 7587 9150
1574 3840 5541 6459 7597 9218

DAY - DEAR SERIES Dr No:197
1st Prize Rs.100000/- 193428
2nd Prize Rs.7000/- 52605
3rd Prize Rs.3500/-
01090 14444 17014 49468 50234
69397 71824 71920 74491 90484
4th Prize Rs.200/-
0006 0419 0714 1674 2421 2665 3634
4638 5203 8574
5th Prize Rs.100/-
1360 3998 4026 4063 4350 4960 6417
8126 8256 8828
6th Prize Rs.50/-
0007 1387 2640 4989 6680 7847 9047
0105 1577 2710 5131 6685 7851 9144
0115 1591 2842 5160 6879 7903 9255
0215 1854 2858 5298 6909 7968 9302
0297 2003 2965 5583 6934 8222 9335
0330 2058 2971 5710 6962 8223 9378
0394 2071 3139 5750 7036 8368 9587
0423 2077 3300 5789 7272 8386 9791
0450 2151 3469 5826 7331 8516 9828
0700 2262 3503 5974 7351 8619 9998
0744 2272 3534 6034 7517 8808
1049 2337 4037 6057 7522 8819
1281 2488 4354 6066 7559 8841
1342 2494 4800 6483 7675 8897
1345 2495 4850 6585 7778 9021

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:26/07/23

DAY - THANGAM SERIES Dr No:197
1st Prize Rs.100000/- 738176
2nd Prize Rs.7000/- 30713
3rd Prize Rs.3500/-
01604 04267 06162 15528 18322
27993 48446 75609 89752 99671
4th Prize Rs.200/-
1417 2689 3278 3972 4388 6118 7579
7761 8195 9921
5th Prize Rs.100/-
0199 1226 1853 2605 2643 3251 4913
8116 9746 9879
6th Prize Rs.50/-
0051 1190 2683 4221 6202 7973 9315
0208 1244 2805 4243 6261 8048 9348
0209 1367 2821 4504 6330 8300 9525
0269 1369 2870 4655 6450 8306 9574
0389 1412 2878 4664 6665 8375 9604
0543 1424 3061 4836 6803 8677 9609
0654 1464 3077 4900 7030 8693 9638
0682 1487 3142 4959 7065 8776 9806
0772 1602 3236 5001 7110 8812 9820
0854 1683 3315 5225 7128 8986 9904
0868 1837 3454 5429 7625 8993
0870 1935 3590 5906 7629 9071
1048 2231 3593 6002 7744 9153
1096 2678 3868 6057 7762 9242
1109 2681 4105 6194 7924 9265

DAY - VAIRAM SERIES Dr No:56
1st Prize Rs.50000/- 417385
2nd Prize Rs.7000/- 42608
3rd Prize Rs.3500/-
29783 35077 48632 64163 79350
84454 90972 91788 96409 97416
4th Prize Rs.200/-
1857 2556 4799 4819 6109 6399 6747
7379 8046 8126
5th Prize Rs.100/-
0595 0845 2819 3299 4124 5365 5409
5987 6427 8651
6th Prize Rs.50/-
0206 2342 3522 4884 6449 7793 9088
0330 2372 3546 4897 6504 7798 9196
0598 2398 3637 4903 6652 7827 9398
0795 2400 3765 4960 6703 7909 9553
1043 2698 3780 4979 6713 7956 9574
1104 2745 3852 5065 6715 7976 9580
1109 2800 3941 5194 6802 8272 9611
1596 2936 3980 5200 6819 8311 9760
1760 3023 3998 5610 7311 8411 9911
1793 3072 4017 5611 7497 8628 9997
1871 3136 4058 5884 7570 8662
1873 3158 4135 6006 7581 8827
1935 3271 4274 6086 7711 8879
1990 3296 4446 6142 7722 9070
2102 3460 4625 6421 7734 9085

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:26/07/23

DAY - NALLANERAM SERIES Dr No:197
1st Prize Rs.50000/- 792172
2nd Prize Rs.7000/- 94543
3rd Prize Rs.3500/-
09042 38200 62210 64499 73131
76986 78433 79795 86399 94036
4th Prize Rs.200/-
2493 3270 3481 4092 5947 6301 6451
6741 8849 9626
5th Prize Rs.100/-
0770 0924 2877 3055 5106 6718 6912
9441 9477 9786
6th Prize Rs.50/-
0063 1445 3011 4509 6274 8022 9002
0210 1597 3053 4574 6444 8123 9035
0282 1616 3144 4882 6595 8146 9184
0432 1754 3152 4960 6656 8155 9230
0846 1920 3332 5043 6785 8269 9269
0977 2084 4052 5119 6836 8475 9493
0981 2241 4109 5213 6860 8643 9522
1037 2503 4110 5458 6870 8673 9590
1118 2512 4153 5483 6883 8681 9817
1158 2559 4208 5577 7138 8747 9842
1200 2604 4252 5689 7146 8775
1262 2855 4298 5821 7167 8839
1298 2942 4308 6156 7422 8873
1312 2944 4340 6182 7444 8965
1423 2978 4438 6217 7805 8975

DAY - MANI SERIES Dr No:56
1st Prize Rs.50000/- 943696
2nd Prize Rs.7000/- 08967
3rd Prize Rs.3500/-
21164 40626 43220 48768 63880
80079 80302 87898 91106 93643
4th Prize Rs.200/-
0379 1459 4322 4449 4502 5511 6024
6784 8815 9619
5th Prize Rs.100/-
0684 2908 3438 4161 5460 6003 6955
7173 8867 9786
6th Prize Rs.50/-
0038 1465 3250 4526 5913 6780 8726
0130 1682 3299 4633 5918 7018 9173
0170 1835 3414 4846 5996 7040 9198
0233 1889 3419 4874 6450 7051 9301
0486 1895 3476 4927 6460 7391 9417
0530 1936 3502 5231 6481 7431 9624
0607 2257 3513 5366 6533 7490 9633
0637 2328 3771 5426 6561 7971 9644
0662 2436 4097 5440 6576 8030 9861
0803 2491 4177 5452 6602 8079 9999
0929 2669 4264 5554 6607 8097
1136 2759 4328 5583 6655 8198
1297 2886 4401 5653 6703 8258
1426 3045 4431 5707 6711 8266
1456 3144 4471 5751 6768 8670

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:26/07/23

DAY - KUMARAN SERIES Dr No:197
1st Prize Rs.50000/- 633928
2nd Prize Rs.7000/- 48112
3rd Prize Rs.3500/-
19401 26182 40130 43896 61663
72641 74990 82178 85913 88886
4th Prize Rs.200/-
1906 1935 2169 3414 3918 4089 5855
7273 7710 9076
5th Prize Rs.100/-
1643 2409 3381 4627 5062 5680 5828
6083 6251 6360
6th Prize Rs.50/-
0079 1133 2597 4762 6634 7298 8592
0127 1182 2619 4863 6724 7383 8646
0218 1272 3016 4911 6796 7518 8675
0224 1430 3056 5023 6834 7618 9188
0528 1568 3191 5118 6884 7689 9397
0538 1753 3261 5247 6908 7722 9508
0610 1881 3354 5345 6919 7802 9740
0659 2041 3805 5357 6960 7909 9795
0717 2049 3914 5394 6966 7995 9910
0792 2104 4290 5460 6978 8028 9950
0851 2255 4320 5506 7047 8045
0948 2345 4461 5812 7061 8057
1051 2357 4463 5822 7122 8143
1090 2378 4549 5988 7164 8216
1118 2400 4550 6058 7216 8416

DAY - VISHNU SERIES Dr No:197
1st Prize Rs.50000/- 846577
2nd Prize Rs.7000/- 54686
3rd Prize Rs.3500/-
20030 20597 33886 34342 37773
38189 39292 60926 68237 88497
4th Prize Rs.200/-
2658 3430 3673 4066 5277 6168 6560
7706 9784 9871
5th Prize Rs.100/-
0646 2144 2202 3353 4307 6439 7108
7130 9324 9789
6th Prize Rs.50/-
0019 1858 3035 3911 5118 6782 8735
0038 1864 3144 3996 5191 6817 8865
0123 1889 3211 4122 5198 6871 9101
0169 1893 3212 4188 5439 7242 9179
0198 2120 3219 4190 5463 7456 9281
0254 2266 3268 4200 5610 7560 9344
0559 2483 3347 4205 5708 7590 9528
0578 2527 3349 4245 5985 7869 9668
0594 2710 3424 4326 6094 8149 9928
0595 2715 3515 4389 6210 8235 9975
0900 2734 3567 4631 6227 8357
1233 2743 3728 4714 6270 8480
1599 2823 3786 4844 6496 8533
1762 2834 3818 4874 6612 8534
1848 2964 3879 4972 6726 8676

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:26/07/23

SWARNALAXMI SERIES Dr No:197
1st Prize Rs.50000/- 672117
2nd Prize Rs.7000/- 26827
3rd Prize Rs.3500/-
15606 26514 48129 59149 59932
61314 72408 72735 83219 94856
4th Prize Rs.200/-
0972 1171 1542 1545 1561 3913 5728
6849 7575 9584
5th Prize Rs.100/-
0938 1723 2390 3594 4063 4729 6275
8469 8497 9257
6th Prize Rs.50/-
0185 1588 3265 4764 6558 7473 9223
0250 1633 3355 5258 6561 7489 9245
0353 1725 3484 5445 6645 7490 9277
0395 1815 3528 5469 6649 7625 9523
0552 1847 3561 5493 6656 7692 9524
0663 1961 3672 5524 6834 8114 9583
0733 1975 3701 5736 6919 8205 9635
0786 1979 3837 5939 6980 8290 9646
0811 2554 4148 6193 7007 8335 9938
1119 2644 4364 6254 7040 8383 9992
1174 2779 4389 6318 7138 8701
1215 2809 4417 6470 7172 8952
1233 2839 4649 6476 7306 9041
1290 2880 4703 6490 7374 9068
1454 3228 4721 6539 7406 9122

DAY - LION SERIES Dr No:56
1st Prize Rs.50000/- 647677
2nd Prize Rs.7000/- 58872
3rd Prize Rs.3500/-
14342 25266 36350 36818 47224
58249 69589 71644 82715 93513
4th Prize Rs.200/-
0488 3854 4224 5707 6492 6838 7125
7195 7380 9112
5th Prize Rs.100/-
0041 0306 3714 4092 4121 4135 5789
6294 7128 9607
6th Prize Rs.50/-
0022 1649 2899 4563 5680 7105 8813
0044 1688 3244 4779 5693 7140 8855
0227 1700 3316 4847 5695 7241 9045
0491 1821 3380 4862 5714 7397 9177
0510 2006 3609 5061 5881 7433 9380
0632 2026 3683 5077 5966 7502 9755
0753 2153 4138 5089 6049 7559 9867
0809 2165 4158 5119 6122 7844 9912
0834 2361 4285 5140 6176 8284 9915
0894 2430 4366 5141 6328 8302 9964
1093 2460 4427 5395 6429 8444
1137 2530 4456 5604 6472 8465
1492 2664 4490 5620 6558 8745
1498 2671 4500 5632 6931 8753
1525 2831 4510 5656 6994 8782

# గోదావరి-శబరి నదుల ఉగ్రరూపం

## పొంచి ఉన్న మరో అల్పపీడనం

## నీటమునిగిన భద్రాచలం-కూనవరం రహదారి

**చింతూరు జులై26 ప్రభాతవార్త:** గత రెండు రోజులుగా కుండపోతగా వర్షం కురుస్తుంది. దాంతో గోదావరి-శబరి నదులు ఉగ్రరూపం దాల్చాయి. భద్రాచలంవద్ద గోదావరి నీటిమట్టం బుధవారం సాయంత్రానికి 48 అడుగులు దాటగా చింతూరు వద్ద శబరినది నీటిమట్టం 33 అడుగులు దాటింది. గత వారం రోజులుగా గోదావరి-శబరి నదుల్లో వరద ఉధృతి దోబూచులాడుతుండగా తాజాగా గత రాత్రి నుండి ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న కుంభ వృష్టితో గంటల వ్యవధిలో గోదావరి-శబరి నదుల్లో 3అడుగులు మేర వరద ఉధృతి పెరగటం గమనార్హం. బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనంతో పాటు మరో అల్పపీడనం పొంచి ఉన్నట్టు వాతావరణ శాఖ సూచిస్తుంది. భద్రాచలం వద్ద 2వ ప్రమాద హెచ్చరికకు చేరువలో గోదావరి నీటి మట్టం ఉండటంతో భద్రాచలం-కూనవరంల మధ్య రహదారి నీట మునిగింది. గంటల వ్యవధిలో గోదావరి-శబరి నదుల్లో మూడు అడుగులు మేర పెరగటంతో ముంపుప్రాంతాల్లో అలజడి మొదలైంది. గత ఏడాది పరిస్థితి పునరావృతం అవుతుందేమోనన్న భయం లోతట్టు ప్రాంతాల ప్రజల గుండెల్లో రైళ్ళు పరుగెట్టిస్తుంది. గోదావరి, శబరి ఎగువ ప్రాంతాల్లో ఉన్న ఛత్తీస్‌ఘడ్, ఒరిస్సాల్లో 86.4మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయ్యింది. ఛత్తీస్‌ఘడ్‌లో భారీ వర్షాల కారణంగా చర్ల మండలంలో ఉన్న తాలిపేరు ప్రాజెక్టుకు వరద ఉధృతి పెరగటంతో దాదాపు 25గేట్లను ఎత్తి సుమారు 2లక్షల క్యూసెక్కుల వరద నీటిని గోదావరిలోకి వదులుతున్నారు. దాంతో భద్రాచలం-చర్ల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. ఈ ఏడాదిలో తాలిపేరు నుండి 2లక్షల క్యూసెక్కుల వరద నీటిని దిగువకు వదలటం ఇదె తొలిసారి. తెలంగాణాలో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణశాఖ హెచ్చరికలతో అధికారులు అప్రమత్తం అయ్యారు. తెలంగాణాలోని ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో కుంభ వృష్టితో వాగులు, వంకలు పొంగిపోర్లుతున్నాయి. దాంతో భద్రాచలం దగ్గర గోదావరికి వరద ఉధృతితో ఉరకలేస్తుంది. దాదాపు 11లక్షల క్యూసెక్కుల వరద నీరు క్రిందకు వెళ్ళుతున్నట్టు అంచనా వేస్తుంది సిడ్ల్యుసి. చింతూరు వద్ద శబరి నది నీటి మట్టం గంట గంటకు పెరుగుతుంది. ఉదయం చింతూరు వద్ద 29 అడుగులు మాత్రమే ఉన్న శబరి గంటల వ్యధిలో నాలుగు అడుగులు పెరిగింది. దాంతో చింతూరు నుండి ఒరిస్సాను కలిపే రహదారి నీటి మునిగింది. చింతూరు నుంచి వి. ఆర్. పురం మండలాలను కలిపే రహదారి మొత్తం వాగులు పొంగి పొర్లుతుండటంతో వంతెనలు మునిగిపోయి రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి. ఈ ఏడాది శబరి నది నీటి మట్టం తొలిసారిగా 33 అడుగులు దాటింది. శబరి నది ఎగువ ప్రాంతాలైన ఛత్తీస్‌ఘడ్ లోని సుకుమాలో 87మిల్లీమీటర్లు, మల్కనగిరిలో 49మిల్లిమీటర్ల వర్షపాతం నమోదు అయ్యింది. సీలేరు ఎగువ ప్రాంతాల్లో కుంభ వృష్టితో సీలేరు కాంప్లెక్స్‌లోని జలశయాల్లోకి వరదనీరు వచ్చి చేరుతుంది. దాంతో విద్యుత్ ఉత్పత్తిని రికార్డు స్థాయిలో ఉత్పత్తి చేస్తున్నారు. ఒక్క సీలేరు కాంప్లేక్స్‌లోని వివిధ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో 99855మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసి రికార్డును తిరగరాశారు. ప్రస్తుతం సీలేరు నదికి ఎగువ భాగంలో ఉన్న జోలపూట్ ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 2750అడుగులు కాగా ప్రస్తుతం 2702 అడుగుల వద్ద పెరుగుతుంది. బలిమేల (ఒరిస్సా) ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 1510 అడుగులు కాగా ప్రస్తుతం 1464 అడుగుల వద్ద పెరుగుతుంది. సీలేరు డ్యాం పూర్తి స్థాయి నీటి మట్టం 1360 అడుగులు కాగా ప్రస్తుతం 1341 అడుగుల వద్ద పెరుగుతుంది. డొంకరాయి డ్యాం పూర్తి స్థాయి నీటి మట్టం 1037 అడుగులు కాగా 960 అడుగుల వద్ద పెరుగుతుంది. ఇది సీలేరు నదిపై ఉన్న ప్రాజెక్టుల్లో పరిస్థితి. ఇక శబరి నది ఎగువ ఉన్న ఇంద్రావతి నదిలో కాస్త వరద ఉధృతి తగ్గినట్టు తెలిసింది. పరిస్థితిని దృష్టిలో పెట్టు కొని లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండటంతో పాటు ఎవరి వారు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవటం శ్రేయస్కరం. మరో రెండు రోజులు వర్షాలు ఇలానే కురిసే అవకాశం ఉన్నట్టు వాతవరణ శాఖ హెచ్చరిస్తుంది.

# తోటపల్లి కుడి కాలువకు గండి

**బొబ్బిలి, జులై 26,ప్రభాతవార్త:** విజయనగరం జిల్లా బొబ్బిలి మండలం అలజంగి గ్రామం వద్ద తోటపల్లి ఇరిగేష్‌ప్రోజెక్టు కుడికాలువ గండి పడింది. కాలువ గండి పడడంతో కాలువ క్రిందున్న నారుమడులు కొట్టుకు పోయాయి. దీనితో 50 ఎకరాలు భూమి పంటనష్టం జరిగినట్లు రైతులు బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనాయుడు వద్ద గోడు వినిపించుకొన్నారు. ఆయన గండి పడిన ప్రాంతాన్ని పరిశీలించి నీటిపారుదల శాఖ అధికార్లు, మండల రెవిన్యూ అధికార్లువీటిపై చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈకాలువ పటిష్టతకోసం జిల్లా కలెక్టర్, మంత్రిదృష్టికి తీసుకువెల్లితామని అన్నారు. పంటనష్టం కట్టి రైతులు నష్టపరిహారం వచ్చే విదంగా చర్యలుతీసుకొవాలని అన్నారు. సిమెంట్



కట్టడాలే ఇలా గరిపడ్డాదంటే నాసిరం పనులే దీనికి ప్రధాన కారణమని రైతులు ఆరోపిస్తున్నారు. డిఈ కుమార్‌ను వివరణ కోరగా 31.625దగ్గర గండి పడిందని ,గతంలో రేక్ హోల్స్ వల్లగండి పడ్డాదని అన్నారు. ఇప్పుడు లైనింగ్‌వద్ద గండి పడిందని అన్నారు.

## వారం - వర్జ్యం

**27-7-2023 గురువారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం,
అధిక శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తె పుష్యమి
నవమి ఉ.09-59; విశాఖ రా.09-08
వర్జ్యం రా.01-07 ల 02-42
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** వాహన యోగం. పని వత్తిడి అధికంగా ఉంటుంది. చర్చలు వాయిదా.

**వృషభం:** సమస్యలు తీరి ప్రశాంతత ఏర్పడుతుంది. వ్యాపారులకు లాభాలు.

**మిథునం:** ఆరోగ్య సమస్యలు ఉంటాయి. ప్రయత్నాలు ఫలిస్తాయి.

**కర్కాటకం:** ఆర్థికాభివృద్ధి బాగుంటుంది. ఉత్సాహంగా గడుస్తుంది.

**సింహం:** సామాన్య ధన లాభం. ఎదురు చూస్తున్న శుభ వార్తలు వింటారు.

**కన్య:** ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి. ఆరోగ్య సలహాలు, సూచనలు పాటించండి.

**తుల:** అన్ని వ్యవహారాల్లో విజయం. ప్రయాణ సూచనలున్నాయి.

**వృశ్చికం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. ఆరోగ్య సలహాలు పాటించండి.

**ధనుస్సు:** సామాజిక సంఘర్షణకు లోనవుతారు. స్త్రీలకు శుభ యోగం.

**మకరం:** రుణాలు తీరుస్తారు. బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**కుంభం:** ఉద్యోగులకు సమస్యలు ఉంటాయి. వ్యాపారులకు బాగుంటుంది.

**మీనం:** దూర ప్రాంత ప్రయాణం చేస్తారు. ఆర్థికంగా బాగుంటుంది.

**- పాలకుర్తి సంతోష శర్మ,** విజయపురి కాలనీ, హైదరాబాద్

# అభివృద్ధి దిశగా విద్యావిధానం

## విద్యార్థుల అభిరుచికి తగిన సాంకేతిక విద్య

### తిరుపతి ఐఐటిటి డైరెక్టర్ సత్యనారాయణ



మాట్లాడుతున్న డైరెక్టర్ సత్యనారాయణ

**శ్రీకాళహస్తి, జులై 26 ప్రభాతవార్త:** తిరుపతి ఐఐటిటిలో విద్యార్థుల అభిరుచికి తగిన విద్యను అందించటమే కాకుండా సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధిదిశగా పయనించేవిద్యావిధానాన్ని రూపొందించినట్లు డైరెక్టర్ సత్యనారాయణ అన్నారు. బుధవారం డైరెక్టర్ సత్యనారాయణ ప్రభాతవార్తతో మాట్లాడుతూ భవిష్యత్తు కోసం ఒక విజన్‌ను రూపొందించి అమలు చేస్తున్నట్లు వివరించారు. కొత్తగా ఇక్కడ ఏర్పాటు చేసిన ఐఐటిటిలో సకల సదుపాయాలు కల్పించినట్లు వివరించారు. పూర్తి స్థాయి తరగతులు, హాస్టల్ సదుపాయాలు కల్పించినట్లు వివరించారు. జాతీయ స్థాయిలో ఐఐటిటికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావటానికి ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. సహకారం, జ్ఞాన మార్పిడి బహుళ విద్యాభ్యాసాన్ని ప్రోత్సహించే శక్తి వంతమైన, చైతన్యవంతమైన విద్యా, పర్యావరణ వ్యవస్థను రూపొందించటానికి కృషి చేస్తున్నామని వివరించారు.

**2020 ఎన్ఇపి సూత్రాలతో విద్యావిధానం:**

కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఎన్ఇపి 2020 సూత్రాలను స్వీకరించటం ద్వారా, విద్యాసమూహాలను ఏర్పాటు చేయటం ద్వారా విద్యాసంస్థలో విద్యార్థులకు వారు ఎంచుకున్న రంగాలలో రాణించటానికి, భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనటానికి అవసరమైన నైపుణ్యాలు, జ్ఞానాన్ని సమకూర్చటం ద్వారా విద్యార్థులకు సంపన్నమైన విద్యావిధానాన్ని, అనుభవాన్ని అందించుటకు లక్ష్యంగా రూపొందించినట్లు డైరెక్టర్ సత్యనారాయణ వివరించారు.

తమ సంస్థ ప్రాంతీయ అభివృద్ధికి, సమ్మిళిత విద్యకు కట్టుబడి ఉందన్నారు. రాష్ట్ర మరియు స్థానిక విశ్వవిద్యాలయాకల సహకారం ద్వారా సంస్థ చురుకుగా ఆంధ్రప్రదేశ్ స్థానిక క్లస్టర్‌గా అభివృద్ధి చెందుతుంది. ఈ చొరవ బోధన, అభ్యాస పద్ధతులను మెరుగుపరచుటకు ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామని సత్యనారాయణ వివరించారు.

**ఎడ్యుకేషన్ క్లస్టర్ల ఏర్పాటు:**

తిరుపతి ఐఐటిటి విద్యాక్లస్టర్లను ఏర్పాటు చేయటం ద్వారా సమీకృత బోధన, అభ్యాసాన్ని మెరుగుపరచటానికి చురుకైన చర్యలు తీసుకుంటుందన్నారు. తిరుపతి ఐసర్ మధ్య విజ్ఞానం, క్రెడిట్‌లను బదిలి చేయటానికి విద్యార్థులకు సమగ్ర విద్యా అనుభవాన్ని ప్రోత్సహించటానికి ఏర్పాటు చేసినట్లు డైరెక్టర్ వివరించారు. స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ (విజయవాడ) మరియు నేషనల్ ఇన్స్టిట్యూట్‌ఆఫ్ డిజైన్ వంటి ఇతర విద్యా సంస్థలతో కూడా ఇలాంటి సహకారాలు చేయబడుతున్నాయని ఆయన వివరించారు. పాఠ్యప్రణాళిక సంస్కరణలతో పాటు పరిశోధన-కేంద్రీకృత అభ్యాసం దూర విద్య అవకాశాలను ప్రోత్సహించటంపై చురుకుగా దృష్టి సారించింది. సెంటర్ ఫర్ స్పాన్సర్డ్ రిసెర్చ్ సెల్ స్థాపన పరిశోధన కార్యక్రమాలను ప్రోత్సహించే పరిశ్రమ, అంతర్జాతీయ సహకారాలతో సహకారాన్ని సులభతరం చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వంచే స్పాన్సర్ చేయబడిన ఇండియన్ నాలెడ్జ్ సెంటర్, భారతీయ సైన్స్, టెక్నాలజీ, కళలు, సంస్కృతికి సంబంధించిన ప్రాజెక్టులను చేపడుతుందని వివరించారు.

**అందుబాటులో ఉన్న కోర్సులు:**

ఐఐటిటి తన విద్యాక్రమాలలో జాతీయ విద్యా విధానం తీసుకురావటానికి అమలు చేస్తున్నట్లు డైరెక్టర్ సత్యనారాయణరావు వివరించారు. బిటెక్ పాఠ్యాంశాల్లో గణనీయమైన మార్పులు చేసిందని వివరించారు.

ప్రస్తుతం ఐఐటిటిలో అండర్ గ్రాడ్యుయేట్ మరియు పోస్టు గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌లను అందిస్తుందన్నారు. బిటెక్ ప్రోగ్రామంలో కంప్యూటర్ సైన్స్, మెకానికల్‌ఇంజనీరింగ్, కెమికల్ ఇంజనీరింగ్ సివిల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజనీర్‌లతో పాటు ఇన్‌స్టిట్యూట్ అన్ని ఇంజనీరింగ్ స్ట్రీమ్‌లతో ఎంటెక్, ఎంఎస్ ప్రోగ్రామ్‌లను అందిస్తుందన్నారు.

ఎంఎస్‌సి గణితం, భౌతిక శాస్త్రం మరియు రసాయన శాస్త్రంలో పబ్లిక్ పాలసీల్లో ఎం.ఫిల్ పిహెచ్‌డి అన్ని విభాగాలలో కార్యక్రమాలను రూపొందించినట్లు వివరించారు. భారత దేశంలో తిరుపతి ఐఐటిటి(ఏర్పేడు)ని అత్యున్నత విద్యాసంస్థగా తీర్చి దిద్దుటకు ప్రణాళికలు రూపొందించి అమలు చేయనున్నట్లు వివరించారు. విద్యార్థులకు ఆకర్షణీయమైన హాస్టల్ వసతి కల్పించినట్లు వివరించారు. రాబోవు రోజుల్లో శివయ్య పాదాల చెంత వెలసిన ఐఐటిటి విజయం సాధిస్తుందని ఆశిస్తున్నట్లు వివరించారు.



హీట్ షీల్డ్‌లో సింగపూర్ ఉపగ్రహాల అమరిక

## కమ్మర్షియల్ రాకెట్ ప్రయోగానికి సర్వం సిద్ధం

### షార్‌లో లాంచ్ రిహార్సల్స్ ప్రారంభం

**శ్రీహరికోట (తడ), జూలై 26 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ మరో పక్కా కమర్షియల్ రాకెట్ ప్రయోగానికి సిద్ధమైంది. ఈ నెల 30న ఉదయం 6.30 గంటలకు పిఎస్ఎల్వి సి-56 రాకెట్‌ను ప్రయోగిస్తున్నారు. ఈ రాకెట్ ద్వారా సింగపూర్‌కు చెందిన ఏడు ఉపగ్రహాలను అంతరిక్ష కక్ష్యలోకి పంపుతున్నారు. డిఎస్-సార్ శాటిలైట్ ఇందులో ప్రధానమైనది. ఇది కాకుండా వెలాక్స్ ఎఎం, ఆర్కేడ్, స్కూబ్-2, నులియన్, గెలాసియా-2, ఓఆర్‌బి-12 ఉపగ్రహాలను ప్రయోగిస్తున్నారు. ఇందుకు సంబంధించి శ్రీహరికోటలో ఉదయం పూట రాకెట్ ప్రయోగాన్ని వీక్షించడానికి సందర్శకులను ఆహ్వానించారు. ఇప్పటికే ఆన్‌లైన్ ద్వారా పలువురు పేర్లు నమోదు చేసుకున్నారు. పిఎస్ఎల్వి సి-56 రాకెట్ పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌లో 58వది. శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదికపై లాంచ్ రిహార్సల్స్ కొనసాగుతున్నాయి. నాలుగు దశల పిఎస్ఎల్వి రాకెట్‌ను ఈ సారి స్ట్రాపాన్ బూస్టర్లు లేకుండా కోర్ అలాన్ తరహాలో రూపొందించారు. ప్రస్తుతం ఉపగ్రహాలను రాకెట్ శీర్షభాగంలోని హీట్ షీల్డ్ మధ్య అమర్చారు. ఈనెల 28న లాంచ్ ఆథరైజేషన్ బోర్డు, మిషన్ రెడీనెస్ రివ్యూ సమావేశాలు నిర్వహించి ప్రయోగ సమయాన్ని నిర్ధారిస్తారు. అయితే ప్రస్తుతానికి 30న ఉదయం 6.30 గంటలకు ఈ రాకెట్‌ను ప్రయోగించనున్నట్లు ఇస్రో అధికారికంగా ప్రకటించింది. ఈ ప్రయోగం ద్వారా భారత్‌కు లాభాలు ఆర్జించే అవకాశం ఉంది.

## పవన్ పెళ్లిళ్ల కంటే బాబాయ్ హత్య తప్పు

### జగన్‌కు నారాయణ కౌంటర్

**అమరావతి, జులై 26, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ పదేపదే పవన్ కల్యాణ్ మూడు పెళ్లిళ్ల గురించి ప్రస్తావించడం ఆయన సిఎం హోదాను మరిచి మాట్లాడుతున్నట్లు ఉందని సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ విమర్శించారు. మణిపూర్ అల్లర్లకు సంబంధించిన సదస్సులో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాలను ప్రస్తావించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి హోదాను మరిచి వ్యాఖ్యానాలు చేయడం దురదృష్టకరమని అన్నారు. మూడు పెళ్లిళ్ల కంటే బాబాయ్‌ను చంపడం పెద్ద తప్పుగా ఆయన చెప్పారు. పవన్ కల్యాణ్ ముగ్గురితో కాపురం చేయడ లేదని, విడాకులు ఇచ్చారని ఆయన అన్నారు. వివేకానందరెడ్డి హత్యను పరోక్షంగా ప్రస్తావిస్తూ మూడు పెళ్లిళ్లు చేసుకుంటే జగన్‌కు ఏం సమస్య అని ప్రశ్నించారు. మూడు పెళ్లిళ్లు తప్పా, బాబాయ్‌ని హత్య చేయడం తప్పా అని ఆయన సూటిగా ప్రశ్నించారు. బాబాయ్‌ను చంపడం తప్పు కాదని జగన్ చెబుతారా అని ఆయన అన్నారు. సిఎం హోదాను మరిచి దిగజారి మాట్లాడటం సరికాదని ఆయన చెప్పారు. రాజకీయపరంగా ఎవరినైనా ప్రశ్నించవచ్చని, అయితే వ్యక్తిగత దూషణలకు దిగడం సరికాదని ఆయన జగన్‌కు హితవు పలికారు. రాజకీయంగా విమర్శించడానికి ఏమీ లేకపోవడం వల్ల జగన్మోహన్‌రెడ్డి ఇలాంటి విమర్శలు చేస్తున్నారని నారాయణ అభిప్రాయపడ్డారు. జగన్మోహన్‌రెడ్డి ఇటీవల తిరుపతి జిల్లా వెంకటగిరిలో జరిగిన ఒక సభలో మాట్లాడుతూ పవన్ కల్యాణ్ వివాహాల గురించి ప్రస్తావించి విమర్శలు చేశారు. దీనితో నారాయణ ఇలాంటి విమర్శలు చేయడం సరికాదని చెప్పారు.



## వేంకటేశ్వరస్వామి దయతో ప్రజలు ఆయురారోగ్యాలతోఉండాలి

### మాజీ ఎంపి లగడపాటి

**తిరుమల, జులై 26ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని మాజీ ఎంపి లగడపాటి రాజగోపాల్ తెలిపారు. చాలా రోజుల తరు వాత కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చానని, ఉదయం దేవదేవుని దర్శనం చేసుకున్నానన్నారు. దేవుని దర్శనం కోసం వచ్చానని, సన్నిధిలో రాజకీయాలు మాట్లాడబోనని అన్నారు. బుధవారం ఉదయం కుటుంబసభ్యులతో కలసి ఆలయం వద్దకు చేరుకున్న లగడపాటి రాజగోపాల్ ఆలయంలోనికి చేరుకున్నారు. ఇష్టదైవం వెంకన్నను దర్శించుకున్నారు.

## 28నుంచి వారణాశిలో చతుర్వేద హావనం



**తిరుమల,జులై 26 ప్రభాతవార్తప్రతినిధి:** వారణాశిలోని శివాల ప్రాంతంల సమీపంలో ధాట్‌సింగ్ పోర్ట్ వద్ద జులై 28నుండి ఆగస్టు 3వతేదీ వరకు ఎస్వీ ఉన్నత వేదాధ్యయనసంస్థ ఆధ్వర్యంలో శ్రీనివాస చతుర్వేద హవనం నిర్వహిస్తున్నారు. లోకక్షేమం, ఆరోగ్యం, ఐశ్వర్య వృద్ధికోసం అలాగే అతివృష్టి. అనావృష్టి నుంచి ప్రపంచాన్ని కాపాడాలని వేడుకుంటూ ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ చతుర్వేద హవనానికి హోమ గుండాలు ఏర్పాటుచేసి, ఏడు రోజులపాటు నాలుగువేదాల్లోని అన్ని మంత్రాలను పఠించి యజ్ఞేశ్వరునికి సమర్పణ చేస్తారు.



## భక్తులకు అందుబాటులోకి అగ్రసేన్ విశ్రాంతి భవనం

**తిరుమల, జులై 26ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలలో యాత్రికుల వసతి సౌకర్యం కోసం హైదరాబాద్‌కు చెందిన ఓమ్‌ప్రకాశ్ అగర్వాల్, సునీత అగర్వాల్ సంయుక్తంగా నిర్మించిన జగదీశ్ నారాయణి రెస్ట్ హౌస్(అగ్రసేన్)ను బుధవారం టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి ప్రారంభించారు. నూతనంగా ఆధునీకరించిన ఈ భవనాన్ని దాతలతో కలసి ఛైర్మన్ యాత్రికులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో వసతికల్పన విభాగం డిప్యూటీ ఇఒ (ఆర్ 1)పి.హరీంధ్రనాథ్, ఓఎస్‌డి రామకృష్ణ, విజిఒ బాలిరెడ్డి, గిరిధర్ పాల్గొన్నారు

# 2024లో అధికారం మాదే

## కేసులెక్కువ ఉన్నవారికే నామినేటెడ్ పదవులు!

## శాసనసభ సాక్షిగా మా కుటుంబాన్ని అవమానించారు

### ఒంగోలు భారీ బహిరంగసభలో నారా లోకేష్



బుధవారం ఒంగోలు బహిరంగసభలో మాట్లాడుతున్న లోకేష్

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని తెలుగుదేశం పార్టీ జాతీయప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ధీమా వ్యక్తంచేశారు. లోకేష్ యువగళం పాదయాత్ర ప్రకాశం జిల్లా కేంద్రమైన ఒంగోలు కొనసాగింది. పాదయాత్ర అనంతరం మంగమూరు డొంకలో బుధవారం సాయంత్రం ఏర్పాటుచేసిన భారీ బహిరంగసభలో ఆయన మాట్లాడారు. కష్టకాలంలో టిడిపి జెండామోసిన కార్యకర్తలను గుండెల్లో పెట్టు కుట్టామని, టిడిపి నాయకులను, కార్యకర్తలను వేధించిన ఏ ఒక్కరిని ఒదిలిపెట్టనని ఆయన పేర్కొన్నారు. కేసులెక్కువున్నవారే పార్టీ కోసం పోరాడినట్లని అదికారంలోకి వచ్చిన తరువాత నామినేటెడ్ పదవులు ఇవ్వడం జరుగుతుందని స్పష్టంచేశారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌ది జైల్ లైఫ్ అని.. నాది కాలేజీ లైఫ్ అని ఎద్దేవా చేశారు. సంక్షేమానికి కేరాఫ్ అడ్రాస్ టిడిపి అయితే..దోపిడికి కేరాఫ్ వైఎస్సార్సీ అని ఆయన ఆరోపించారు. జగన్ చడ్డీలు వేసుకునే టైంలోనే దేశానికి సంక్షేమం పరిచయం చేసింది టిడిపి అని పేర్కొన్నారు. రెండు రూపాయలకే బియ్యం, పటేల్ పట్వారి వ్యవస్థ రద్దు, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, జనతా వస్త్రాలు, పక్కా ఇళ్లు నిర్మించింది దివంగత నందమూరి తారకరామారావు అని పేర్కొన్నారు. సెంటుస్థలం పేరుతో 7వేలకోట్లు రూపాయల ప్రజాధనం లూటీ చేసింది జగనేనని ధ్వజమెత్తారు. ఎన్నికల ముందు అందరికి ఉచితంగా ఇళ్లు కట్టిస్తానన్నాడని, ప్రస్తుతం అప్పుచేసి ఇళ్లు కట్టకపోతే పట్టా లాక్కుంటున్నాడని ధ్వజమెత్తారు. అమరావతిలో 6నెలల్లో ఇళ్లు కడతానంటున్న జగన్ 4ఏళ్ల 3 నెలల్లో పేదలకు రాష్ట్ర వ్యాప్తంగా ఇళ్లు ఎందుకు నిర్మించలేదని ధ్వజమెత్తారు. 5 ఏళ్లలో తమ ప్రభుత్వం పేదవాడికి కట్టిన ఇళ్లు కట్టాలంటే జగన్ వంద జన్మలెత్తాలన్నారు. బాహుబలి సినిమాలో కుంతల రాజ్యాం చూసామని, జగన్ పాలనలో గుంతల పాలన చూస్తున్నామన్నారు. జగన్ రోడ్లపై ఒక్క గుంతకూడా పూడ్చలేదని ఆరోపించారు. రోడ్లపై ఉన్న గుంతల్లో మంచాలు వేసుకుని కొందరు, వరినాట్లు వెస్తూ కొందరు, చాపలు పడుతూ కొందరు నిరసన తెలుపుతున్నారని ఆయన ఆరోపించారు. శాసనసభ సాక్షిగా తన తల్లి భువనేశ్వరి, తన భార్య బ్రాహ్మణిని అవమానించారని, తనను కూడా అనేక సార్లు అవమానించారని, ఆసమయంలో ముఖ్యమంత్రి జగన్ నవ్వుకున్నాడని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. భారతిరెడ్డి గురించి, జగన్ ఇద్దరు కుమార్తెల గురించి మాట్లాడాలంటే నిమిషం పట్టదని, వాళ్లని విమర్శిస్తే జగన్ ఇలాగే నవ్వుకుంటాడా అని ప్రశ్నించాడు.

మహిళలంటే తమకు ఎంతో గౌరవమని అది గుర్తుపెట్టుకోవాలని ఆరోపించారు. జిల్లాలో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డికి మంత్రి పదవి ఎందుకు పీకేశడో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. నియోజకవర్గ అభివృద్ధి అడిగినందుకు పీకేశాడా..లేక అవినీతి హవాలా కుంభకోణాల గురించి పీకేశాడో చెప్పాలన్నారు. జగన్ పాలనలో ఒంగోలుకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆయన మండిపడ్డారు. ఒంగోలుకు చెందిన కుప్పం ప్రసాద్‌ను వైశ్యకార్పొరేషన్ ఛైర్మన్‌ను చేసి 1000 కోట్లు ఇస్తానని జగన్ ప్రకటించాడని, ఆ నిధులు ఇచ్చాడా అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తాగునీటి సమస్యను పూర్తిగా పరిష్కరించి, ప్రతి ఇంటికి తాగునీరు అందిస్తామన్నారు. ఒంగోలులో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటుచేస్తామని, కొత్తపట్నం రోడ్‌లోని బకింగ్‌హాం కెనాల్ బ్రిడ్జి నిర్మాణం పూర్తిచేస్తామని తెలిపారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలను ఫార్మహబ్బుగా తయారు చేస్తామన్నారు. టిడిపి నాయకులను, కార్యకర్తలను వేధించిన ఏఒక్కరిని ఒదిలిపెట్టనని లోకేష్ స్పష్టంచేశారు. వైఎస్సార్సీ ప్రభుత్వం బ్రాహ్మణ కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేసిందన్నారు. జగన్ అదికారంలోకి వచ్చి కులానికో కుర్చి ఏర్పాటుచేసి అన్ని వర్గాలను మోసం చేశారన్నారు. గుండ్లకమ్మను నాశనం చేశారని, ఆ ప్రాజెక్టు ప్రమాదంలో పడిందన్నారు. రానున్న ఎన్నికల్లో జనార్ధన్ భారీ మెజార్టీతో గెలిపించాలని లోకేష్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఒంగోలు అభివృద్ధి చేసింది దామచర్ల జనార్ధనేని పేర్కొన్నారు. ఈ భారీ బహిరంగ సభలో ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు నూకసాని బాలాజీ, అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్, కొండపి ఎమ్మెల్యే బాల వీరాంజనేయస్వామి, మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి, ఉగ్ర నరసింహారెడ్డి, వైపాలెం ఇంచార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు, దర్శి టిడిపి నాయకులు నారపుశెట్టి పాపారావు, కందుకూరు ఇంచార్జి ఇంటూరి నాగేశ్వరరావు, మాజీ ఎంపి మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

## ఆడికృత్తిక మహోత్సవాలకు కుమారస్వామి కొండ ముస్తాబు

### ఆగస్టు 4 నుంచి ప్రారంభం



కుమారస్వామి కొండ దృశ్యం

**శ్రీకాళహస్తి,జూలై 26 ప్రభాతవార్త:** వచ్చేనెల 4 నుంచి శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆడికృత్తిక మహోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఉత్సవాలకు నిలయంగా ఉన్న శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రతి నెల ఓ ఉత్సవం నిర్వహిస్తున్నారు. ఈ నెపథ్యంలో ఆగస్టు 4 నుంచి ఆడికృత్తిక మహోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఇందుకు అధికారులు ఏర్పాట్లలో తలమునకలై ఉన్నారు. ఆలయంలోని చెంగల్వరాయస్వామి ఆలయంలో అంకురార్పణతో ప్రారంభం అయ్యే ఉత్సవాలు కుమారస్వామితిప్పపై భక్తుల బాగస్వామ్యంతో ఉత్సవాలు ఘనంగా నిర్వహించటం ఆనవాయితి. ఆలయ చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఆలయ ప్రధానార్చకులు డాక్టర్ స్వామినాధన్‌తో చర్చించారు. ఆయన వచ్చేనెల 4నుంచి ఉత్సవాలు ప్రారంభమౌతాయని వివరించారు.

**సంప్రదాయాలకు ప్రతీక ఉత్సవాలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఉత్సవాలు మన సంప్రదాయాలు, సంస్కృతికి నిదర్శనాలని ధర్మకర్తల మండలిచైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ నెల నెలా ఓ ఉత్సవంతో నిత్యకళ్యాణం పచ్చతోరణం అన్నట్లు పట్టణం కళకళ లాడుతుందన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గానికి ఆలయం హృదయమని దీనిపై ప్రతి ఒక్కరి కన్ను ఉంటుందన్నారు. ఇక్కడి పాలన పారదర్శకంగా సాగాలన్నారు. ఒక్క మహాశివరాత్రి పర్వదినాన ఆలయంలో దర్శనంతప్ప మిగిలిన అన్ని ఉత్సవాలు కూడా జనంతో సంబంధం ఉన్నవే అన్నారు ధర్మరాజు స్వామి బ్రహ్మోత్సవాలు విజయవంతంగా జరిపిన అధికారులు అదే స్ఫూర్తితో రాబోవు ఆడికృత్తిక మహోత్సవాల్ని ఇంకా బాగా జరపాలని చైర్మెన్ అధికారులను కోరారు. గత ఏడాది ధర్మరాజుల బ్రహ్మోత్సవాలు పూర్తి అయిన వెంటనే ఆడికృత్తిక వచ్చిందని ఈ ఏడాది సుమారు నెల వ్యవధి రావటంతో ఇంకా బాగా నిర్వహించుటకు చర్యలు తీసుకుంటున్నామని శ్రీనివాసులు వివరించారు.

**ఉత్సవాలతో సందడి:**

'శ్రీకాళహస్తీశ్వరాలయంలో నెలనెలా ఓ ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. జూలై నెలలో ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాలు, అలాగే ఆలయంలోనూ, విజ్ఞాన గిరిపై వెలసిప కుమారస్వామి మహోత్సవాలు నిర్వహించటం ఆనవాయితి. చెంగల్వరాయస్వామి ఉత్సవాలు ఆలయంలో నిర్వహించగా ఆడికృత్తిక నాలుగురోజులు భారీ ఎత్తున విజ్ఞాన గిరిపై ఉత్సవాలు నిర్వహించటం జరుగుతుంది. ఈ ఉత్సవాలకు వేలాది మంది భక్తులు తరలి వస్తారు. కాబట్టి ఇక్కడ వచ్చే భక్తులకు సకల సదుపాయాలు కల్పించాలని అధికారులకు సూచించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఉత్సవాలకు చుట్టుపక్కల గ్రామాల నుంచి జనం తండోపతండాలుగా వస్తారన్నారు. పట్టణంలోనూ పరిసర గ్రామాల్లో సుమారు 15వేల మందికి పైగా తమిళ సొదరులున్నారన్నారు. గతంలో శ్రీకాళహస్తికి చెందిన భక్తులు ఆడికృత్తికకు తిరుత్తణి వెళ్ళే వారు. కానీ గత కొన్ని సంవత్సరాలుగా ఇక్కడే నిర్వహిస్తున్నారని వివరించారు. ద్రౌపదీ సమేత ధర్మరాజులఉత్సవాలు ఎలాంటి విమర్శలు, ఆరోపణలు లేకుండా పక్కా ప్రణాళికతో నిర్వ హించారు. ఇందుకు దేవస్థానం పోలీసు, మున్సిపల్ అధికారులు సిబ్బందిని అభినందించాలి. ఆగస్టు 4 నుంచి ఆలయంలోనూ, 8 నుంచి విజ్ఞానగిరిపై జరిగే మహోత్సవాలను కూడా అంతే ప్రణాళికతో పోలీసుల సహకారంతో విజయవంతం చేస్తామన్నారు. తాను ధర్మకర్తల మండలి చైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత వచ్చిన తరువాత నిర్వహిస్తున్న ఉత్సవాల్లో జవాబుదారితనంతో మంచి పేరు వస్తుం దన్నారు. అలాగే ఈ ఏడాది ఆడికృత్తిక మహోత్సవాల్ని కూడా గతంలో నిర్వహించని రీతిలో నిర్వహించాలని శాసనసభ్యుడు మధుసూధనరెడ్డి సూచించారని ఈ మేరకు అధికారులకు ఏర్పాట్ల గురించి వివరించామన్నారు.

## సకాలంలో కర్ణాటక సత్రాల నిర్మాణం పూర్తిచేయాలి

### అవసరమైన డిజైన్లను అందించండి

### కర్ణాటక మంత్రితో టిటిడి ఇఒ ధర్మారెడ్డి సమీక్ష



**తిరుమల,జులై 26ప్రభాతవార్తప్రతినిధి:** కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం తిరుమలలో నిర్మిస్తున్న సత్రాలను సకాలంలో పూర్తిచేసేందుకు, అవసరమైన డిజైన్లను అందించాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి కోరారు. బ్లాక్ ఎ,బి భవనాలు, కల్యాణమండపంలో గదుల వివరాలతో తయారుచేసిన ప్రణాళికను తెలియజేశారు. 2021 డిసెంబర్ 27వతేదీ 220కోట్ల రూపాయల వ్యయంతో కర్ణాటక ప్రభుత్వం కర్ణాటక సత్రాల అభివృద్ధి కోసం తిరుమలలో స్థలాన్ని టిటిడికి అప్పగించింది. ఈ భవనంలో మొత్తం 242 గదులతో రెండు బ్లాక్‌లు, 12 డార్మిటరీలు, ఒక కల్యాణమండపం, ఒక సూట్‌బ్లాక్, 86గదులతో పాత బ్లాక్ ఉన్నాయి. తిరుమలలో కర్ణాటక సత్రాల పురోగతిపై బుధవారం ఉదయం కర్ణాటకరాష్ట్ర రవాణా, దేవాదాయశాఖ మంత్రి రామలింగారెడ్డితో కలసి టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సమీక్షించారు. టిటిడి సిఇ నాగేశ్వరరావు, కర్ణాటక దేవాదాయశాఖ కార్యదర్శి రాజేంద్ర కటారియా, కమిషనర్ డాక్టర్ బసవరాజ్ అధికారుల బృందం, టిటిడి డిఇ ఎలక్ట్రికల్ రవిశంకర్‌రెడ్డి, డిప్యూటీ ఇఇ సుధాకర్‌తో కలసి కర్నాటక సత్రాల నిర్మాణం పనుల పురోగతిని వివరించారు.

## కర్ణాటకలో ప్రభుత్వానికి ఎలాంటి ఢోకా లేదు

### తిరుమలలో కర్ణాటక దేవాదాయశాఖమంత్రి రామలింగారెడ్డి

**తిరుమల, జులై 26, ప్రభాతవార్తప్రతినిధి:** కర్నాటకలో 135మంది ఎమ్మెల్యేలు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఐదేళ్ళపాటు అధికారంలో ఉంటుందని, మా ప్రభుత్వానికి ఎలాంటి ఢోకా లేదని ఆరాష్ట్ర దేవాదాయశాఖమంత్రి రామలింగారెడ్డి విశ్వాసం వెలిబుచ్చారు. ప్రభుత్వంలో 30మంది ఎమ్మెల్యేలు అసంతృప్తితో ఉన్నారనేది బిజెపి కుట్రలో భాగమేనన్నారు. ఫోర్జరీ లేఖను సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వాన్ని కూల్చేందుకు సింగపూర్‌కేంద్రంగా కుట్ర జరుగుతోందని డికె వ్యాఖ్యలు చేశారు. కర్ణాటకలో బిజెపి నాయకులను ప్రజలు నమ్మలేక కాంగ్రెస్‌ను ఆదరించారన్నారు. కుయుక్తులు చేయడంలో బిజెపి తన గోతిలో తానే పడినచందంగా ఓటర్లు వ్యతిరేకించారన్నారు.

ఇంకా పూర్తిస్థాయి మెజార్టీతో పాలన సాగిస్తున్న అధికార ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాలని ఆరోపణలు చేయడం, దుష్ప్రచారం చేయడం బిజెపికి తెలిసిన విద్య అన్నారు. బుధవారం ఉదయం అనుచరులతో, దేవాదాయశాఖ అధికారు లతో కలసి తిరుమలకు వచ్చిన కర్ణాటక దేవాదాయ మంత్రి రామలింగారెడ్డి ఆలయం వద్దకు చేరుకు న్నారు. విఐపి బ్రేక్ దర్శనంలో ఆలయంలోనికి చేరుకుని వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు వేదాశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు.

## పలు ప్రత్యేక రైళ్ల గడువు పెంపు

**గుంతకల్లు రైల్వే, జులై 26 ప్రభాతవార్త :** తెలుగు రాష్ట్రాల మీదుగా, దక్షిణ మధ్యరైల్వే వివిధ ప్రాంతాలకు నడుపుతున్న పలు వారాంతపు ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసుల గడువును పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ప్రతి మంగళ వారం హైదరాబాద్ నుంచి కటక్‌కు బయల్దేరే నెంబర్ 07165 ప్రత్యేక ఎక్సప్రెస్ రైలు సర్వీసును సెప్టెంబర్ 26 వరకు పొడిగించారు. అలాగే ప్రతి బుధవారం కటక్ నుంచి హైదరాబాద్‌కు బయల్దేరే నెంబర్07166 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను సెప్టెంబర్ 27 వరకు, ప్రతి మంగళవారం తిరుపతి నుంచి జాల్నాకు బయల్దేరే నెంబర్ 07413 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును సెప్టెంబర్ 26 వరకు, ప్రతి ఆదివారం జాల్నా నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 07414 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను అక్టోబర్ 01 వరకు పొడిగించారు. ప్రతి బుధవారం జాల్నా నుంచి ఛాప్రాకు బయల్దేరే నెంబర్08651 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను సెప్టెంబర్ 27 వరకు, ప్రతి శుక్రవారం ఛాప్రా నుంచి జాల్నకు బయల్దేరే నెంబర్ 07652 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను సెప్టెంబర్ 29 వరకు, ప్రతి శుక్రవారం హైదరాబాద్‌నుంచి గోరఖ్‌పూర్‌కు బయల్దేరే నెంబర్ 02575 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను సెప్టెంబర్ 29 వరకు, ప్రతి ఆదివారం గోరఖ్‌పూర్ నుంచి హైదరాబాద్‌కు బయల్దేరే నెంబర్ 02576వీక్లీ సూపర్ ఫాస్ట్ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌లను అక్టోబర్ 01 వరకు పొడిగించామన్నారు.

వార్త

మాటకేగాని మౌనానికి
సాక్షులుండరు.

- ఆల్డస్ హక్స్‌లీ

# పోలవరం ప్రాజెక్టు ప్రశ్నార్థకమేనా?

**పార్లమెంటు ఆమోదించిన చట్టానికి కేంద్ర మంత్రివర్గం సవరణ చేసే అధికారంలేదని విభజన చట్టం మేరకు ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రమే నిధులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం అడిగే పరిస్థితి లేదు. ఇద్దరూ కలిసి అడ్డదిడ్డమైన అంగీకారానికి వచ్చి దానికి 'తొలిదశ' అని నామకరణం చేసి మొత్తం ప్రాజెక్టును గోదావరిలో ముంచేస్తున్నారు.మరీ కొసమెరుపు ఏ మంటే తొలిదశ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 17,144 కోట్లు అవసరమని కోరితే వరదలకు దెబ్బతిన్న పనుల మరమ్మతులకు రెండువేల కోట్ల రూపాయల కలుపుకొని 12,911 కోట్లుమాత్రమే ఇచ్చేందుకు కేంద్రం సంసిద్ధత వ్యక్తం చేసింది.**

వి.శంకరయ్య

యావత్తు అవశేష ఆంధ్రప్రదేశ్‌కు జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు గురించి కొన్ని ప్రాంతాల్లో సరైన అవగాహన లేకపోవడం విచారకరమే. ముందు తరాల వారికి అటు ఉత్తరాంధ్ర ఇటు రాయలసీమ జిల్లాలకు గోదావరి నీళ్లు దప్పిక తీర్చే అవకాశం ఉంది. దేశంలో గల పెద్ద నదుల్లో గోదావరి రెండు, మూడు స్థానాలు ఆక్రమిస్తుంది. ఇలాంటి జీవనాడిపై నిర్మింపబడుతున్న పోలవరం ప్రాజెక్టుకు గ్రహణం పడుతుంటే రాజకీయపార్టీలే కాకుండా మేధావులు, కవులు కళాకారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరించడమే నేటి విషాదం. తమిళనాడులో కేవలం నాలుగైదు జిల్లాలకే పరిమితమయ్యే కావేరీ నదీ జలాల అంశంలో అందరూ ఏకకంఠంతో డిమాండ్ చేశారు.తుదకు శాంతిభద్రతల సమస్య ఉత్పన్నం కాగా నీటి కేటాయింపులు తన పరిధి కాకున్నా సుప్రీంకోర్టు జోక్యం చేసుకొన్నది.కాని ఈ పరిస్థితి ఆంధ్రప్రదేశ్‌లో కన్పించడం లేదు. రాజ్యసభలో గతవారం కేంద్ర జలవనరుల శాఖ మంత్రి షెకావత్ సహాయమంత్రి బిశ్వేశ్వర్ సభ్యుల ప్రశ్నలకిచ్చిన సమాధానాలు పరిశీలిస్తే ప్రత్యేకహోదా దుమ్ములో కలిసినట్లే పోలవరం ప్రాజెక్టు గోదావరి వరదలకు కొట్టుకుబోతున్నట్లు భావించాలి. ప్రాజెక్టు ఎప్పటికి పూర్తవుతుందో చెప్పలేమని కేంద్ర మంత్రులు ఇచ్చిన సమాధానం ఆంధ్రప్రదేశ్‌కు శరాఘాతమే! పోలవరం ప్రాజెక్టుకు అన్ని వైపుల నుండి సమస్యలు చుట్టుముడుతున్నాయి. నిర్వాసితుల సమస్య క్లిష్టమైనది. ఇప్పటికి జరిగిన హెడ్‌వర్క్స్ పనుల్లో లొసుగులు సరిదిద్దడం సాంకేతికంగా మరీ ఇబ్బందిగా ఉంది. పోలవరం ప్రాజెక్టుకు కీలకమైనవి రెండే. ఒకటి స్పిల్‌వే కాగా రెండవది డయాఫ్రమ్ వాల్. వరదలకు దెబ్బతిన్న డయాఫ్రమ్ వాల్ గురించి ఇంకా ఎటూ తేల్చుకోలేకపోతున్నారు. దీనికితోడు కేంద్రం నిధులు కొసరి కొసరి ఇస్తోంది. రెండవ డిపిఆర్ ఇంతవరకు అధికారయుతంగా ఆమోదించలేదు. పైగా ఒడిశా, ఛత్తీస్‌గఢ్, తెలంగాణలకు చెంది కోర్టు కేసులున్నాయి. ఈ ఏడు గోదావరికి వరద పోటెత్తుతున్న తీరు పరిశీలించితే నిర్వాసితుల ఘోష భాషకు అందకపోవచ్చు. 2020-21 సంవత్సరాల్లో వచ్చిన వరదలతోనే ప్రాజెక్టు నిర్మాణం కుంటుపడిందని కేంద్ర మంత్రి చెప్పారు. ఈ అనుభవం రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నట్లు లేదు. తొలిదశ అని పేరు పెట్టి కాలయాపన చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఇంకా 5449 కుటుంబాలను తరలించి పునరావాసం కల్పించవలసి ఉంది. పునరావాస కార్యక్రమాలను బట్టి ప్రాజెక్టు హెడ్‌వర్క్స్ జరగాలి. పునరావాసం ఆలస్యమయ్యే కొద్దీ హెడ్‌వర్క్స్ ఆలస్యమవడమే కాకుండా నిర్మాణ వ్యయం పెరిగి తడిసి మోపెడవుతుంది. ముమ్ముందు వచ్చే వరదలకు నిర్వాసితుల పరిస్థితి అనూహ్యం. ఇది ఒక లెక్క మాత్రమే. దురదృష్టం కొద్దీ వరద మరింతగా వెల్లువెత్తితే పూర్తి రిజర్వాయర్ కాంటూరు 45.72 మీటర్లకు మించి ముంపు ఉండవచ్చు. ఎంతగా సహాయ చర్యలు చేపట్టినా గోదావరి వరద తీరు ఎవరి చేతుల్లోనూ ఉండక పోగా ప్రభుత్వ యంత్రాంగంలో ఉండే రెడ్ టేపిజంతో వాటిల్లే నష్టం అపారంగా ఉండవచ్చు. సహజంగా ఏ సాగునీటి పథకం చేపట్టినా తద్వారా సర్వం కోల్పోయే మొదటి లబ్ధిదారులు నిర్వాసితులే. కానీ పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో ఈ సహజ న్యాయ సూత్రం నిస్సిగ్గుగా ఉల్లంఘించబడింది. ఎవరు మాట్లాడినా హెడ్‌వర్క్స్ నిర్మాణ పురోగతి గురించి శాతాల్లో చెబుతుంటారు. కాని నిర్వాసితులు గురించి మాట్లాడరు. ఇక హెడ్‌వర్క్స్ నిర్మాణ పురోగతి అంతంత మాత్రంగానే ఉంది. ఇప్పటికే నిర్మింపబడిన వివిధ విభాగాల్లో బయటపడిన లొసుగులను ఎలా సరిదిద్దాలో అని పరిశీలించి వెళ్లిన నిపుణులు సూచనలు ఇప్పటికీ ఇవ్వలేదు. స్పిల్‌వేకు దన్నుగా ఉండే గైడ్ బండ్ కుంగిపోయింది. ఎగువ కాఫర్ డ్యాం



నుండి సాధారణ పరిమితులకు మించి సిపేజీ రావడానికి తోడు దిగువ కాఫర్ డ్యాం నుండి వరద ఎగదన్ని హెడ్‌వర్క్స్ నిర్మాణ ప్రాంతమంతా జలమయమైంది. ప్రస్తుతం అనూహ్యమైన వరదలు వస్తే హెడ్‌వర్క్స్ ప్రాంతంలో పనులు చేయడం కుదరదు. కొత్త నిర్మాణాలు అటుంచి దెబ్బతిన్న డయాఫ్రమ్‌వాల్ పరిస్థితి అగమ్య గోచరమై ఈ ఏడు గడిచిపోతుంది. 2023 సంవత్సరం పూర్తిగా మల్లగుల్లాలతోనే ముగుస్తుంది. ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినట్లు 2024 జూన్‌కు ప్రాజెక్టు తొలి దశ కూడా నిర్మాణ సాధ్యంకాదు. అందుకే రాజ్యసభలో కేంద్ర సహాయ మంత్రి ప్రాజెక్టు ఎప్పటిలోగా పూర్తి అవుతుందో చెప్పలేమనిచేతులెత్తేశారు. పోలవరం ప్రాజెక్టుకు ఈ గతి పట్టడానికి రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత ఎంత ఉందో కేంద్ర ప్రభుత్వ వైఖరి అంతకన్నా రెట్టింపుగా ఉంది. దేశంలో నిర్మింపబడే జాతీయ ప్రాజెక్టులకు కేంద్రం 90శాతం నిధులు ఇవ్వగా ఆయా రాష్ట్రాలు పది శాతం నిధులు సమకూర్చవలసి ఉంది. కానీ పోలవరం ప్రాజెక్టు రాష్ట్ర విభజన చట్టం మేరకు నిర్మాణం చేపట్టారు. కేంద్ర ప్రభుత్వమే పూర్తిగా నిధులు ఇవ్వాలి. అటవీ పర్యావరణ అనుమతులు కేంద్రమే తీసుకురావడమే కాకుండా నిర్వాసితులకు నష్టపరిహారం, పునరావాసం పూర్తిగా కేంద్ర ప్రభుత్వం భరించాలి. పైగా ఫలానా సంవత్సరం షెడ్యూల్ రేట్ల ప్రకారం అని కూడా విభజన చట్టంలో లేదు. కానీ కేంద్ర ప్రభుత్వ మంత్రివర్గం ఆమోదించినదని ముద్రవేసి 2013-14 నాటి షెడ్యూల్ రేట్లకే నిధులు ఇస్తామని మొండికేస్తోంది. అదైనా తెగేసి చెప్పదు. అందులోనూ సాగునీటి వ్యయం మాత్రమే భరిస్తానని షరతు పెడుతోంది.పార్లమెంటు ఆమోదించిన చట్టానికి కేంద్ర మంత్రివర్గం సవరణ చేసే అధికారం లేదని విభజన చట్టం మేరకు ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రమే నిధులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం అడిగే పరిస్థితి లేదు. ఇద్దరూ కలిసి అడ్డదిడ్డమైన అంగీకారానికి వచ్చి దానికి 'తొలిదశ' అని నామకరణం చేసి మొత్తం ప్రాజెక్టును గోదావరిలో ముంచేస్తున్నారు. మరీ కొసమెరుపు ఏ మంటే తొలిదశ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 17,144 కోట్లు అవసరమని కోరితే వరదలకు దెబ్బతిన్న పనుల మరమ్మతులకు రెండువేల కోట్ల రూపాయల కలుపుకొని 12,911 కోట్లు మాత్రమే ఇచ్చేందుకు కేంద్రం సంసిద్ధత వ్యక్తం చేసింది. వాస్తవం ఇదైతే కేంద్ర మంత్రులు తరచూ వచ్చిపోయే నిపుణులు మొదలు కొని రాష్ట్ర నేతల వరకు ఈ దుస్థితికి రాష్ట్ర ప్రభుత్వాన్ని బోనులో నిలబెడుతుంటే నిధులు సమకూర్చకపోవడం, అడిగిన నిధులు కొసరి కొసరి ఇవ్వడం కేంద్ర ప్రభుత్వ విధానాన్ని ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రజలకు చెప్పలేని స్థితిలో ఉన్నారు. ఈ కారణంగానే ఎప్పటికప్పుడు కేంద్రం వేలెత్తి చూపుతుంటే రాష్ట్ర ప్రభుత్వం అచేతనంగా ఉంటోంది. రాజ్యసభలో మంత్రులు చెప్పిన దాన్ని బట్టి చూస్తే ప్రాజెక్టుకు కీలకమైన రెండవ డిపిఆర్ ఆమోదం గురించి రాష్ట్ర ప్రభుత్వం కోరినట్లు లేదు. ఇది ప్రాజెక్టు ఉనికినే ప్రశ్నార్థకం చేస్తోంది. కేవలం తొలి దశ 41.15 మీటర్ల వరకు పూర్తి చేయడానికి మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం నిధులు కోరినట్లు వెల్లడించారు. అదే జరిగితే ప్రాజెక్టులో 92 టియంసిలు మాత్రమే నిల్వ చేయగలరు. ప్రాజెక్టు పూర్తి నిల్వ సామర్థ్యం 194.60 టియంసిలు. అంటే లైవ్ కెపాసిటీ 75.20 టియంసిలు గురించి మరచిపోవాల్సి ఉంటుంది. యండిడియల్ లెవల్ 41.15 మీటర్లు కాబట్టి ఆ లెవల్‌లో కుడి, ఎడమ కాలువలకు గ్రావిటీ ద్వారా నీరు తరలించలేరు. కుడి కాలువ సిల్‌లెవల్ 40.242 మీటర్లు. ఎడమ కాలువ సిల్ లెవల్ 40.54మీటర్లు. కాబట్టి ప్రాజెక్టు నిర్మించి ఎత్తిపోతలు పెట్టుకోవలసినదే. గ్రావిటీతో నీళ్ల తరలించడం కుదరదు. ఈ యేడాది గడిచిపోతే రాష్ట్ర ప్రభుత్వం కోరిన నిధులతో కూడా తొలిదశ ప్రాజెక్టు నిర్మాణం పూర్తికాదు.పైగా రేపు ఎన్నికల లోపు నిర్మాణం అసలే కుదరదు. వచ్చే సాధారణ ఎన్నికలలోపు పోలవరం ద్వారా వైసిపి పార్టీ పొందేలబ్ధి ఏమీ ఉండక పోగా ప్రతిపక్షాలకు ప్రచార అస్త్రంగా మిగులుతుందేమో! ●

(రచయిత: విశ్రాంత పాత్రికేయులు)

# కాలుష్యకాసారంలో నగరాలు!

ఊదురుగొట్టంవాడు ఊదుతూ ఉంటే చల్లార్పుడు గొట్టం వాడు చల్లార్పుతున్నట్లు ఉంది కాలుష్యం విషయంలో పాలకులు, కొందరు పారిశ్రామికవేత్తలు వ్యవహరిస్తున్న తీరు. కాలకూట విషంగా మారుతున్న కాలుష్య విషవలయం నుంచి ప్రజలను కాపాడేందుకు పాలకులు చట్టాలపై చట్టాలు చేస్తున్నా,ఎందరిపై చర్యలు తీసుకుంటున్నా కాలుష్యకాటుకు బలయ్యేవారి సంఖ్య అంతకంతకు పెరుగుతుండడం ఆందోళన కలిగించే విషయం.ఈ సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వాలు ఇంకా జాప్యం, నిర్లక్ష్యం చేస్తే కాలుష్యకాటుకు దేశవ్యాప్తంగా కోట్లాది మంది బలి కాకతప్పదని పర్యావరణశాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు. జీవించే హక్కు కల్పించాల్సిందిగా కోరుతూ ఎందరో ఈ కాలుష్యకాసారంలో చిక్కుకున్న నిర్భాగ్యుల వేదన అరణ్యరోదనగా మిగిలిపోతున్నది. కాలుష్యనియంత్రణ మండలిని ఏర్పాటు చేశారు. అనేక చట్టాలు తెచ్చారు. చర్యలు తీసుకుంటున్నారు. అయినా ఇవేవీ కాలుష్యం నుండి ప్రజలను కాపాడలేకపోతున్నాయి. ముఖ్యంగా నగరాల్లో కాలుష్యం అంతకంతకు పెరిగి ఇప్పుడు నగరాల పరిసర ప్రాంతాలకు కూడా విస్తరిస్తున్నది. ప్రపంచ జనాభాలో ప్రస్తుతం సగం జనాభా నగరాల్లోనే నివసిస్తున్నది. మరో మూడు దశాబ్దాల నాటికి నగరాల జనాభా అదనంగా మూడువందల కోట్లకుపెరుగుతుందని అధికారులఅంచనా. భూభాగంపై నగరాల వైశాల్యం రెండు శాతానికి మించకపోయినా కాలుష్యంలో మాత్రం అది ప్రపంచ జనాభా ఆరోగ్యంపై తీవ్రప్రభావం చూపించే స్థాయిలో విస్తరిస్తున్నది. ప్రపంచ వ్యాప్తంగా స్థూల దేశీయోత్పత్తిలో అరవై శాతం ఆరువందల పట్టణాల్లో కేంద్రీకృతమై ఉన్నదంటే నగరాల ప్రాధాన్యత ఎంతగా ఉందో చెప్పనవసరం లేదు. వ్యవసాయరంగంలో ఏర్పడిన సంక్షోభం, గ్రామీణ ప్రాంతాలను అతలాకుతలం చేయడంతో వలసలు పెరిగిపోయాయి. అందుకే గ్రామీణ జనాభా తగ్గుతుంటే మరొక పక్క పట్టణాలు, నగరాల జనాభా యేడాదియేడాదికి పెరిగిపోతున్నది. భారతదేశంలో అయితే పట్టణీకరణ అందుకోలేనంతగా విస్తరిస్తున్నది. 2001లో పట్టణ ప్రాంతాల్లో జనాభా దాదాపు 29 కోట్లు ఉండగా ఇప్పుడది నలభైఐదు కోట్లకుపైగా పెరిగిపోయింది. అయితే ఈ వలసలు ఆపేందుకు ఎన్నో పథకాలు గ్రామీణ ప్రాంతాల్లో చేపడుతున్నా అవి ఆశించిన మేరకు ఫలితాలు ఇవ్వడం లేదు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పట్టణ ప్రాంతాల్లో కాలుష్య నివారణకు చేపడుతున్న పథకాలు కూడా ఆశించిన ప్రయోజనాలను చేకూర్చలేకపోతున్నాయి. 2005లో ప్రారంభించిన జవహర్‌లాల్‌నెహ్రూ జాతీయపట్టణ నవీకరణ పథకం (జెఎన్‌ఎన్‌యుఆర్‌ఎమ్) కింద పట్టణ ప్రాంతాలకు మరికొన్ని సౌకర్యాలు కల్పించి మెరుగైన జీవనంకల్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ పెరుగుతున్న అవసరాలు, జనాభాకు అనుగుణంగా అవి అందుకోలేకపోతున్నాయి. భారత్‌లో ఆరు మెట్రో నగరాల్లో ఢిల్లీ, చెన్నై,కోల్‌కతా, హైదరాబాద్, బెంగళూర్ తదితర నగరాల్లో ఒక ప్రైవేట్‌సంస్థ సర్వే నిర్వహించింది. పర్యావరణం గాలినాణ్యత, నీటినాణ్యత, అటవీ విస్తీర్ణం, పచ్చదనం, వాతావరణ మార్పులు, చెత్తనిర్వహణ ప్రాతిపదికగా ఈసర్వే నిర్వహించారు. విస్తరణ, తదితర అంశాల్లో ఒక నిర్దిష్టమైన ప్రణాళిక లేకుండా చేపట్టడం వల్ల తీవ్రమైన దుష్ప్రభావం చూపుతున్నది.ముఖ్యంగానగరాల్లో ఎక్కడికక్కడ ఒక పథకం, ప్రణాళిక లేకుండా కాలనీలు విస్తరించడంతోపాటు మురికివాడలు కూడా పెరిగిపోతున్నాయి. ఫలితంగా నగరాల్లో నీటి కాలుష్యంతో పాటు వాయుకాలుష్యం వల్ల పౌరుల ఊపిరితిత్తులకు తూట్లు పొడుస్తున్నదని ఆనివేదికలో వెల్లడైంది. చెన్నై, కోల్‌కోతా, ముంబాయిలలో వాహనకాలుష్యం తీవ్రంగాఉంది.తర్వాత స్థానం పారిశ్రామిక కాలుష్యానిది. బెంగళూరులో పరిస్థితి మరోరకంగా ఉంది.అక్కడ వాయుకాలుష్యం తీవ్రస్థాయికి చేరినట్లు ఒక సర్వేలో బయట పడింది. ఇక వాహనాలు, నీటికాలుష్యంలో హైదరాబాద్ అగ్రస్థానంలోఉంది.నిర్మాణ రంగం వల్ల పీల్చే గాలిలో అధికశాతం దుమ్ముధూళి చేరుతుండడంతో ప్రజారోగ్యం రానురాను ప్రశ్నార్థకంగా మారుతున్నది. హైదరాబాద్ నగరంలో వాయుకాలుష్యానికి నీటికాలుష్యం తోడుకావడంతో పరిస్థితి ఆందోళనకరంగా తయారవుతున్నది. నగరశివారులో పరిశ్రమల నుండి గాలిలో వదులుతున్న కాలుష్యానికి అడ్డూఅదుపు లేకుండాపోవడం దురదృష్టకరం. ముఖ్యంగా విషపూరితమైన రసాయనిక కలుషిత జలాలుశుద్ధి చేయకుండా మూసీలో కలుపుతున్న పరిశ్రమలపై చర్యలు అంతంత మాత్రంగానే ఉండడంతో మూసీపరివాహక ప్రాంతమంతా కాలుష్యకాసారంలో కొట్టుమిట్టాడుతున్నది. వాస్తవానికి ఈ సమస్య ఇప్పుడు కొత్తగా పుట్టుకొచ్చింది కాకపోయినా ప్రభుత్వ విధానాలు, కొందరు అధికారుల అవినీతి, అసమర్థత అంతులేని నిర్లక్ష్యం కారణంగా సమస్య రోజురోజుకు పెరిగిపోతున్నది. ఒక్క మూసీయే కాదు ఎన్నో చెరువులు కాలుష్యకాసారాలుగా మారిపోయాయి. ఇంకా మారుతూనేఉన్నాయి. ఇక హైదరాబాద్‌లోనే కాదు అటు విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు తదితర ఆంధ్రప్రదేశ్‌లోని అనేక పట్టణాలతో పాటు తెలంగాణలోని వరంగల్, కరీంనగర్ లాంటి పట్టణాల పరిస్థితి కూడాఇందుకు భిన్నంగా లేదు. ముఖ్యంగా నీటికాలుష్యంతో మనిషి మనుగడే ప్రశ్నార్థకంగా మారుతున్నది. భారతదేశంలో వాతావరణంలో ధూళికణాలు ఉండాల్సినస్థాయి కన్నా ఐదురెట్లు అధికంగా ఉండడంతో శ్వాస సమస్యనుంచి కేన్సర్ దాకా అనేక రోగాలబారినపడుతున్నారని డాక్టర్లు చెబుతున్నారు.ప్రజలు తమ జీవితాలను తీర్చిదిద్దే పరిణామాలు, ప్రక్రియల్లో అర్థవంతంగా పాలు పంచుకోకపోతే జాతీయ మానవాళి అభివృద్ధి పథంలో పయనం ఆశించిన మేరకు సుస్థిరంగా సాగదని ఐక్యరాజ్య సమితి మానవాభివృద్ధికార్యక్రమంలో వెల్లడించిన అభిప్రాయాన్ని పాలకులు మనసుపెట్టి ఆలోచించాల్సిన తరుణమిది.

> మనిషిలో అంతర్గత పోరాటం ఆరంభమైనదంటే ఆ మనిషి ఎంతో కొంత విలువైనవాడే.



రాబర్ట్ బ్రౌనింగ్

> మానవ మేధ స్వేచ్ఛగా ఉన్నప్పుడే సమాజ సంక్షేమానికి నిజమైన భద్రత లభిస్తుంది.




లాస్కీ

# ఈ సమావేశాల్లో బిసి బిల్లుకు మోక్షం లభించేనా?

కైలసాని శివప్రసాద్

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 76 సంవత్సరాలు గడిచినా వెనుకబడిన తరగతి జాతుల జీవితాలలో నామమాత్రపు అభివృద్ధి కూడా మన పాలకులు సాధించలేకపోవడం దురదృష్టకరం. అదే సమయంలో బిసిల జీవన ప్రమాణాలు నానాటికీ దిగజారిపోతున్నాయనడంలో ఎటువంటి సందేహం లేదు. రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు దేశవ్యాప్తంగా ప్రస్తుతం ఉన్న జనాభాలో బిసిలు 54శాతం ఉన్నారు. అయినా విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాల్లో బిసిలు ఇప్పటి వరకు కేవలం 14 శాతం మంది మాత్రమే అవకాశాలు పొందడం గమనార్హం. ఆర్టికల్ 46 ప్రకారం విద్యారంగంలో, ఆర్థిక రంగంలో వెనుకబడిన తరగతుల వారికి ప్రభుత్వం తగిన ప్రయోజనాలు కల్పించే వెసులుబాటు రాజ్యాంగంలో స్పష్టంగా పొందుపరచబడింది. అదే విధంగా ఆర్టికల్ 16(4) ప్రకారం, ఉద్యోగ, రాజకీయ రంగాలలో వెనుకబడిన తరగతుల వారికి రిజర్వేషన్లు కల్పించే బాధ్యతను కూడా రాష్ట్ర ప్రభుత్వాలకు కల్పించబడింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో విద్య,ఉద్యోగ, రాజకీయ రంగాలలో బిసిలకు నాలుగు దశాబ్దాల క్రితం రూపొందించిన రిజర్వేషన్లు నేటికీ అమలు చేస్తుండడం గమనార్హం.నాలుగు దశాబ్దాల నుంచి జనాభా మూడింతలు పెరిగినా రాజకీయ రంగంలో గతంలో కన్నా చట్టప్రకారం తెలుగు రాష్ట్రాలు ఇంకా తగ్గించడం బాధాకరం. ఆర్టికల్ 164 ప్రకారం వెనుకబడిన తరగతుల వారి అభ్యున్నతికి కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయమని రాజ్యాంగంలో పొందుపరిచినా మన పాలకులు గత ఏడు దశాబ్దాలుగా ఈ విషయంపై ఇంతవరకు దృష్టి సారించకపోవడం ఆశ్చర్యకరం. ఇటువంటి విషయాలతోపాటు బిసిల జనగణన కొరకు, జనాభా దామాషా ప్రకారం చట్ట సభలలో 50శాతం రిజర్వేషన్లు కల్పించేబిల్లును పార్లమెంటుఉభయ సభలలో ప్రవేశపెట్టమని రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు దేశంలోని బిసిలంతా ముక్తకంఠంతో కేంద్రప్రభుత్వాన్ని కోరుతున్నారు. 102వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా జాతీయ బిసి కమిషన్‌కు కేంద్రప్రభుత్వం 2018లో చట్టబద్ధత కల్పించింది.




అదే విధంగా బిసి జనగణన, చట్టసభల్లో బిసిలకు రిజర్వేషన్ల బిల్లు పార్లమెంటులో ప్రవేశపెడతారని దేశవ్యాప్తంగా ఉన్న బిసిలు మోడీపై గంపెడు ఆశలుపెట్టుకున్నారు. బిసి జనగణనపై, చట్టసభల్లో బిసిలకు రిజర్వేషన్ల బిల్లు ప్రవేశపెట్టడంపై కేంద్రం నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం బిసిలను తీవ్ర నిరుత్సాహానికి గురిచేస్తూ ఉంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోని రాజకీయ పార్టీలు, దేశంలోని అన్నీ రాజకీయ పార్టీలు ఉభయ సభల్లో తమకు ఉన్న సభ్యులద్వారా తమ గళంగట్టిగా వినిపించి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చినప్పుడే బిసిలకు చట్టసభల్లో రిజర్వేషన్ల బిల్లుకు మోక్షం లభించేటట్లు స్పష్టంగా అర్థమవుతుంది. వై.యస్.ఆర్ కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన కేవలం మూడు సంవత్సరాల వ్యవధిలోనే బిసిలకు చట్టసభల్లో రిజర్వేషన్లకల్పన ప్రైవేట్ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టడం గమనార్హం. 35 సంవత్సరాలు బిసిల ఓట్లతో మనుగడ సాధించి ఇప్పటికీ బిసిల పార్టీగా చెప్పుకునే తెలుగు దేశంపార్టీ ఈ నాలుగు దశాబ్దాల కాలంలో ఏనాడూ బిసిల సమస్యల గురించి పార్లమెంటులో ఉచ్చరించిన దాఖలాలు లేవు. తెలుగుదేశం పార్టీ కేవలం ఎన్నికలప్పుడు మాత్రమే బిసిల గురించి ఉచ్చరిస్తూ వారిని ఎన్నికల్లో పావులుగా ఉపయోగించుకున్నట్లు బిసిలకు స్పష్టంగా అర్థమైంది. అందువల్లే బిసిలంతా ఏకపక్షంగా జగన్‌పార్టీతో మమేకమైనట్లు తెలుస్తుంది. తెలంగాణ రాష్ట్రంతోపాటు దేశంలోని రాజకీయ పార్టీలన్ని ఏక తాటిపైకివచ్చి బిసిబిల్లు గూర్చికేంద్రంపై ఒత్తిడి తేవలసిన అవశ్య కత అన్ని పార్టీలపైఉంది. బిసి బిల్లుకొరకు పార్లమెంటులో గళం ఎత్తుతున్న పార్టీలకు బిసిలు ఏకపక్షంగా మద్దతు ఇస్తారనడంలో ఎటువంటి సందేహంలేదు. రాజ్యాధికారంతోనే అణగారుతున్న తమ జీవన ప్రమాణాలు పెరుగుతాయని బిసిలు గట్టిగా నమ్ముతున్నారు. అందులో భాగంగానే చట్టసభల్లో బిసిరిజర్వేషన్ల బిల్లుకొరకు వెనుకబడిన తరగతుల వారు దశాబ్దాల తరబడి అలు పెరగని పోరాటం చేస్తున్నారు. ఈ బిసి బిల్లును ఉభయసభల్లో ఆమోదింపచేస్తే ఖచ్చితంగా బిజెపి పార్టీకి బిసిలు శాశ్వత ఓటర్లుగా మారుతారానడంలో ఎటువంటి సందేహంలేదు.కనుక నానాటికీ దిగజారుతున్న బిసిల బతుకులకు భరోసా కల్పించేందుకు కేంద్రప్రభుత్వం బిల్లును ఈ పార్లమెంటు సమావేశాల్లో ప్రవేశపెడతారని ఆశిద్దాం. ●

# ప్రజావాక్కు



## అనుమతిలేని డయాగ్నోస్టిక్ సెంటర్లు

శ్రీకాకుళంలో నాణ్యతప్రమాణాలను గాలికొదిలేసి అనేక డయాగ్నోస్టిక్ సెంటర్ ఇబ్బడిముబ్బడిగా వెలుస్తున్నాయి.కనీస నిబంధనలు, పూర్తిస్థాయి అనుమతి పత్రాలు,అర్హతా ప్రమాణాలు పాటించకుండానే చాలామంది ల్యాబ్‌లు నిర్వహిస్తూ రోగులను పీల్చిపిప్పి చేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. స్కానింగ్ సెంటర్లు, మెడికల్ ల్యాబ్‌ల్లో స్కానింగ్, రక్త ఇతర పరీక్షలకు ప్రభుత్వం నిర్దేశించిన రేట్లు ఎక్కడా అమలు చేయడం లేదు. కొన్ని యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా రేట్లు వసూలు చేస్తుండడంతోపాటు ఏ పరీక్షకు ఎంతధర చెల్లించాలో కనీసం బోర్డును కూడా ప్రదర్శించడం లేదు. ఇక డయాగ్నోస్టిక్ సెంటర్లు గ్రామప్రాంతాలలో కొందరు నకిలీలు లాబ్ టెక్నీషియన్లు చెలామణి అవుతూ అమాయక పేద ప్రజలను మోసం చేస్తున్నారు. ఇక్కడి నుండి పెద్ద సంఖ్యలో మహిళలు పక్కనే ఉన్న ఒడిశా రాష్ట్రానికి వెళ్లి గర్భస్థ పిండం తని ఖీలు చేయించుకుంటూ ఆడపిల్ల అని తెలిస్తే అబార్షన్లు చేయించుకుంటున్నారన్న వార్తలు మీడియాలో హల్చల్ చేస్తున్నాయి.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

## రైతుకు దళారీ పోటు

రైతుపొలంలో విత్తు వేసినప్పటి నుంచి పంట చేతికి వచ్చే వరకు ఆరుగాలం కష్టపడి తీరా పంట చేతికి వచ్చే సరికి దళారుల బెడద ఎక్కువ అవుతోంది. రైతు పంటను అమ్మడానికి వెళ్తే దళారులు అంతా కుమ్మక్కై పంటకు ధర లేకుండా చేస్తున్నారు.దీనితో రైతులు తీవ్రంగానష్టపోతున్నారు.రైతు కుటుంబంలో ఉన్న అందరూ పంటమీద ఆధారపడి కష్టపడి పనిచేస్తే రైతులకు పెట్టుబడి ఖర్చులు కూడా రావడం లేదు. కానీ దళారీలు మాత్రం రైతు పంటను తక్కువ ధరకు కొనుగోలు చేసి అధిక లాభాలు గడిస్తున్నారు. ప్రభుత్వం వెంటనే దళారీ వ్యవస్థను రద్దు చేయాలి. రైతులను ఆదుకోవాలి.

-జాకీర్ మురవని, కర్నూల్

## ఎందుకీ బలప్రదర్శన

మా నాయకుడు మోడీ సింహం లాంటి వారని, చాలా బలమైనవారని ప్రతిపక్షాల వారేమోలేళ్లు, దుప్పిలు, గుర్రాలు, జీబ్రాలు, కుక్కల వంటి వారని వీరంతా ఏకమైనా మోడీని ఏమీ చేయలేరని, నరేంద్రమోడీ సింహం లా సింగిల్ లాగానే పోరాడి వారిని ఓడిస్తారని బీరాలు పలికిన వారు ఇప్పుడు 38 చిన్న చితక పార్టీల మద్దతు ఎందుకు తీసుకుంటున్నారు? వారితో కలిసి ఈభారీ బలప్రదర్శన .

-మిథునం, హైదరాబాద్

## చారిత్రక కట్టడాలను కాపాడుకుందాం

రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో మన పూర్వీకులు నిర్మించిన అపురూప, చారిత్రక కట్టడాలు శిధిలావస్థకు చేరువలో ఉన్నాయి.అనేక కోటలు,బురుజుల కాలగమనంలో కలిసిపోతున్నాయి. కరీంనగర్‌లోని ఎలాగంధుల ఖిల్లా, వరంగల్‌లో రాతి స్థంభాలు, రామప్పవేయి స్థంభాల గుడి ఇలా ఎన్నో అపురూప శిల్పకళాసంపద భవిష్యత్‌లో కనుమరుగు అవుతుందని భావన కలుగుతుంది. బహుజనుల రాజ్యాధికారం కోసం ఉద్యమించిన బహుజన వీరుడు సర్దార్ సర్వాయిపాపన్న నిర్మించిన చారిత్రక కట్టడాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. ఈ కట్టడాన్ని ప్రభుత్వం, పురావస్తు శాఖ పునర్నిర్మించాలని అదే విధంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చారిత్రాత్మక, సుందరమైన కట్టడాలను కాపాడే బాధ్యత ప్రభుత్వంపై ఎంతగానో ఉన్నది. తక్షణమే శిధిలా వస్థకు చేరుకున్న పురాతన కట్టడాలను గుర్తించి దానిని మరమ్మతు చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## రేషనలైజేషన్ పేరుతో భారీ కోత

రాష్ట్ర ప్రభుత్వం 80వేల ఉద్యోగాలను భర్తీచేస్తామని గత సంవత్సరం అసెంబ్లీలో మార్చి9 ప్రకటించారు. సియం స్వయంగా లెక్కలు చూపెట్టి విభాగాల వారీగా ఖాళీలు వెల్లడించారు. ఈ ఖాళీలు వెంటనే ఆర్థికశాఖ అనుమతి ఇచ్చి నోటిఫికేషన్లు జారీ చేయాలని ఆదేశాలు ఇచ్చారు. 80వేల ఉద్యోగాల్లో 13,500 ఖాళీలుపాఠశాల విద్యాశాఖ పరిధిలో ఉన్నాయని చూపించారు. టీచింగ్ నాన్ టీచింగ్ మోడల్ స్కూల్ పరిధిలో ఈ ఖాళీలు ఉన్నాయని పేర్కొన్నారు. వీటిలో 9400 పోస్టులు, యస్జిటి స్కూల్ అసిస్టెంట్, పిఈటీ, పండిట్ పోస్టులు ఉన్నాయని ఆర్థికశాఖ అనుమతి కోసం ఫైల్‌పంపినారు. ఉమ్మడి రాష్ట్రంలో నాలుగుసార్లు, తెలంగాణలో మూడుసార్లు టెట్ పరీక్షలు నిర్వహించగా నాలుగు లక్షలమంది అభ్యర్థులు ఉత్తీర్ణత సాధించారు. టీచర్ పోస్టులకు ఆర్థికశాఖ అనుమతి ఇవ్వకుండా కాలయాపన చేస్తూ నోటిఫికేషన్ జారీ చేయలేదు.

-రావుల రామ్మోహన్ రెడ్డి, వరంగల్‌జిల్లా

## కఠినమైన చట్టాలు అవసరం

దేశంలో ఏదైనా పెద్ద అత్యాచారం జరగగానే ఒక కొత్త చట్టం తీసుకురావడం అలవాటుగా మారింది.చట్టాలు దేశంలోని హంతకులలో ఎలాంటిభయాన్ని తీసుకురాలేకపోతున్నాయి. మణిపూర్ ఘటన ఎంతటి అమానుష్యమో అందరికి తెలుసు. ఈ క్రమంలో దేశానికి కఠినమైన చట్టాలు తీసుకురావలసిన అవసరం ఎంతైనా ఉంది.

-ముక్కపల్లి సాగర్, సిద్ధిపేట జిల్లా

# మత్స్యకారులకు రాష్ట్రప్రభుత్వం చేయూత

మోటె చిరంజీవి

రాష్ట్రంలో నిండుకుండలా నదులు, చెరువులు, కాలువలు కనబడుతున్నాయి. కాకతీయులు, రెడ్డి రాజులు అందించిన చెరువులు మధ్యతరహా రిజర్వాయర్ల ఆసరాతో తెలంగాణ రాష్ట్రంలోని చెరువులలో మత్స్య పరిశ్రమ దినదినం అభివృద్ధి చెందుతుంది. దీనితో మత్స్యకారుల్లో ఆనందం వెల్లివిరుస్తుంది. ప్రతి సంవత్సరం 11 లక్షల టన్నుల చేపల ఉత్పత్తిలో ఐదువేల కోట్ల ఆదాయాన్ని ఆర్జించే కీలక ఆదాయ వనరుగా మత్స్య పరిశ్రమను తీర్చిదిద్దింది రాష్ట్ర ప్రభుత్వం. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి సాధిస్తుంది. రాష్ట్రంలో మత్స్యసంపద అభివృద్ధికి అద్భుత అవకాశాలున్నాయని గ్రహించిన సిఎం మత్స్యకార కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ఫిషరీస్ కార్పొరేషన్ ద్వారా చేప పిల్లల పెంపకం, అమ్మకాలు జరిపి నిర్వహణ ఖర్చుపోగా మిగిలిన ఆదాయాన్ని మత్స్యకారులకే అందచేస్తున్నారు. దేశీయంగా ఆహార భద్రతలో మత్స్యరంగం కీలకపాత్ర పోషిస్తూ ప్రపంచ మత్స్య ఉత్పత్తిలో భారత్ వాటా 7.6 శాతం ఉంది. ప్రపంచంలోనే ఇండియా నాలుగో అతిపెద్ద మత్స్య ఎగుమతిదారుగా ఉంది. భారత్‌లో దాదాపు మూడు కోట్ల మంది మత్స్యరంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. ప్రపంచ మత్స్య ఉత్పత్తిలో భారత్‌రెండోస్థానంలో నిలుస్తుంది. దేశీయంగా కోట్ల సంఖ్యలో ప్రజలు ఈరంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. చేపలకు గిట్టుబాటు ధరలు లభించకపోవడం, ప్రకృతి విపత్తుల వంటి సమస్యలు మత్స్యకారులనుపట్టి పీడిస్తున్నాయి. అవన్నీ ఎదుర్కొని తెలంగాణ రాష్ట్ర మత్స్య కార్మిక సొసైటీలో ఉన్నవారికి ప్రాధాన్యం ఇస్తూ ఎటువంటి వివాదాలకు తావు లేకుండా పటిష్టమైన ప్రణాళికతో, పకడ్బందీగా మత్స్య పరిశ్రమనుఅభివృద్ధి చేస్తున్నారు. ఇందుకోసం సీనియర్ అధికారులు, బ్యూరోక్రార్టులు, ఆర్థిక శాస్త్రవేత్తలతో చర్చలు జరిపి, సాధ్యాసాధ్యాలు ఆలోచించి మనకున్న ఆర్థిక వనరులను అర్థం చేసుకొని ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తూ అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తుంది తెలంగాణ రాష్ట్రం. సమైక్య రాష్ట్రంలో తెలంగాణ ఒక భాగంగా ఉన్నప్పుడు సముద్ర తీరం వెంట ఉన్నవారే మత్స్యకారులు అన్నట్లుగా ఉండేది. తెలంగాణపై దృష్టి సాధించక పోగా ఇక్కడి మత్స్యరంగాన్ని ధ్వంసం చేశారు. ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. కాళేశ్వరం ప్రాజెక్టు పుణ్యమా అని భూగర్భ జలాలు పెరిగి, ఏ ఊరిలో చూసినా నిండుకుండలా మారాయి చెరువులు. సముద్రతీరం లేకపోయినా కాకతీయులు, రెడ్డి రాజుల కాలంలో నిర్మించిన మైనర్ ఇరిగేషన్ వ్యవస్థ గొప్పవరంగా ఉంది.



తద్వారా చేపల పెంపకానికి అద్భుత అవకాశాలు ఉన్నాయి. అప్పట్లో 75వేల చెరువులు ఉంటే అవన్నీ నాశనమై, చివరకు ఇప్పుడు 46,500 చెరువులు మిగిలాయి దేశంలో మరే రాష్ట్రంలో ఇన్ని చెరువులు లేవు. మిషన్ కాకతీయ కార్యక్రమాన్ని తీసుకొని 15 నుంచి 16వేల చెరువులను బాగు చేయడం ద్వారా మత్స్య పరిశ్రమ అద్భుత ప్రగతిని సాధిస్తుంది. నాలుగున్నర నుంచి ఐదున్నర వేల కోట్ల రూపాయల విలువ చేసే చేపలను తెలంగాణ రాష్ట్రం ఉత్పత్తి చేసే అవకాశం ఉన్నట్టు ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ఆ లక్ష్యాన్ని కూడా మనం అతి త్వరలోనే చేరుతామని అంటున్నారు. దక్షిణ తెలంగాణలోని జురాల దగ్గర మొదలు పెట్టుకుంటే శ్రీశైలం, నాగార్జునసాగర్, టెయిల్‌పాండు, పులిచింతల, నల్గొండ జిల్లా మూసి ప్రాజెక్టు, మహబూబ్‌నగర్ కోయిల్ సాగర్, కొత్తగా వచ్చిన సంఘం బండ రిజర్వాయర్, ఉత్తర తెలంగాణ వైపు చూస్తే సింగూరు, నిజాంసాగర్ ప్రాజెక్టు, ఎస్‌ఆర్‌ఎస్‌పి, ఎల్లంపల్లి, కడెం రిజర్వాయర్, ఆదిలాబాద్‌లో ఉండే అన్ని ప్రాజెక్టులు, ఎల్లంపల్లిలోయర్ మానేరు, మిడ్ మానేరు, అప్పర్‌మానేరు డ్యాంలు, వరంగల్‌లో పాకాల, గణపురం, రామప్ప లక్నవరం, ఖమ్మంలో లంకసాగర్, వైరా పాలేరు రిజర్వాయర్లు మనకు ఇలా చాలా ఉన్నాయి. మనకు ఉన్న వనరులను సద్వినియోగం చేసుకొని అనుకున్న లక్ష్యాలను చేరవచ్చు. చేప పిల్లలను ఉచితంగా ఇవ్వడం ద్వారా కూడా మత్స్య పరిశ్రమ అభివృద్ధి జరుగుతుంది. మన రాష్ట్రంలో మామూలుగా వచ్చే సాధారణ చేపల దిగుబడి యేడాదికి లక్ష టన్నుల వరకు ఉంటుంది. చేప విత్తనం వేసి పెంచడం ద్వారా మరో లక్ష టన్నుల ఉత్పత్తి అదనంగా వస్తుంది. భారత్‌లో గత పదేళ్లలో చేపల ఉత్పత్తి గణనీయంగా పెరిగింది. ముఖ్యంగా అంతర్గతంగా ఉన్న జలాల నుంచి సమకూరుస్తున్న మత్స్య సంపద 55 శాతం అధికమైంది. ఆక్వాకల్చర్ విశ్వవ్యాప్తం కావడం దీనికి ప్రధాన కారణం. చేపల్లో కాల్షియం, మినరల్స్, ఒమేగా త్రీ ఫ్యాటీ ఆమ్లాలు, విటమిన్లు అధికంగా ఉంటాయి. అందువల్ల ఆహారంలో వాటి వినియోగం పెరిగింది. వినియోగదారుల అభిరుచి మేరకు మత్స్య సంపదకు వివిధ రూపాల్లో విలువ జోడించి విక్రయిస్తున్నారు. మత్స్యకారుల్లో అధిక శాతం పెద్దగా చదువుకోని వారే ఈ పని చేస్తూ ఉంటారు. ఒకప్పుడు మన రాష్ట్రంలో ఉన్నటువంటి మత్స్యకారులు ఇక్కడ ఉపాధి లేక పక్క రాష్ట్రాలకు వలస వెళ్లి ఉపాధి పొందేవారు. దేశీయంగా చేపల ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ అగ్రభాగాన నిలుస్తుంది. పశ్చిమబెంగాల్, గుజరాత్, కేరళ, తమిళనాడు తర్వాత స్థానాల్లో నిలుస్తాయి. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రం కూడా తక్కువేమీ కాదన్నట్లుగా చేపల ఉత్పత్తిలో దేశంలోనే అగ్రభాగంలో ఉంది. మత్స్యకారులు ప్రకృతి ఆటుపోట్లను తట్టుకుంటూ చేపలు పడితేనే ఆదాయం లేకుంటే నిరాశనిస్పృహలకు గురవుతూ అనిశ్చితితో వారు వారి జీవితాలను వెళ్లదీసుకుంటారు. మత్స్యకార మహిళల్లో చాలా మంది వీధుల్లో తిరుగుతూ చేపలను ఇళ్లముందుకు తెచ్చి విక్రయిస్తున్నారు. అందుకుగాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారికి టూ వీలర్స్ సబ్సిడీగా ఇచ్చి ఆదుకుంటున్నది. ●

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మన వాతావరణ అంచనా వ్యవస్థలు ప్రపంచంలోనే అత్యుత్తమం: రిజిజు




**న్యూఢిల్లీ,జులై 26:** దేశవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తోన్న నేపథ్యంలో భారత వాతావరణ శాఖ పనితీరుపై కేంద్ర భూ విజ్ఞానశాఖ మంత్రి కిరణ్ రిజిజు కీలక వ్యాఖ్యలు చేశారు. మన దేశంలో వాతావరణ పరిస్థితులను అంచనా వేసే వ్యవస్థలు కొన్నేళ్లుగా కచ్చితమైన ఫలితాలతో ప్రపంచ దేశాలకన్నా అత్యుత్తమంగా పనిచేస్తున్నాయన్నారు. మనం విపత్తులను నిరోధించలేకపోయినప్పటికీ, భారత వాతావరణశాఖ జారీచేసే హెచ్చరికలను పాటించడం ద్వారా తీవ్రతను తగ్గించే అవకాశం ఉంటుందని తెలిపారు. వాతావరణ మార్పుల నేపథ్యంలో ఐఎండి పాత్ర అత్యంత కీలకంగా మారిందన్నారు. వాతావరణంలో మార్పులను కచ్చితంగా అంచనా వేయడంలో కీలకపాత్ర పోషించే డాప్లర్ రాడార్ల సంఖ్యను దాదాపు రెట్టింపు చేస్తామన్న ఆయన, ప్రస్తుతం 35గా ఉన్న సంఖ్యను వచ్చే మూడేళ్లలో 68కి పెంచనున్నట్లు తెలిపారు. 2014 నుంచి ఐఎండి అద్భుతంగా పనిచేస్తోందన్న ఆయన, బిపర్ జోయ్ వంటి తుఫానులను కచ్చితంగా ట్రాక్ చేసిందంటూ ప్రశంసించారు.

# వడగళ్ల వాన దెబ్బకు విమానం గుల్ల..

## అత్యవసర ల్యాండింగ్



**రోమ్, జులై 26:** ఇటలీలోని మిలన్ నుంచి అమెరికాలోని న్యూయార్క్ జెకెఎఫ్ ఎయిర్‌పోర్టుకు బయల్దేరిన విమానం తీవ్రంగా దెబ్బతిని రోమ్‌లో అత్యవసరంగా ల్యాండ్ అయింది. డెల్టా ఎయిర్ లైన్స్‌కు చెందిన 185 నంబర్ విమానం 215 మంది ప్రయాణికులతో మిలన్ నుంచి బయల్దేరింది. ఆ సమయంలో వాతవరణం అనుకూలంగానే ఉంది. కానీ ప్రయాణం ఆరంభించిన 15 నిమిషాల తర్వాత తీవ్రమైన వడగళ్ళు, పిడుగులతో కూడిన వానలో చిక్కుకుంది. దీంతో విమానం ముక్కు, రెక్కలు తీవ్రంగా ధ్వంసమయ్యాయి. విమానాన్ని నియంత్రించడం పైలట్లకు ఇబ్బందికరంగా మారింది. దీంతో విమానాన్ని అత్యవసరంగా రోమ్‌లో ల్యాండింగ్ చేశారు. ఈ విషయంపై డెల్టా ఎయిర్‌లైన్స్ ప్రతినిధి మాట్లాడుతూ, మిలన్ నుంచి న్యూయార్క్ బయల్దేరిన డెల్టా ఫ్లైట్ 185ను వాతావరణం కారణంగా రోమ్‌లో ల్యాండ్ చేశాం. ప్రయాణికులు సురక్షితంగా ఉన్నారు' అని వెల్లడించారు. ప్రస్తుతం విమానం స్థితిని క్షుణ్ణంగా పరిశీలించామని వెల్లడించారు. విమానానికి జరిగిన నష్టాన్ని మాత్రం సంస్థ వెల్లడించలేదు. కానీ ప్రయాణికులు సోషల్ మీడియాలో పోస్టు చేసిన చిత్రాల్లో విమానం ముక్కు పూర్తిగా ధ్వంసమైనట్లు ఉంది. దీంతో పాటు రెండు ఇంజిన్లు, రెక్కలు కూడా వడగళ్ల కారణంగా దెబ్బతిన్నాయి. విమానంలో 215 మందిప్రయాణికులు, 8మందిసహాయక సిబ్బంది, ముగ్గురు పైలట్లు ఉన్నారు. వడగళ్ల వర్షంలో చిక్కుకొన్నాక విమానం ఒక్కసారిగా అదుపు తప్పిందని ప్రయాణికులు వెల్లడించారు. ఒకదశలో విమానం ముక్కలైపోతుందేమోనని తాము భయపడ్డామని ఓ ప్రయాణికురాలు పత్రిక లకు వెల్లడించారు. రోలర్‌కోస్టర్ ఎక్కినట్లు తమకు అనిపించిందని తన అనుభవాన్ని పంచుకొన్నారు.



# స్కూళ్లలో స్మార్ట్‌ఫోన్లు నిషేధించండి

## యునెస్కో గ్లోబల్ బ్యాన్ పిలుపు

**ప్యారిస్, జులై 26:** ప్రపంచవ్యాప్తంగా పాఠశాలల్లో, పాఠశాల దశలో విద్యార్థులు స్మార్ట్‌ఫోన్లు వినియోగించడంపై నిషేధం చాల్సిన అవసరం ఉందని ఐక్యరాజ్య సమితి విభాగం యునెస్కో అభిప్రాయపడింది. ఈ మేరకు ఒక సమగ్ర నివేదికను రూపొందించింది. ఫోన్ ఎక్కువగా వాడడం వల్ల చదువుపై ప్రతికూల ప్రభావం పడుతుందని, అధికస్థాయి స్క్రీన్ సమయం పిల్లల భావోద్వేగాలపై ప్రభావం పడుతోందని, వీటికి శాస్త్రీయంగానూ రుజువులు ఉన్నాయని విషయాన్ని కూడా తన నివేదికలో యునెస్కో పొందుపరిచింది. 'డిజిటల్ విప్లవం శక్తివంతమైందే కావొచ్చు. కానీ ముఖాముఖీ బోధన అనేది పిల్లలకు చాలా అవసరం. ఆ అవసరాన్ని స్మార్ట్ ఫోన్, డిజిటల్ టెక్నాలజీ చివరకు ఏఐ సాంకేతికత ఎప్పటికీ భర్తీ చేయలేవని ప్రభుత్వాలు కూడా గుర్తించాలని యునెస్కో సూచించింది. కరోనా టైంలో కోట్ల మంది డిజిటల్ ఎడ్యుకేషన్‌కి పరిమితం అయ్యారని తెలిసిందే. కానీ అదే సమయంలో ఇంటర్నెట్‌కు దూరంగా ఉన్న లక్షల మంది పేదపిల్లలు పూర్తిగా చదువుకు దూరమయ్యారని యునెస్కో గుర్తుచేస్తోంది. అలాగే ఇప్పటికీ ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ కొనసాగించడాన్ని యునెస్కో తీవ్రంగా తప్పుబట్టింది. విద్యాసంస్థల్లో సాంకేతికత వినియోగంపై చైనాను చూసి నేర్చుకోవాలని ప్రపంచానికి యునెస్కో సూచించింది. డిజిటల్ పరికరాలను బోధనా సాధనాలుగా ఉపయోగించడానికి చైనా సరిహద్దులను నిర్దేశించింది. మొత్తం బోధనా సమయంలో 30శాతానికి పరిమితంచేసిందని తెలిపింది. కరోనా టైంలోమాత్రమే చైనా ఆన్‌లైన్ విద్యను ప్రోత్సహించిందని, పరిస్థితులు సాధారణ స్థితికి చేరుకున్నాక తిరిగి విద్యాసంస్థలకే రప్పించుకుంటున్న విషయాన్ని ఈ సందర్భంగా యునెస్కో ప్రత్యేకంగా ప్రస్తావించింది.

# భారత్ నియంత్రణ రేఖ దాటడానికి రెడీగా ఉంది: రాజ్‌నాథ్ సింగ్



**న్యూఢిల్లీ, జులై 26:** భారత్ గౌరవ ప్రతిష్టలను కాపాడుకోవడానికి నియంత్రణ రేఖను దాటడానికి సిద్ధంగా ఉందని, ప్రజలు కూడా సైన్యానికి మద్దతు ఇచ్చేందుకు సిద్ధంగా ఉండాలని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పిలుపునిచ్చారు. ఆయన ద్రాస్‌లోని కార్గిల్ యుద్ధ స్మారకం వద్ద జరిగిన కార్యక్రమంలో పాల్గొన్ని ప్రసంగించారు. బుధవారం దేశవ్యాప్తంగా కార్గిల్ విజయ్ దివస్ నిర్వహించారు. 'మనకు పాకిస్థాన్ వెన్నుపోటు పొడిచింది. భారత్ యుద్ధం చేయాల్సి వచ్చింది. దేశం కోసం ప్రాణాలను పణంగా పెట్టిన సైనికులకు వందనం చేస్తున్నాం. దేశం యుద్ధాన్ని ఎదుర్కోవాల్సి నపరిస్థితి నెలకొన్న ప్రతిసారి ప్రజలు పరోక్షంగా మద్దతుగా నిలిచారు.

యుద్ధరంగంలో అనవరమైన చోట సైనికులకు నేరుగా మద్దతు ఇచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని నేను కోరుతున్నాను. దేశ గౌరవ ప్రతిష్టల కోసం మేము ఎక్కడి వరకైనా వెళ్లేందుకు సిద్ధమే. అవసరమైతే నియంత్రణ రేఖనూ దాటతాం. అందుకు మేము రెడీగా ఉన్నాం అని వ్యాఖ్యానించారు. సైన్యం సరిహద్దులను కంటికి రెప్పలా కాపాడుతున్నంత సేపు శత్రువులకు ఇటు వైపు కన్నెత్తి చూసే ధైర్యం ఉండదని రాజ్‌నాథ్ అభివర్ణించారు. కేవలం కార్గిల్ యుద్ధంలోనే కాదు, స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి పలుమార్లు సైన్యం తమ ధైర్య సాహసాలతో దేశం గర్తించేట్లు చేసిందన్నారు.

మరోవైపు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్రమోడీ ట్విట్టర్ వేదికగా కార్గిల్ అమరవీరులకు నివాళులర్పించారు. 'సాయుధ దళాల అసాధారణ ధైర్య సాహసాలను ప్రజలు చిరకాలం గుర్తుంచుకొంటారు. భవిష్యత్తు తరాలకు వారి గాథలు స్ఫూర్తినిస్తాయి' అని రాష్ట్రపతి పేర్కొన్నారు. కార్గిల్ విజయ్ దివస్ భారత వీరుల ధైర్య గాథను గుర్తుకు తెస్తుంది. వారు ప్రజలకు స్ఫూర్తి దాయకంగా నిలిచారు. వారికి హృదయ పూర్వక నివాలి'అని ప్రధాని తన సందేశంలో పేర్కొన్నారు.

# మైక్ కట్ చేయడం.. నాకు 'అవమానమే': ఖర్గే

**న్యూఢిల్లీ, జులై 26:** మణిపూర్ హింసపై ప్రధానమంత్రి నరేంద్రమోడీ పార్లమెంటులో వివరణ ఇవ్వాలని విపక్ష సభ్యులు ఉభయ సభల్లో పట్టుబడుతున్నారు. ఈ క్రమంలో రాజ్యసభలో మాట్లాడుతున్న క్రమంలో మైక్ కట్ చేయడం పట్ల కాంగ్రెస్ అధ్యక్షుడు, విపక్షనేత మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అది తన ఆత్మాభిమానాన్ని సవాలుచేయడమేనన్న ఆయన, చైర్మన్ అనుమతితో మాట్లాడుతున్న ప్పటికీ మైక్ కట్ చేయడం తనను అవమానించడమేనన్నారు. బుధవారం ఉదయం ఎగువసభ ప్రారంభమైన తర్వాత మాట్లాడిన మల్లికార్జున ఖర్గే పలు అంశాలను సభ దృష్టికి తీసుకువస్తున్నానని చెప్పారు. '267 కింద 50 మంది నోటీసులు ఇచ్చినప్పటికీ పార్లమెంటులో మాట్లాడేందుకు నాకు అవకాశం రాలేదు. కనీసం నేను మాట్లాడేటప్పుడైనా, అది పూర్తికాకుండానే నా మైక్‌ను ఆఫ్ చేశారు. ఇది నా హక్కులను భంగం కలిగించడమే. ఇది నాకు అవమానకంమే. వాళ్లు నా ఆత్మగౌరకవాన్ని సవాలు చేశారు. ఒకవేళ ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ సభ నడుస్తుందనుకుంటే, అది ప్రజాస్వామ్యం కాదనే నేను భావిస్తా' అనిన మల్లి కార్జున ఖర్గే పేర్కొన్నారు. మంగళవారం సభలో చోటు చేసుకున్న వ్యవహారాన్ని ప్రస్తావిస్తూ అధికార పక్షం తీరుపై మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ అగ్రనేత మాట్లాడిన వెంటనే విపక్ష సభ్యులు ఆయనకు మద్దతుగా నిలిచి నినాదాలు చేశారు. దీంతో అది కార పార్టీ సభ్యులు కూడా 'మోడీ మోడీ' అంటూ ప్రతి నినాదాలు చేయడంతో సభ మొత్తం గందర గోళంగా మారింది. ఈ నేపథ్యంలో సభను క్రమపద్ధతిలోకి తీసుకురావాలని విపక్షనేత ఖర్గేతో పాటు సభాపక్షనేత పీయూష్ గోయల్‌లకు చైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్ విజ్ఞప్తి చేశారు. అయినప్పటికీ ఇరుపక్షాల సభ్యుల నినాదాలతో ఎగువసభ హోరెత్తిపోవడంతో సభను కొద్దిసేపు వాయిదా వేశారు.



### మతం నుంచి వ్యక్తిని, కమ్యూనిటీని బహిష్కరించే

# అధికారం ఏ వక్ఫ్‌బోర్డుకు లేదు

## కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రి స్మృతిఇరానీ



**న్యూఢిల్లీ, జులై 26:** ఓ మతం నుంచి కమ్యూనిటీని గానీ, వ్యక్తిని గానీ బహిష్కరించే అధికారం దేశంలోని ఏ వక్ఫ్‌బోర్డు లేదని కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రి స్మృతిఇరానీ బుధవారం స్పష్టం చేశారు. అహ్మదీయ కమ్యూనిటీని ముస్లిమేతరులుగా అభివర్ణిస్తూ ఆంధ్రప్రదేశ్ వక్ఫ్‌బోర్డు ఓ తీర్మా నాన్ని ఆమోదించడంతో చెలరేగిన గొడవ నేపథ్యంలో కేంద్రమంత్రి స్మృతిఇరాని పై విధంగా అన్నారు. అయితే ఆంధ్రప్రదేశ్ వక్ఫ్‌బోర్డు వైఖరిని ప్రముఖ ముస్లిం సంస్థ జామాయిత్ ఉలేమా-ఇ-హింద్ మంగళవారం మద్దతు పలికింది. ఈ విషయమై కేంద్రమంత్రి స్మృతిఇరానీ మాట్లాడుతూ.. దేశంలోని అన్ని వక్ఫ్‌బోర్డులు పార్లమెంట్ చట్టం పరిధిలోకి వస్తాయన్నారు. అందుకు విరుద్ధంగా ఏ వక్ఫ్‌బోర్డు వ్యవహరించలేదని, పార్లమెంట్ గౌరవాన్ని, అది చేసిన చట్టాలను ఉల్లంఘించలేదని కేంద్రమంత్రి అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వులను ఫత్వాద్వారా మార్పులు చేసేందుకు ఏ వక్ఫ్‌బోర్డుకు అనుమతి లేదన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రధానకార్యదర్శి నుంచి తాము సమాధానం కోరుతున్నామని, వాస్తవాలేమిటో తమ ముందుంచాలని చీఫ్ సెక్రటరీని కోరుతున్నామని కేంద్రమంత్రి అన్నారు. అలాగే ఈ వివాదంపై అహ్మదీయ ముస్లిం సమాజం నుంచి మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు విజ్ఞప్తి అందిందని కేంద్రమంత్రి స్మృతిఇరానీ పార్లమెంట్ వెలుపల మీడియాతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ స్పందన కోసం తాము ఎదురు చూస్తున్నామని అన్నారు.

### దేశంలో కరోనా తాజా

# కేసులు-60

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జులై26:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 60 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,95,392కు చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,62,008 మంది కోలుకోగా 1469 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,915కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,70,090కి చేరగా,80,21,467 మంది వరకు కోలుకున్నారు.1,48,556 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 69,07,094కి చేరింది.అందులో 68,34,130మంది కోలుకున్నారు. 71,945 మంది మరణించారు.

# ఆస్ట్రేలియా తీరంలో డజన్ల కొద్దీ పైలట్ తిమింగలాల మృతి!



**ఆస్ట్రేలియా, జులై 26:** ఆస్ట్రేలియాలోని ఓ సముద్ర తీరానికి 100కుపైగా పైలట్ తిమింగలాలు కొట్టుకొచ్చాయి. వీటిల్లో సుమారు 50కిపైగా ప్రాణాలు కోల్పోయాయి. మిగిలిన వాటి ప్రాణాలు కాపాడేందుకు సహాయక బృందాలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. తూర్పు అల్బానికి దాదాపు 60 కిలోమీటర్ల దూరంలోకి చెయిన్స్ బీచ్‌లో ఈ ఘటన చోటు చేసుకొంది. మంగళవారం సాయంత్రం తీరానికి ఒక్కసారిగా డజన్ల కొద్దీ తిమింగలాలు కొట్టుకొచ్చాయి. చాలా వరకు తీరంలోని ఇసుకలో నిస్సహాయంగా చిక్కుకుపోయాయి. వీటిని రక్షించడానికి వైల్డ్‌లైఫ్ సహాయక బృందాలు రంగంలోకి దిగారు. బుధవారం ఉదయం నాటికే దాదాపు 36 పైలట్ తిమింగలాలు మృతి చెందాయి. ఆ తర్వాత వీటి సంఖ్య 51కి చేరింది. తాము మిగిలిన వాటిని రక్షించేందుకు యత్నిస్తున్నామని వైల్డ్‌లైఫ్ సర్వీస్ రీజనల్ మేనేజర్ పీటర్ హార్టీ వెల్లడించారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ ప్రైమరీ ఇండస్ట్రీస్, జీవ వైవిధ్య శాఖ, వన్య ప్రాణి సంరక్షణ శాఖ అధికారులు ఇక్కడ సహాయక చర్యలు చేపట్టారు. ప్రజలు ఈ తీరం వద్దకు రావద్దని అధికారులు అభ్యర్థించారు. ఈ పరిస్థితిపై వన్యప్రాణి విభాగం శాస్త్రవేత్త డాక్టర్ వానిస్సా పిరోట్టా మాట్లాడుతూ, 'ఒక్కసారి తిమింగలం ఇసుకలో చిక్కుకొంటే, దాని అంతిమ ఘడియలు మొదలైనట్లే' అని వ్యాఖ్యానించారు. ఈ బీచ్‌లో తిమింగలాల కళేబరాల నుంచి వచ్చే మాంసం వాసన షార్క్ చేపలను ఆకర్షిస్తుందని అధికారులు చెబుతున్నారు. దీంతో ఈ ప్రాంతం లో సముద్రం వద్దకు వెళ్లడం ప్రమాదకరమని హెచ్చరిస్తున్నారు. పైగా పశ్చిమ ఆస్ట్రేలియా తీరంలో షార్క్‌ల సంచారం చాలా ఎక్కువగా ఉం టుంది. పైలట్ వేల్స్, చాలా అరుదైన జీవులు, తిమింగలాలు రెండు మూడేళ్లకు ఒకసారి బిడ్డను కంటాయి. ఆ బిడ్డను పెంచడానికి తల్లి కొన్ని నెలల పాటు తిండీ తిప్పలూ లేకుండా ఉండిపో తుంది. అంతేకాకుండా ఆ బిడ్డ పెద్దదై తోడు వెతుక్కునే వరకూ కంటికి రెప్పలా కాపాడుకోవడానికి కొన్ని తిమింగలాలు మళ్లీ గర్భం దాల్చకుండా జాగ్రత్త పడతాయట. వీటి సంఖ్యతగ్గి పోవడానికి ఇది కూడా ఒక కారణం. పునరుత్పత్తి దశ దాటిన తర్వాత చాలా కాలం జీవించే ప్రాణులు మనిషి తర్వాత తిమింగలాలే. 40 యేళ్లకల్లా తిమింగలాలు పునరుత్పత్తి శక్తిని కోల్పోతాయి.

# విద్యుత్ సరఫరాపై బీహార్‌లో నిరసన, కాల్పుల్లో ఒకరి మృతి



**పాట్నా, జులై 26:** బీహార్‌లోని కటిహార్ జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. విద్యుత్ సరఫరాపై ఆందోళన చేస్తున్న వారిపై పోలీసులు కాల్పులు జరపడంతో ఒకరు అక్కడికక్కడే మృతి చెందారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన బార్సోలైలోని సబ్‌డివిజన్ ఆఫీసర్ కార్యాలయం సమీపంలో జరిగింది. నిరసనకారులకు, పోలీసులకు మధ్య ఘర్షణ ఏర్పడింది. తమ ప్రాంతంలో విద్యుత్ సరఫరాను మెరుగు పరచాలని డిమాండ్ చేస్తూ సబ్ డివిజనల్ కార్యాలయం సమీపంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పోలీసులకు, ఆందోళనకారులకు మధ్య వాగ్వాదం జరిగింది. ఇది ఉద్రిక్తతలకు దారి తీసింది. పోలీసులు లాఠీఛార్జ్ చేసే పరిస్థితి వచ్చింది. కొంతమంది రాళ్లదాడికి పాల్పడ్డారు. దీంతో పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపారు. అయితే ఈ ఘటనలో ఒక వ్యక్తి మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు. కాల్పుల్లో మరణించిన వ్యక్తిని 34 ఏళ్ల ఆలంగా గుర్తించారు. అతను బసల్ గ్రామానికి చెందినవాడు. స్థానిక మీడియా కథనాల ప్రకారం విద్యుత్ శాఖ తీరుకు వ్యతిరేకంగా ప్రజలు నిరసన తెలిపారు. ఈ ప్రదర్శన సందర్భంగా కొంతమంది విద్యుత్ శాఖ కార్యాలయంపై దాడి చేశారని తెలుస్తోంది. పోలీసులు రంగప్రవేశం చేసి అదుపు చేసే ప్రయత్నం చేశారు. గుంపును చెదరగొట్టేందుకు పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపారు.

# మూడువేల కార్లతో వెళుతున్న నౌకలో భారీ అగ్నిప్రమాదం!



**ఆమ్‌స్టర్‌డామ్, జులై 26:** నెదర్లాండ్‌కు చెందిన ఓ సరకు రవాణా నౌకలో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. దాదానె 3 వేల కార్లతో నార్త్ సీ వెళుతున్న ఈ నౌకలో ఒక్కసారిగా చెలరేగాయి. ప్రమాద తీవ్రత పెరగడంతో భయాందోళనకు గురైన సిబ్బంది తప్పించుకునేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో కొందరు సముద్రంలో దూకినట్లు సమాచారం. రంగంలోకి దిగిన రెస్క్యూ బృందాలు సిబ్బందిని బయటకు తీసుకువచ్చారు. అయితే ఈ ఘటనలో ఓ వ్యక్తి ప్రాణ్నాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు. నౌక పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని అందులోని కార్లు దగ్ధమయ్యే సూచనలు కనిపిస్తున్నాయని అన్నారు. జర్మనీలోని బ్రెమెన్ పోర్టు నుంచి ఈజిప్టులోని మరో పోర్టుకు ఫ్రైమాంటిల్ హైవేనౌక 2857 కార్లతో బయలుదేరింది. అందులో కొన్ని ఎలక్ట్రిక్ వాహనాలు కూడా ఉన్నాయి. సముద్రంలో ప్రయాణిస్తున్న నౌక అమేలాండ్ ద్వీపానికి 27 కిలోమీటర్ల సమీపంలో ఉండగా అందులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంటలు అదుపులోకి వచ్చే అవకాశం కనిపించకపోవడంతో అందులో ఉన్న సిబ్బంది కొందరు సముద్రంలోకి దూకినట్లు సమాచారం. సమాచారం తెలుసుకున్న డచ్ కోస్ట్ గార్డ్ వెంటనే హెలికాప్టర్లు, బోట్ల సాయంతో అక్కడకు చేరుకుని రెస్క్యూ ఆపరేషన్ చేపట్టింది. నౌకలో మొత్తం 23 మంది సిబ్బంది ఉండగా వారందరినీ రెస్క్యూ సిబ్బంది బయటకు తీసుకువచ్చారు. అందులో ఓ వ్యక్తి అప్పటికే ప్రాణాలు కోల్పోయినట్లు గుర్తించగా చాలా మందికి గాయాలయ్యాయి. మంటలు అదుపులోకి వచ్చే అవకాశం లేకపోవడంతో భారీ నౌక మునగకుండా ఉండేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

# మదనపల్లెలో కిలో టమాటా రూ.168

## మార్కెట్‌యార్డులో అత్యధిక ధర ఇదే, 30కిలోల టమాటా బాక్స్ రూ.5040



**మదనపల్లె, జులై 26 ప్రభాతవార్త :** టమోటా రైతులకు పండగే పండగ అంటూ ఎటు చూసినా చర్చించుకోవడం జరుగుతోంది. దేశ వ్యాప్తంగా టమోటా ధరలపైనే చర్చ జరుగుతోంది. అటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వినియోగదారులకు ఇబ్బందులు లేకుండా మార్కెట్‌యార్డులో టమోటాలు కొనుగోలు చేసి రైతు బజారుల్లో రూ.50లకే విక్రయిస్తున్నారు. బుధవారం మదనపల్లె టమోటా మార్కెట్‌యార్డులో కేజి టమోటా రూ.168లు అత్యధిక ధర పలికింది. మార్కెట్‌యార్డు ఏర్పడినప్పటి నుంచి టమోటాకు ఇంత ధర పలకడం ఇదేనంటూ అధికారులు చెబుతున్నారు. బయట ప్రాంతాల్లో టమోటాకు డిమాండ్ ఏర్పడడం వల్ల ధరలు ఊహించని విధంగా పెరిగాయంటూ వ్యాపారస్తులు చెబుతున్నారు. పదికిలోల టమోటా బాక్స్ మొదటిరకం రూ.1560నుంచి 1680ల వరకు ధర పలికింది. 30కేజీల బాక్స్ రూ.5040లు ధర పలకింది. 361 మెట్రిక్ టన్నులు మార్కెట్‌కు వచ్చాయి. దిగుబడి తగ్గడం, ఇతర రాష్ట్రాల్లో టమోటాకు డిమాండ్ ఏర్పడడంతో గత 26 రోజులుగా ధరలు ఘననీయంగా పెరిగాయి. సామాన్య ప్రజానీకానికి టమోటా అందుబాటులో లేని విధంగా ధరలు పెరిగాయి. హోల్‌సేల్ ధరలు మార్కెట్‌లో కిలో రూ.168లు ఉంటే బయట ప్రాంతాల్లో కిలో రూ.200ల వరకు ధరలు పలుకుతున్నాయి. టమోటాలను కొనుగోలు చేయాలంటేనే వినియోగదారులు బొబెలెత్తుతున్నారు. టమోటాకు బంగారు ధరలు పలుకుతుండడంతో సాగు చేసిన టమోటా రైతులు ఆనందోత్సవాల్లో ఉంటున్నారు. మార్కెట్‌యార్డులో కూడా ఎలాంటి జాక్‌పాట్, కమీషన్ లేకుండా ఛైర్‌పర్సన్ తట్టి శారదమ్మ, డైరెక్టర్ శ్రీనివాసులురెడ్డి సెక్రటరీ అభిలాష్‌లు మార్కెట్‌యార్డులో ఫిర్యాద్ బాక్సులు ఏర్పాటు చేశారు. రైతులకు అన్ని విధాల సౌకర్యాలు సైతం కల్పిస్తున్నారు. ఈ ధరలు ఇంకా ఎన్నాళ్ళు ఉంటాయంటూ పలువురు చర్చించుకోవడం జరుగుతోంది. రాష్ట్రంలోనే టమోటా వ్యాపార లావాదేవీలకు మార్కెట్‌యార్డు పేరు పొందింది. ఏది ఏమైనా టమోటా ధరలు ఆకాశానంటుతుండడంతో టమోటాను బంగారు వస్తువులా చూసుకొంటున్నారు.

# మొబైల్ చూస్తూ జారిపడ్డ ఫిజీ ప్రధాని: తలకు తీవ్ర గాయం



**సువ , జులై 26:** ఫిజీ ప్రధానమంత్రి సితివేణి రబుకా ప్రమాదానికి గురయ్యారు. మొబైల్ ఫోన్ చూస్తూ కిందపడిపోవడంతో ఆయన తలకు దెబ్బతగిలింది. దీంతో ప్రధాని చైనా అధికారిక పర్యటనను అనూహ్యంగా రద్దు చేయాల్సి వచ్చిందని ఫిజిలోని చైనా రాయబార కార్యాలయం ప్రకటించింది. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో కలిసి గెంగ్డూలో జరిగే ప్రపంచ విశ్వవిద్యాలయ క్రీడల ప్రారంభోత్సవానికి ఫిజీ ప్రధాని హాజరుకావాల్సి ఉండగా ఈ ఘటన జరిగినట్లు పేర్కొన్నారు. ఈ పర్యటన రెండు దేశాల మధ్య ఒక ముఖ్యమైన దౌత్య కార్యక్రమంగా నిలవనుంది. అయితే తలకు గాయం కావడంతో చైనా పర్యటన రద్దు అయిందని స్వయంగా ప్రధా ని వెల్లడించారు. ఫోన్‌ని చూస్తూ మెట్లు దిగుతుండగా జారిపడ్డానని, దాంతో తలకు గాయమైందని తెలిపారు. ఈ సంఘటన కారణంగా పర్యటనకు రావడం లేదని చైనాకు తెలియజేసినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వానికి చెందిన కొత్త బిల్డింగ్ ప్రవేశ ద్వారం వద్ద మొబైల్ చూస్తూ పొరపాటున మెట్లపై జారి కిందపడిపోయాను. ఈ ప్రమాదంతో తలకు గాయమైంది. ఇప్పుడే ఆసుపత్రి నుంచి తిరిగి వచ్చాను అని పేర్కొన్నారు.

కాగా గాయం నుంచి కోలుకున్న తర్వాత అధికారిక పర్యటన కోసం భవిష్యత్తులో చైనా నుంచి ఆహ్వానాలు అందుతాయని రబుకా ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పర్యటన రద్దు ఫిజీ, చైనా మధ్య దౌత్య సంబంధాలపై ప్రభావం చూపదని భావిస్తున్నట్లు వెల్లడించారు.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త


## భారీ వర్షాలు, గోదావరి వరద నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి : ట్రాన్స్కో ఎస్ఈ సాల్మన్ రాజు

### -విద్యుత్ అంతరాయ సమస్యలకు టోల్ ఫ్రీ 1912, కంట్రోల్ రూమ్ 9440902926 నెంబర్లు ఏర్పాటు

**ప్రభాతవార్త-ఏలూరు :** ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలు, గోదావరి వరద నేపథ్యంలో విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ శాఖ పర్యవేక్షక ఇంజనీర్ పి.సాల్మన్ రాజు ఆదేశించారు. ఎటువంటి విపత్తు పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు అధికారులు, సిబ్బంది సిద్ధంగా ఉండాలన్నారు. జిల్లా కలెక్టర్, తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ, చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఆదేశాల మేరకు పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు గాను ఏలూరులోని ఆర్.ఆర్. పేట ప్రాంతంలో గల విద్యుత్ భవన్లో ఉన్న జిల్లా విద్యుత్ శాఖ కార్యాలయంలో 9440902926 నెంబర్ తో మరియు జంగారెడ్డిగూడెం డివిజన్ ఆఫీసుల్లో 9491030713 నెంబర్ తో 24 గంటల పాటు 3 షిఫ్టులలో పనిచేసే విధంగా కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వర్షాల కారణంగా తెగిపడిన విద్యుత్ వైర్లనుగాని, విద్యుత్ స్తంభాలనుగాని ప్రజలు తాక వద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. వర్షాలు, వరదల కారణముగా ఏదైనా విద్యుత్ అంతరాయం లేదా సమస్య తలెత్తినచో టోల్ ఫ్రీ నంబరు 1912 కు గాని కంట్రోల్ రూమ్ నెంబర్ 9440902926 నకు ఫోన్ చేసి ఫిర్యాదు చేస్తే సమస్య వెంటనే పరిష్కరించడం జరుగుతుందని ఎస్ఈ సాల్మన్ రాజు స్పష్టం చేశారు.

## జిల్లాలో నదులు, చెరువులు పటిష్టతపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించండి : కలెక్టర్

ప్రభాతవార్త-ఏలూరు : జిల్లాలో అధిక వర్షాల కారణంగా జిల్లాలోని చెరువులు, నదులు, కాలువలు, ఏటిగట్ల పటిష్టతపై అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో వరద పరిస్థితిని ఎదుర్కొనేందుకు సంసిద్ధత, ఓటర్ల జాబితా సవరణ తదితర అంశాలపై బుధవారం సాయంత్రం తాసిల్దార్లు,




ఎంపిడిఓలతో కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశపు హాలు నుండి జిల్లా అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా జిల్లాలో ఎటువంటి నష్టం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా వరద ఉధృతి కారణంగా కాలువలు, వాగులు, చెరువులు గట్లు తెగి ఎటువంటి నష్టం వాటిల్లకుండా చూడాలన్నారు.

# ఆకు రెడీ.... చేలోనే వడి

## - వాయుగుండంతో భారీగా వర్షం
## - ఏలూరు జిల్లాలో అత్యధికం
## - పరివాహక వర్షాలతో పొంగిన గోదారి

ప్రభాతవార్త నరసాపురం : ఏలూరు పశ్చిమ జిల్లాల్లో వర్షం నిండుగా పడింది. ఏలూరు జిల్లాలో ముఖ్యంగా నూజివీడు డివిజన్లో పలు ప్రాంతాల్లో 10 సెంటీమీటర్లు పైగా వర్షపాతం నమోదయింది. బుధవారం ఉదయానికి డెల్టాలో ఐదు సెంటీమీటర్ల వర్షపాతం ప్రతి మండలంలోనూ కురువగా ఎగువ ప్రాంతాల్లో మాత్రం 8 నుండి 12 సెంటీమీటర్ల వరకు వర్షపాతం నమోదయింది. దీంతో వాగులు, వంకలు మురుగు కాలువలు పొంది ప్రవహిస్తున్నాయి .గోదావరి పరివాహక ప్రాంతాల్లో వర్షాలు జోరు అవడంతో వరద పోటు మీద ఉన్న గోదారి మరింతగా పెరిగింది. రాబోయేది అమావాస్య కావడంతో సముద్రం బిగబెట్టి వరద గోదారి తిరిగే అవకాశం ఉందని మత్స్యకారులు భావిస్తున్నారు. 10 లక్షల క్యూసెక్కుల వరకు వచ్చిన వరద 24 గంటల నుండి తగ్గుముఖం పట్టింది. దీంతో మొదటి ప్రమాద హెచ్చరిక వచ్చినట్లే వచ్చి వెనక్కి వెళ్ళింది. అయితే గోదావరి ప్రాంతంలో వర్షాలు జోరవడం తో ఎగువ నుండి వచ్చే వరద నీరు ఈ ప్రాంతపు వర్షపు నీరు తోడై పెరవలి నుండి గోదావరి నీటిమట్టం పెరుగుతోంది. బంగాళాఖాతంలో వాయుగుండం హెచ్చరిక ఉండడంతో పరిస్థితి ఏ మేరకు వెళు తుందోనని అధికారులు భావిస్తున్నారు. ఇప్పటికే వాతావరణ శాఖ మత్స్యకారులను సముద్ర ప్రాంతంలో పర్యటించరాదని వేటకు వెళ్లరాదని హెచ్చరించింది. వర్షం కారణంగా వరి చేలల్లో నీరు నిలిచిపోయింది. ఆకుమడి సిద్ధంగా ఉన్న వర్షం తగ్గకపోవడంతో వరి నాట్లు వేయడానికి ఇబ్బంది ఏర్పడింది లోతు ప్రాంతంలోని చేలు నీటితో నుండి కెరటాలు వేస్తున్నాయి గోదావరి తగ్గి మురుగు కాలువల్లో నీటిమట్టం తగ్గి అప్పుడు చే లల్లో నీరు తగ్గితే తప్ప నాట్లు వేసే పరిస్థితి ఉండదు. ఇప్పటికే ఆలస్యమైందని రైతులు లబోదిబోమంటున్నారు .రానున్న రెండు మూడు రోజుల్లో భారీ వర్షాలు వాయుగుండం హెచ్చరిక ఉండడంతో పరిస్థితి ఎలా ఉంటుందోనని ఆందోళన చెందుతున్నారు. కాగా రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద్ రాజు బుధవారం ముంపు ప్రాంతాల్లో పర్యటించారు. పొన్నపల్లి ఏటిగట్టును పరిశీలించారు .మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ బర్రె జయరాజు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.







## ముంచిత్తైన వర్షం



పాలకొల్లు ప్రభాతవార్త : డెల్టా అంతట వర్షం జోరుగా పడింది .పాలకొల్లు కోడూరు ఎలమంచిలి ఆచంట మండలాల్లో వర్షం భారీగా పడింది .పాలకొల్లు గత రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాలతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రోడ్లు అధ్వానంగా మారాయి రూరల్ మండలంలో గ్రామాలకు వెళ్లడానికి రహదారులు బురదగా మారడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నరసాపురం నరసాపురం రూరల్ ప్రాంతాల్లో వర్షం బుధవారం ఈదురుగాలితో కూడి జోరుగా కురిసింది .దీంతో పలు ప్రాంతాల్లో నీరు నిలిచిపోయింది .సరిపల్లి దర్భరేవు కాజ మొగల్తూరు గొంతేరు కుక్కలే రు మురుగు కాలువలు పొంగి ప్రవహిస్తున్నాయి.

## పొంగిపొర్లుతున్న వాగులు

### - తమ్మిలేరుకు ఇన్ఫ్లో 500 క్యూసెక్కులు





చాట్రాయి, జులై 26, ప్రభాతవార్త : గత రెండు రోజుల నుండి ఎడతెరుపు లేకుండా కురుస్తున్న వానలకు వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. నిన్నటి వరకు తెలుగు పాటలు తో ఉండగా మంగళవారం రాత్రి నుండి భారీ వర్షం కురుస్తుండటంతో చెరువులకు నీళ్లు రావడం మొదలైంది. తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లాలో వర్షం అత్యధికంగా పడుతుండటంతో బేతుపల్లి చెరువుకు అలుగుపడి వరద రావడం మొదలైంది. మండలంలోని చిన్నంపేట దగ్గర వరద అధికంగా వస్తోంది. అయితే తమ్మిలేరుకు 500 క్యూసెక్కులు వరద వస్తోందని అధికారులు తెలియజేస్తున్నారు. దీనివల్ల పెద్ద ప్రమాదం ఏమీ లేదని తమ్మిలేరుకు ఇప్పుడిప్పుడే నీరు చెరుకుంటోందని రాబోయే రెండు మూడు రోజుల్లో తమ్మిలేరుకు పుష్కలంగా నీరు వచ్చే అవకాశాలు ఉన్నట్టు అధికారులు తెలియజేస్తున్నారు. ఇది ఇలా ఉండగా చాట్రాయి నుండి జనార్ధనవరం వెళ్లే రోడ్డులో ఉప్పు వాగు పొంగి వరద వస్తుంది. అయితే రాకపోకలకు పెద్దగా ప్రమాదం లేకపోయినప్పటికీ అప్రమత్తంగా ఉండాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా చిత్తపూరు, పోలవరం పలు గ్రామాల్లో కూడా వాగులు వస్తున్నట్లు రైతులు తెలియజేస్తున్నారు. ఏది ఏమైనా వాన సంతృప్తినిస్తోందని ఇదే విధంగా మరో రెండు రోజులు వర్షం కురిస్తే చెరువుల్లోకి సమృద్ధిగా నీరు వచ్చే అవకాశాలు ఉన్నట్టు రైతులు తెలియజేస్తున్నారు.


## నీట మునిగిన నారుమడులను పరిశీలించిన జిల్లా అధికారి

అత్తిలి - ప్రభాత వార్త :అత్తిలి మండలం మంచిలి, కంచుమర్రు గ్రామాల్లోని నారుమడులు జిల్లా వ్యవసాయాధికారి జెడ్ వెంకటేశ్వరరావు పరిశీలించారు. రెండు రోజులుగా కురుస్తున్న అధిక వర్షాలకు నారుమడులు , నాట్లు వేసిన పొలాల పరిస్థితి పై సంబందిత గ్రామ వ్యవసాయ సహాయకులను అడిగి తెలుసుకున్నారు.రైతులు నీరు నిలవవుండా ఉండెలా చర్యలు తీసుకోవాలని సూచించారు, పంట పరిస్థితిపై ఎప్పటికప్పుడు నివేదికలు పంపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమములో వ్యవసాయాధికారి టి .కె ..రాజేష్, కంచుమర్రు వి ఏ ఏ కృష్ణ, మంచిలి వి ఏ ఏ చంద్రిక, ఈడూరు వి ఏ ఏ రాము పాల్గొన్నారు.



## రహదారులపై స్తంభించిన మురుగు నీరు

కైకలూరు జులై 26 (ప్రభాతవార్త) :పేరుకే మేజర్ పంచాయతి అభివృద్ధిలో మాత్రం శూన్యం . నియోజకవర్గ కేంద్రమైన కైకలూరులో వర్షం వస్తే చాలు వర్షపు నీరు,డ్రైనేజి నీరు రోడ్లపైకి వచ్చి దర్శనమిస్తున్నాయి.ఏ వీధి చూసినా అవీధిలో వున్న సిమెంట్ రహదారి పైకి వర్షంతో నీట మునగడం తో ప్రజలు అవస్థలు పడుతున్నారు.గ్రామీణ ప్రాంతాల్లో అధికారులు పర్యవేక్ష్యణ లోపంతో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది. కేంద్ర ప్రభుత్వం పంచాయతీలకు ఇస్తున్న కోట్ల రూపాయల నిధులు రాష్ట్ర ప్రభుత్వం పక్కదారి పట్టించడం తో అధికారుల పర్యవేక్షణ,నాయకుల పర్యవేక్షణ లేకపోవడం గ్రామాల్లో అభివృద్ధి పనులు నోచుకొకపోవడం అభివృద్ధి కుంటుపడుతోంది. ప్రధానంగా కైకలూరు పట్టణంలోని రైల్వే గేటు వద్ద, వైఎస్సార్ కాలని,ప్రధాన రహదారి,సీతయ్య హొటల్ రోడ్లు వర్షపు నీరుతొ డ్రైనేజి లు పొంగి పోర్లుతున్నాయి.దింతో డ్రైనేజీ నీరు రోడ్డుపైకి చేరి కంపు కొడుతోంది. రోడ్డుపై నుంచి డ్రైనేజీ నీరు వల్ల ప్రజలు రోజులతరబడి నీరు నిలుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామంలో ప్రధాన రోడ్డుపై నిలిచిఉన్న మురుగు నీటిని తొలగించేలా శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.



## ముంపు ప్రాంతాల్లో వ్యాధులు పెరగకుండా చర్యలు

### పొన్నపల్లి ఏటిగట్టు పరిసర ప్రాంతాలను పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు.

నరసాపురం: ప్రభాతవార్త : అధిక వర్షాలు కారణంగా నీట మునిగిన నరసాపురం పట్టణం గోదావరి నది పరీవాహక ప్రాంతాలు, పొన్నపల్లి ఏటిగట్టు పరిసర ప్రాంతాలలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షపు నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు మోటార్ల సహాయంతో బయటకు మళ్ళించాలన్నారు. స్థానికంగా నివాసం ఉంటున్న ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, క్షేత్రస్థాయి పర్యవేక్షణ ఉండాలన్నారు. అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలను అప్రమత్తం చేసి, ప్రతీ వార్డులో పూర్తిస్థాయిలో శానిటేషన్ జరిగే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అవసరమనుకుంటే మెడికల్ క్యాంపులను కూడా ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ జయరాజు, మున్సిపల్ కమిషనర్ కె వెంకటేశ్వరరావు, రెడ్డప్ప దవేజి, మల్లాడి బుజ్జి, శేఖర్, జన్ కుమార్, ప్రజాప్రతినిధులు, నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## గోదావరికి వరద అప్రమత్తంగా వుండాలి :కలెక్టర్ ప్రశాంతి

భీమవరం జులై 26 ప్రభాతవార్త : భారీ వర్షాలు, గోదావరి వరద నేపథ్యంలో అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి అధికార్లను ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టరేటు వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి జిల్లాలోని మండల, ప్రత్యేక అధికారులతో మండలాలు వారీగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ భారీ వర్షాలు, గోదావరి వరద పరిస్థితులను అడిగి తెలుసుకుని అధికారులను మరింత అప్రమత్తం చేశారు. లంక గ్రామాల్లో నివశిస్తున్న గర్భిణీ స్త్రీలకు ఎవరికైనా డెలివరీ తేది దగ్గర పడితే స్థానిక ప్రభుత్వాసుపత్రిలో జాయిన్ చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని జిల్లా కలెక్టరు ఆదేశించారు. మత్స్యకారులను వేటకు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని, ఎవరైనా వేటకు వెళ్ళి ఉంటే వారిని వెనక్కి రావాల్సిందిగా సమాచారం అందించాలన్నారు. ఎవ్వరీని వేటకు వెళ్ళనీయకుండా గోదావరి నది పరివాహక ప్రాంతాలలో పోలీస్ బందోబస్తు పహారా చేయాలన్నారు. పడవలు, వలలు భద్రపరిచే విధంగా చర్యలుతో పాటు, మత్స్య కారుల మత్స్య సంపదను మార్కెట్ కు తరలించి అమ్మకం అయ్యేలా చూడాలని మత్స్య శాఖ అధికారులను జిల్లా కలెక్టరు ఆదేశించారు. గోదావరి ఏటిగట్లును నిరంతరం పర్యవేక్షించాలని, బలహీనంగా ఉన్నట్లయితే యుద్ధ ప్రాదిపదికన రక్షణ చర్యలు చేపట్టాలన్నారు.



ఇసుక బస్తాలు సిద్దం చేసుకుని పాయింట్లు వారీగా నిల్వలు పెట్టుకోవాలని, ఇసుక కొరత తదితర ఇబ్బందులు ఉన్నచో వెనువెంటనే తెలియ జేయాలన్నారు. ఎటువంటి విపత్తుల పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. జిల్లా అధికారు లందరూ గత అనుభవాలు జోడించి పరిస్థితిని ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టి, తగు నివేదికలు సమర్పించాలని ఆమె ఆదేశించారు. వర్షాల కారణంగా కాలువలు, గుంటలు దాటవద్దని ప్రజలకు ఆమె విజ్ఞప్తిచేశారు. అదే విధంగా శిధిలావస్థలో ఉన్న ప్రవేటు, ప్రభుత్వ భవనాలు గుర్తించి సురక్షిత ప్రాంతాల్లో తరలించే చర్యలు తీసుకోవాలన్నారు. మన బడి నాడు-నేడు పాఠశాలలో సెప్టిక్ ట్యాంకులు, గుంతలు, గోయ్యిలు ఉన్న చోట్ల ప్రమాదాలు జరగకుండా రెడ్ రిబ్బన్లు, హెచ్చరిక బోర్డులు పెట్టాలని ఆమె సూచించారు. గోదావరి పరివాహక ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలు మూలంగా గోదావరి వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో నదీపరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండడంతోపాటు, పశువులు, గొర్రెలు, మేకలను మేతకు తీసుకువెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. ఇప్పటికే వరద ముంపు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలలో అన్ని రకాలు మందులతోపాటు, పాము కాటు విరుగుడు మందును ఉంచి నిరంతరాయంగా పనిచేయాలన్నారు. ముంపు ప్రాంతాల ప్రజలకు అవసరమైన త్రాగునీరు అందించేందుకు మంచినీళ్ల ప్యాకెట్లను అందుబాటులో ఉంచడంతోపాటు పలుచోట్ల హ్యాండ్ బోర్లు కూడా వెయ్యాలని, జనరేటర్లు సిద్ధం చేసుకోవాలని ఆమె సూచించారు. విద్యుత్, రక్షిత మంచినీటి సరఫరాకు అంత రాయం కలగకుండా, అంటు వ్యాధులు ప్రబలకుండా గట్టి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు శ్రీమతి పి.ప్రశాంతి ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నరసాపురం సబ్ కార్యాలయం ఛాంబరు నుండి జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి, సబ్ కలెక్టరు యం.సూర్య తేజ, భీమవరం జిల్లా కలెక్టరేటు వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా పరిషత్ సీఈవో కెవియస్ఆర్ రవి కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దేశం కోసం ప్రజల కోసం ప్రాణాలర్పించిన చరిత్ర కమ్యూనిస్టులది...

### జిల్లా కార్యదర్శి భీమ రావు వెల్లడి



ఉండి, జూలై 26 ప్రభాత వార్త: దేశం కోసం ప్రజలు కోసం ప్రాణత్యాగాలు చేసిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీదని సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు అన్నారు. గురువారం ఉండి మండలం పాందువ్వ గ్రామంలో పలువురు సీపీఐ సభ్యత్వం తీసుకున్నారు. నూతనంగా పార్టీలో చేరిన వారిని సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు పార్టీ కండువా కప్పి సీపీఐ లోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా పాందువ్వ లోని నూతనంగా సీపీఐ సభ్యత్వం పొందిన బద్దా రమేష్ ఇంటివద్ద పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి భీమారావు మాట్లాడుతూ దేశ స్వాంతంత్ర్యోద్యమ పోరాటాంలో ఎంతోమంది కమ్యూనిస్టులు వీరోచితంగా పోరాడి ప్రాణలర్పించారన్నారు.స్వాతంత్ర్యానంతరం దేశంలో పేదరికం, సామాజిక అసమానతలు, తొలగించాలని కనీసావసరాలు నెరవేర్చాలని కోరుతూ పెద్ద ఎత్తున సీపీఐ ఉద్యమించిందన్నారు.భూమి కోసం, భుక్తి కోసం,బానిసత్వ విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగన్నర వేల మంది కమ్యూనిస్టులు ప్రాణాలర్పించారన్నారు.పశ్చిమ గోదావరి జిల్లాలో సైతం ప్రజల కోసం ప్రాణాలను సైతం తృణప్రాయంగా పోలీసు తుపాకీ గుళ్ళకు ,ఉరికంబాలకు అర్పించిన ఘన చరిత్ర కమ్యూనిస్టులకు మాత్రమే వుందన్నారు. కమ్యూనిస్టు పార్టీ పోరాటఫలితంగానే భుసంస్కరణల చట్టం అమలులోకి వచ్చిందన్నారు.ఈచట్టం ద్వార లక్షలాది ఎకరాల భూమి పేదలకు పంపిణీ జరిగిందన్నారు. ప్రజా సమస్యలు పరిష్కారమే ధ్యేయంగా కమ్యూనిస్టు పార్టీలు పనిచేస్తాయన్నారు. రామకృష్ణ, బద్దా ఝాన్సీ, బద్దా రాంబాబు, బద్దా రమేష్, బద్దా శ్యామల,కటిక రాముడు, ఇ.భాగ్యవతి, పుచ్చకాయల శాంతరత్నం,పుచ్చకాయల నానీ సీపీఐ సభ్యత్వం తీసుకున్నారు. వీరికి సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు,సీపీఐ ఉండి మండల కార్యదర్శి కలిశెట్టి వెంకట్రావు, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం.సీతారాం ప్రసాద్, పార్టీ జిల్లా సమితి సభ్యులు గంజి రాజు, సనపల శ్రీనివాస్, కోన గొల్లయ్య, తమ్మరాని శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అధికార యంత్రాంగమంతా అప్రమత్తంగా ఉండాలి

### - పోలవరం ఎమ్మెల్యే బాలరాజు



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : వాయుగుండంగా మారిన అల్పపీడనం ప్రభావంతో విస్తారంగా కురుస్తున్న భారీ వర్షాలపై పోలవరం నియోజకవర్గ పరిస్థితులు, తీసుకోవలసిన చర్యలపై బుధవారం ఎమ్మెల్యే బాలరాజు దుద్దుకూరులోని తన క్యాంపు కార్యాలయంలో నుంచి వివిధ శాఖల అధికారులతో ఫోన్‌లో సమీక్షించారు. రెవెన్యూ, పోలీస్,విపత్తుల శాఖ, వ్యవసాయ, ఉద్యాన, పంచాయతీ రాజ్, ఇరిగేషన్, ఆర్ అండ్ బీ, ఆర్‌డబ్ల్యుఎస్ తదితర శాఖల అధికారులతో ఆయన మాట్లాడారు. కొండ వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో రహదారులపై, కల్వర్టుల వద్ద పికెట్‌లు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి, ప్రవాహ వేగం అధికంగా ఉన్న సమయంలో ప్రయాణాలను నిలిపివేయాలని సూచించారు. రహదారులపై వృక్షాలు, చెట్లు పడిపోతే ఆర్ అండ్ బీ, రెవెన్యూ, పోలీస్ శాఖ వారి సమన్వయంతో వాటిని తొలగించే ఏర్పాట్లను చేయాలన్నారు. లోతట్టు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని తెలిపారు. గోదావరి నది ఉధృతంగా ఉండటంతో వరద పెరిగే సూచనలు ఉంందని, అందుకనుగుణంగా యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అందుబాటులో ఉంటూ వారికి తగు సహకారం అందించాలని కోరారు. విష జ్వరాలు, వైరల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉండటంతో గ్రామాల్లో ఎక్కడా నీరు నిల్వ లేకుండా డ్రెయిన్లలో పూడిక తీయించాలని, తాగునీరు క్లోరినేషన్ చేయాలని, గ్రామాల్లో శానిటేషన్, బ్లీచింగ్ చల్లాలని, దోమల వ్యాప్తి చెందకుండా మలాథియన్ స్ప్రేయింగ్ చేయాలని కోరారు. అన్ని ఆసుపత్రుల్లో వైద్యులు అందుబాటులో ఉంటూ తగు చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, వరద ప్రభావిత ప్రాంతాల్లో గర్భిణీలు, బాలింతలు, వృద్ధులకు వైద్య సహాయ అవసరం ఉన్న వారిని సురక్షిత ప్రాంతాలకు తీసుకురావాలని, అన్ని మందులు అందుబాటులో ఉంచాలని కోరారరు. సమీక్షలో భాగంగా కొవ్వాడ కాల్వకు పట్టిసీమ వద్ద గండిపడి పొలాల్లో నీరు ప్రవహిస్తుందని తెలుసుకుని హుటాహుటీన పోలవరం తహసీల్దార్‌ను, కొవ్వాడ ప్రాజెక్టు ఈఈ, అధికారులను అప్రమత్తం చేసి, గండికి అడ్డుకట్ట వేయించారు. వైసీపీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధ/లు అధికారులతో సమన్వయం చేసుకుని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఎమ్మెల్యే బాలరాజు కోరారు.

## 18 ఏళ్లు పైబడిన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలి



నిడమర్రు, జులై 25, ప్రభాతవార్త : మండలంలో 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులు ఓటరుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని టీడీపీ మండల అధ్యక్షుడు ముత్యాల స్వామి అన్నారు. మండల కేంద్రమైన నిడమర్రులో నాలుగు బూత్ లెవల్ అధికారులను కలిసి వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల రైతు అధ్యక్షుడు సత్తినీడి నాని, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు సంబంగి రంగారావు, నాయకులు అంబళ్ల భాస్కరరావు, అంబళ్ల నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

## బుట్టాయగూడెం రహదారిని వెంటనే నిర్మాణం చేయాలి



జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : పెద్ద పెద్ద గోతులమయమైన జంగారెడ్డిగూడెం - బుట్టాయగూడెం రహదారిని వెంటనే నిర్మాణం చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కమిటి సభ్యులు కేవీ.రమణ డిమాండ్ చేశారు. జంగారెడ్డిగూడెం నుంచి బుట్టాయగూడెం, దొరమామిడి వెళ్ళే రహదారి పెద్ద పెద్ద గోతులతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, తక్షణం నిర్మాణం చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం జంగారెడ్డిగూడెం - బుట్టాయగూడెం రహదారిలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ పెద్ద పెద్ద గోతులతో నిత్యం పలువురు ప్రమాదాల బారినపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించడం లేదని విచారం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా చింతలపూడి, పోలవరం ఎమ్మెల్యేలు ఉన్నమట్ల ఎలీజా, తెల్లం బాలరాజు ఈ రోడ్డు తక్షణం నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ముప్పిడి అబ్బులు, గంపల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటు నమోదు చేసుకోవడం ప్రతిపౌరుడి నైతిక బాధ్యత



భీమవరం జులై 26 ప్రభాతవార్త :యువతపైనే దేశం ఆధారపడి ఉందని, యువత తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకుని సరైన నాయకత్వాన్ని ఎన్నుకున్నప్పుడే ఆ దేశ ప్రగతి ముందుకు సాగుతుందని డిఎన్నార్ కళాశాల ఉపాధ్యక్షులు గోకరాజు పాండు రంగరాజు అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక, రెవెన్యూ శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓటు నమోదు ఓటు హక్కు వినియోగం ప్రచార భేరి కార్యక్రమాన్ని డిఎన్నార్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించారు. పాండు రంగరాజు మాట్లాడుతూ విద్యావంతులే ఓటు హక్కు వినియోగంలో నిర్లక్షం వహిస్తున్నారని అన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎం అంజన్ కుమార్ మాట్లాడుతూ ఓటు ఫామ్ విద్యార్థులకు అందించి ఓటర్ చైతన్యం ఒక ప్రస్థానంగా భావించాలని, రాజ్యాంగ పరంగా సంక్రమించే ఓటును ముందుగా నమోదు చేసుకోవడం ప్రతి పౌరుడి నైతిక బాధ్యత అని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఓటు నమోదు ప్రతిజ్ఞ నిర్వహించి ఇంజనీరింగ్ విద్యార్థులు తణుకు, భీమవరం, తూర్పు గోదావరి జిల్లాకు చెందిన 4 గురు విద్యార్థులకు ఓటు నమోదు చేయించామని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వర్మ, లైబ్రేరియన్ కె శిరీష, ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ వి ప్రవీణ్, ప్రసన్న విద్యార్థులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు

### దగ్గుపాటి పురందేశ్వరి కి వినతిపత్రం



లింగపాలెం ప్రభాతవార్త జూలై 26.: .లింగపాలెం మండల భారతీయ జనతా పార్టీ నిర్వహిస్తున్న రాజమండ్రి జోనల్ సమావేశానికి వస్తున్న ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ రథసారథి శ్రీమతి దగ్గుపాటి పురుందేశ్వరికి కలపరుటోల్గేట్ దగ్గర స్వాగతం పలకటంజరిగినది అనంతరం ఏలూరు జిల్లా లింగపాలెం మండలం ధర్మాజీగూడెం గ్రామంలో ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ ను ఆక్రమించడం జరిగినది ఆర్ అండ్ బి రోడ్ని కొంతమంది ఆక్రమించి నారు అద్దెకు కూడా ఇస్తున్నారు దీనిపై భారతీయ జనతా పార్టీ రాష్ట్ర రథసారథి దగ్గుబాటి పురందేశ్వరికి వినతిపత్రం అందజేయడం జరిగినది దీనిపై తక్షణమే అధికారులతో మాట్లాడతామని హామీ ఇచ్చినారు ఈ కార్యక్రమంలో లింగపాలెం మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కుర్ర వెంకటసుబ్రహ్మణ్యేశ్వర వరప్రసాద్ ఏలూరుజిల్లా అధ్యక్షులు కె , సుధాకర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## 18 ఏళ్లు పైబడిన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలి



నిడమర్రు, జులై 25, ప్రభాతవార్త : మండలంలో 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులు ఓటరుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలని టీడీపీ మండల అధ్యక్షుడు ముత్యాల స్వామి అన్నారు. మండల కేంద్రమైన నిడమర్రులో నాలుగు బూత్ లెవల్ అధికారులను కలిసి వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల రైతు అధ్యక్షుడు సత్తినీడి నాని, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు సంబంగి రంగారావు, నాయకులు అంబళ్ల భాస్కరరావు, అంబళ్ల నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక కర్షక కష్టక సదస్సును జయప్రదం చేయాలి



లింగపాలెం (చింతలపూడి) ప్రభాతవార్త జూలై 26: ఈనెల 30వ తేదీన కార్మిక కర్షక రాష్ట్ర సదస్సు జయప్రదం చేయాలని కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి దొంత కృష్ణ సోమనాథ్ కమిషన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలని డిమాండ్ చేశారు తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న సాగు సహాయం లాగా ఆంధ్రలో కూడా అదే విధంగా పెట్టుబడి సహాయం ఇవ్వాలనే డిమాండ్ చేశారు ఈనెల 30వ తారీఖున జరిగే రాష్ట్ర సదస్సు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ పోస్టర్ విడుదల్లో రైతు సంఘం నాయకులు ఎస్కే జానీ తాడిగడప మనకేలరావు రావెళ్ళ రాజా సిపిఐ మండల కార్యదర్శి కంచర్ల గురవయ్య తదితరులు పాల్గొన్నారు

## జగనన్న సురక్ష పేద ప్రజలకు రక్ష..



లింగపాలెం ప్రభాతవార్త జూలై 26...జగనన్న సురక్ష పేద ప్రజలకు రక్ష అని చింతలపూడి మార్కెట్ యార్డ్ చైర్మన్ జగ్గవరపు జానకి రెడ్డి అన్నారు లింగపాలెం మండలం టి సి హెచ్ ఆర్ పాలెం గ్రామ సచివాలయంలో ఆశీర్వాదం ఆధ్వర్యంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ఈమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఆమె మాట్లాడుతూ ధ్యేయంగా జగన్మోహన్ రెడ్డి పాటుపడుతున్నారని అన్నారు దేశంలోనే ఎక్కడా లేనివిధంగా దేశంలోని ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్నారని అన్నారు ఈ సందర్భంగా వివిధ ద్రవ పత్రాలను అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు అనంతరం కొబ్బరి మొక్కలు నాటారు జడ్పిటిసి వి హరినాథరాజు జగనన్న సూక్ష్మ మండల ప్రత్యేక అధికారి గంగాధర్ రావు మాజీ ఏఎంసీ చైర్మన్ మందలపు లింగపాలెం వైసిపి మండల పార్టీ అధ్యక్షులు కొఠారి మోహన్ సాయిబాబు ఆంధ్రప్రదేశ్ లీడ్ కాప్ డైరెక్టర్ సొంగా సందీప్ మండల పరిషత్ ఉపాధ్యక్షులు మట్టా సురేష్ మండల మండల సచివాలయాల కన్వీనర్ అన్నపనేని శాంతారావు స్థానిక సర్పంచ్ పింగుల శోభారాణి ఎంపీటీసీ పొదిల మరియమ్మ నాయకులు ఇనుగంటి రాజేష్ బాబు రావి కొండయ్య ఉపా సర్పంచ్ బెతిన మధు నరసింహారావు సాయిబాబు వేమన రెడ్డి రామ్మోహన్ కొలు శాఖల అధికారులు సచివాలయం ఉద్యోగులు వాలంటీర్లు ప్రజలు పాల్గొన్నారు

## ఘనంగా కార్గిల్ విజయోత్సవ దినోత్సవం



భీమవరం జులై 26 ప్రభాతవార్త : ఘనంగా కార్గిల్ విజయోత్సవ దినోత్సవాన్ని స్థానిక రైల్వే జంక్షన్ కళ్యాణ మండపంలో జాతీయ జెండాలు, ప్లకార్డ్స్ తో రైల్వే ఉపాధి శిక్షణ లబ్దిదారులతో జిల్లా సర్వోదయ మండలి అధ్వర్యంలో నిర్వహించారు. రైల్వే ఏడీఎన్ ఏ రామాంజనేయులు మాట్లాడుతూ కార్గిల్ విజయం భారతదేశ చరిత్రలో సువర్ణ అధ్యాయమని అన్నారు. పి హేమంత్ (శ్రీకాకుళం) మాట్లాడుతూ భారతదేశ సైన్యం పాకిస్తాన్ సైన్యంపై విజయం సాధించిన దానికి గుర్తుగా ఈ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని అన్నారు. లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ నందమూరి రాజేష్, నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ దాదాపు 60 రోజులపాటూ జరిగిన యుద్ధంలో ఇరుదేశాల సైనికులు చాలామంది చనిపోయారని, 527 మంది భారత సైనికులు అమరులయ్యారని, భారత భూభాగంలోకి ప్రవేశించిన పాకిస్తాన్ సైన్యాన్ని తిప్పికొట్టి, భారతదేశ భూభాగాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవడం ద్వారా భారత్ విజయం సాధించిందన్నారు. అనంతరం అమర వీరులకు జోహార్లు తెలుపుతూ నివాళులర్పించారు.

## జగన్నాదపురంలో జగనన్న సురక్ష

### రాష్ట్ర ప్రభుత్వ చీప్ విప్ ముదునూరి



మొగల్తూరు జూలై 26 ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాని రాష్ట్ర ప్రభుత్వ చిప్ విప్ నరసాపురం శాసనసభ్యుడు ముదునూరి ప్రసాద్ రాజు మొగల్తూరు మండలం జగన్నాధపురం గ్రామంలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష సర్టిఫికేట్ ను మంగళవారం ఎమ్మెల్యే ముదునూరి ప్రసాద్ రాజు గ్రామ సర్పంచ్ తో కలసి ప్రజలకు అందించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రభుత్వం లో ఎక్కడైనా అవినీతి జరిగిందా చెప్పలన్నారు ఒక్క రూపాయి ఎవరైనా అడిగారా అని అన్నారు సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్య క్రమం ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జామున పెన్షన్ ఇంటికి వచ్చి ఇస్తున్న ప్రభుత్వాన్ని చూస్తున్నాం వైద్యానికి,చదువుకి,పేదవాడి మంచి భవిష్యత్ కి జగన్ అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు అన్నారు ప్రజలకు ఒక్క రూపాయి ఖర్చులేకుండా ప్రజలకు అవసరమైన 11 రకాల సర్టి ఫికెట్స్ అందిస్తున్నాంఅన్నారు ఈరోజు 1050 మందికి సర్టిఫికెట్ లను జగన్నాధపురం సచివాలయం పరిధిలో అందిస్తున్నాము.. ప్రభుత్వాన్ని ప్రజలకు చేరువ చేసే విధంగా సీఎం జగన్మోహన్ రెడ్డి సచివాలయ వ్యవస్థను తీసుకురావడం జరిగిందన్నారు రాష్ట్రానికి ఒక సంరక్షకుడు,సురక్షకుడు జగన్ అని అన్నారు ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి విజయలక్ష్మి, మండల తహశీల్దార్ జి అనిత కుమారి ఎంపిడివో యు బాబ్జి రాజు వివిధ శాఖల అధికారులు గ్రామ సర్పంచ్ లు వైఎస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## పథకాల సరే! అభివృద్ధి ఏది?

### సురక్ష లో నిలదీసిన మహిళలు




జీలుగుమిల్లి, జులై-26, ప్రభాతవార్త: మండల కేంద్రం మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమం చివరి రోజు అధికారులను ప్రజాప్రతినిధులను మహిళలు పలు సమస్యలపై నిలదీశారు. జగనన్న సురక్ష కార్యక్రమం ప్రాధాన్యత, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజా ప్రతినిధులు ఒక్కొక్కటిగా వివరిస్తున్న క్రమంలో తమకు పథకాలు బాగానే అందుతున్నాయని, ఒక్కసారిగా జీలుగుమిల్లి గ్రామంలో వీధి రోడ్లు ఎలా ఉన్నాయో! చూడండి? అభివృద్ధి ఏది అంటూ మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మరో ప్రక్క తమకు ఇళ్లు మంజూరు కాలేదు, అమ్మవడి ఇంత వరకు జమా కాలేదని మరో మహిళా, మరో మహిళ వీధిలైట్లు లేవని ఒకరి తరువాత ఒకరు సమస్యల పై ప్రశ్నించారు. దీంతో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అన్ని పథకాలు ఇస్తున్నారా? లేదా? అంటూ ప్రశ్నిస్తూ రోడ్లు, డ్రైనేజీలు, ఇళ్లు అన్ని మంజూరు అయిపోయాయి అంటూ..శాంతింప జేశారు. రోడ్లు, డ్రైనేజీలు, ఇళ్లు మంజూరు చేస్తేనే జగన్ ను గెలిపిస్తామని ఆ మహిళలు ఖరఖండిగా చెప్పారు. ఇది ఇలా ఉంటే స్థానిక భరత్ సింగ్ నగర్ కాలనీలో విద్యుత్ సమస్య పరిషకరించాలని కాలనీ వాసి ప్రసాద్ సభ దృష్టికి తీసుకు రాగ ఈ సమస్యను పరిష్కరిస్తాం అని ప్రజా ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పోచమ్మ, జడ్పిటీసి మల్లం వసంతరావు, వైకాపా నాయకులు బోదా శ్రీనివాస రెడ్డి, సందా ప్రసాద్, చిట్టిబొమ్మ శ్రీనివాస రావు, వనమా రామకృష్ణ, పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అవి ప్రోటీన్ల బియ్యం...!

**నిడమర్రు, జులై 26, ప్రభాతవార్త :** ఇంటింటికి రేషన్ వాహనాల ద్వారా ప్రభుత్వం పోర్టిఫైడ్ బియ్యం సరఫరా చేస్తుందని, రేషన్ బియ్యంలో ప్రభుత్వం ప్రోటీన్ల బియ్యం కలుపుతుందని, అవేమీ ప్లాస్టిక్ బియ్యం కావని నిడమర్రు తహసీల్దార్ బి.సాయిరాజ్ స్పష్టం చేశారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇటీవల కాలంలో రేషన్ బియ్యం కడిగినప్పుడు నీటిలో తేలియాడటంతో ప్లాస్టిక్ బియ్యం వస్తున్నాయంటూ ప్రచారం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని కిలో బియ్యానికి ఫోలిక్ యాసిడ్ 75 మిల్లీ గ్రాములు నుంచి 125 మిల్లీ గ్రాములు వరకు, విటమిన్ బి-12 కోసం క్యానోకోబాల్మైన్ లేదా హైడ్రాక్సికోబాల్మైన్‌ను కలుపుతున్నారని తెలిపారు. వీటికి అదనంగా జింక్, విటమిన్-1, థయామిన్, రైబోఫ్లావిన్, నియాసిన్, విటమిన్ పోషకాలను కలుపుతారన్నారు. బియ్యం కడిగిన సందర్భంలో నీటిపై తేలడం జరుగుతుందన్నారు. ఫోర్టిఫైడ్ రైస్ విషయంలో ప్రజలు ఏ విధమైన అపోహాలు పడవద్దని హితవు పలికారు.

## పిల్లకాలువలను తలపిస్తున్న రహదారులు




**నిడమర్రు, జులై 26, ప్రభాతవార్త :** నిడమర్రు గ్రామంలోని ప్రధాన రహదారులు పిల్ల కాలువలను తలపిస్తున్నాయి. గతంలో ఏర్పడిన గోతుల్లోకి ఇటీవల కురిసిన వర్షాలకు నీరు చేరింది. దీంతో చెరువుల మాదిరిగా దర్శనమిస్తున్నాయి. అయితే, ఈ గోతులు వాహనదారులను భయాందోళనకు గురి చేస్తున్నాయి. రాత్రి సమయంలో ఈ రహదారిపై ప్రయాణాన్ని ఊహించుకుంటేనే ప్రజలు భీతిల్లిపోతున్నారు. స్థానిక పెట్రోలు బంకు వద్ద ఇదే మాదిరిగా గోతులు ఉంటే వాటిని పూడ్చివేశారు. ఈ గోతులను ఎవరు పూడ్చారో సంబంధిత శాఖకు తెలియని పరిస్థితి నెలకొంది. ఇలానే కొనసాగితే ఈ గోతుల్లో పడి వాహనదారులు గాయాల పాలయ్యే అవకాశం ఉందని, వెంటనే అధికారులు ఈ గోతులను పూడ్చించాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - ఎస్సై జయబాబు.



**కామవరపుకోట, జులై 26, ప్రభాతవార్త : గత వారం రోజులుగా కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షాలను దృష్టిలో పెట్టుకుని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తడికలపూడి ఎస్సై జయ బాబు అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఎగువ ప్రాంతాల నుండి వరద నీరు ప్రవహించడంతో పొలాలకు వెళ్లే రైతులు జాగ్రత్త వహించాలన్నారు.వరద ప్రభావం ఉన్న ప్రాంతాలకు, చెరువులు, కరెంటు స్తంభాలు వద్దకు చిన్నపిల్లలను వెళ్ళనీకుండా చూసుకోవాలన్నారు. అదేవిధంగా మండలంలోని పలు చోట్ల వాగులు పొంగి పొర్లుతున్నాయని వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. వరద నీరు ప్రవహించే మార్గాలలో స్కూలు పిల్లలను తీసుకువెళ్లే పాఠశాల బస్సుల డ్రైవర్లు అప్రమత్తంగా ఉండి విద్యార్థులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలన్నారు.**

### అధిక వర్షాల వల్ల జాగ్రత్త ఉండాలిబీ సీఐ ఎంవీఎస్ మల్లేశ్వరరావు



లింగపాలెం(చింతలపూడి) ప్రభాతవార్త జులై 26 :జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి సూచనల మేరకుఅధిక వర్షాల వల్ల ప్రజలు జాగ్రత్త ఉండాలని చింతలపూడి సీఐ మల్లేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వర్షాలకు తడిసిన విద్యుత్ స్థంబాలు ముట్టుకోరాదని, విద్యుత్ లైన్ కు తగులుతున్న చెట్లను ముట్టుకోరాదన్నారు. కరెంటుకు సంబంధించిన వస్తువులు తడి చేతులతో ముట్టుకోరాదని, గాలి, దుమారం, వర్షం వచ్చినపుడు చెట్ల కింద నిలువ రాదని , తెగిన విద్యుత్ వైర్లను ముట్టుకోరాదని, సర్వీస్ వైర్ ఏమైన డ్యామేజ్ అయినచో సంబంధించిన అధికారి దృష్టికి తీసుకెల్లాలన్నారు. పెద్ద పెద్ద గుంతల్లో వెళ్లరాదని,చెరువుల వద్దకు వెళ్లకూడదు అని ప్రజలకు సూచించారు.

## త్రీ వీలర్ వాహనాలు లబ్ధిదారులకు అందజేసిన ప్రతాప్.



ఆగిరిపల్లి జూలై 26 ప్రభాతవార్త : ఆగిరిపల్లి మండలం చొప్పర మెట్లకి చెందిన లబ్ధిదారులకు నూజివీడు శాసనసభ్యులు మేకావెంకటప్రతా ప అప్పారావు బుధవారం నూజివీడు కార్యాలయంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి అర్హత కలిగిన లబ్ధిదారులకు త్రీ వీలర్ మోటర్ స్కూటీ లు అందజేయడం జరుగుతుందన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్ని రంగాల వారిని అన్ని విధాల ఆదుకుంటున్నారని రాష్ట్రాన్ని అభివృద్ధి మార్గంలోపయనింప చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గొల్ల అనూష, వైఎస్ఆర్సిపి నాయకులు పల్లగాని వెంకట కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పదిలక్షల రూపాయలు విరాళం అందజేత



**కామవరపుకోట, జూలై 26, ప్రభాతవార్త: చిన భద్రాద్రిగా పేరుగాంచిన మండలంలోని తూర్పు ఎడవెల్లి గ్రామంలో గల ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దత్తత దేవాలయం అయిన శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి ఆలయానికి కోటగిరి విద్యాధరరావు సతీమణి కోటగిరి విజయ కుమారి 10 లక్షల రూపాయలు విరాళాన్ని అందజేశారు. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో బుధవారం ద్వారకాతిరుమల దేవస్థానం ఏ ఈ ఓ నటరాజుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ అళహరి చేషాచార్యులు తదితరులు పాల్గొన్నారు.**

# వరద ప్రభావిత ప్రాంతాల్లో సబ్ కలెక్టర్ పర్యటన



నరసాపురం రూరల్ (ప్రభాతవార్త) : బుధవారం వరద ప్రభావిత ప్రాంతాలను నరసాపురం సబ్ కలెక్టర్ ఎం. సూర్య తేజ, నరసాపురం డి.ఎస్.పి మనోహరాచారి సంయుక్తంగా పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. అనంతరం నరసాపురం ఎన్ని కాలనీ వాసులతో సబ్ కలెక్టర్ ఎం సూర్య తేజ, నరసాపురం డి.ఎస్.పి మాట్లాడిన సందర్భంలో అక్కడ 8 మంది స్కూలు డ్రాప్ అవుట్లు ఉన్నట్లుగా గుర్తించి వారికి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంలో మేడ ఏసుతన్నం 9వ తరగతి చదువుతున్న అబ్బాయిని నరసాపురం అరుంధతి పేట లోని కస్తూరిబా హైస్కూల్ కి సబ్ కలెక్టర్ స్వయంగా తీసుకువెళ్లి తిరిగి జాయిన్ చేయడం జరిగింది. అనంతరం టెన్త్ క్లాస్ పాస్ అయి కాలేజీలో చేరని కుమారి గంధం సౌజన్య అను అమ్మాయి తో మాట్లాడి ఆ అమ్మాయికి ఇంటర్మీడియట్ చదవడం ఆసక్తి ఉన్నదని గమనించి వై ఎన్ కాలేజ్ యాజమాన్యంతో మాట్లాడి ఇంటర్మీడియట్ గ్రూపులో ఉచిత అడ్మిషన్ ఇప్పించి ఉన్నారు. ఈ సందర్భంలో నరసాపురం తహసిల్దార్ ఫాజిల్ ఉన్నారు.

# సచివాలయ వ్యవస్థ గ్రామస్తులకు వరం

## నూజివీడు ఎమ్మెల్యే మేక ప్రతాప్



బూరుగుగూడెం(చాట్రాయి)జులై 26, (ప్రభాత వార్త) : భారతదేశంలోనే ఎక్కడా లేనివిధంగా సచివాల వ్యవస్థకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టి పేద ప్రజలకు ఎంతగానో మేలు చేశారని నూజివీడు శాసనసభ్యులు మేకా ప్రతాప్ అప్పారావు అన్నారు. బుధవారం మండలంలోనిరెడ్డిగూడెం, బూరుగుగూడెం గ్రామాల్లో సచివాలయాల భవనాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు పాలన మరింత సులభతరం కావాలని ఉద్దేశంతోనే సచివాలయ వ్యవస్థను రూపకల్పన చేశారని చెప్పారు. గతంలో ఈ ప్రమస్తానికి కావాలన్నా మండల కార్యాలయం చుట్టూ తిరగాల్సి వచ్చేదని నేడు దానికి భిన్నంగా ప్రజల వద్దకే పాలన వచ్చిందని చెప్పారు. గ్రామాల్లో ప్రతి పని సచివాలయాల ద్వారా పూర్తి అవుతుందని మండల కేంద్రానికి వెళ్లే పరిస్థితి లేకుండా చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికే దక్కిందని చెప్పారు. అంతేకాకుండా ప్రతి గ్రామంలో రైతు భరోసా కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు వ్యవసాయం అవసరాలను తీర్చుకునేందుకు మరియు ఆరోగ్య కేంద్రాల ద్వారా వైద్య సేవలు అందిస్తున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్య వైద్యం వ్యవసాయం వీటిపై ప్రత్యేక దృష్టి పెట్టారని అంతేకాకుండా పలు సంక్షేమ పథకాలను అమలు చేసి ఎన్నో కుటుంబాలకు అండగా ఉన్నారని చెప్పారు. ముఖ్యమంత్రి చేస్తున్నాం అభివృద్ధిని సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని విధులు మరోసారి ఆయనని ముఖ్యమంత్రి చేయాల్సిన బాధ్యత ఉందని చెప్పారు. పార్టీలతో నిమిత్తం లేకుండా పథకాలు అమలు చేస్తున్న ఘనత ఈ ప్రభుత్వానికి ఉందని ఇది ప్రజలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ మాట్లాడుతూ ప్రతి కుటుంబాలకు మేలు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కిందని చెప్పారు. మేలు జరగని కుటుంబం ఎవరైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లంకా నిర్మల, మాజీ ఎంపీపీ దేశి రెడ్డి హైమావతి, పోలవరం సహకార సంఘ అధ్యక్షులు చెలికాని సత్య ధర్మారావు,తాసిల్దార్ విశ్వనాధరావు, ఎండిఓ దుర్గాప్రసాద్, వ్యవసాయ అధికారి శివకుమార్, డిప్యూటీ తాసిల్దార్ నాగార్జున, కారంగుల శ్రీనివాసరావు (వాసు) మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఘంట్టశాల సుబ్బారెడ్డి, పర్వతాపురం సర్పంచి మిద్దె శివాజీ, మిద్దె బాలకృష్ణ, పర్సా చెన్నారావు తదితరులు పాల్గొన్నారు.

# 316 వ రోజు కు చేరిన అన్న కాంటీన్



అత్తిలి – ప్రభాత వార్త :తణుకు మాజీ శాసనసభ్యులు రాధాకృష్ణ ఆధ్వర్యంలో అత్తిలి టిడిపి కార్యాలయం వద్ద నడుస్తున్న అన్నా క్యాంటీన్ 316 వ రోజుకు చేరుకుంది. అత్తిలి పట్టణానికి చెందిన షేక్ నజరుద్దీన్ భాషా,మెహరున్నిసా బేగం దంపతులు అన్న క్యాంటీన్ నందు పేదలకు అన్నదానం చేశారు ఈ కార్యక్రమంలో షేక్ మస్తాన్, షేక్ చెందురుద్దీన్, షేక్ మీరాబి, షేక్ సురాజుద్దీన్, షేక్ మీరాబి, షేక్ సిద్దిక్ అక్బర్, షేక్ నాగూరు షేక్ అబ్దుల్ రజాక్, అత్తిలి మండల టిడిపి అధ్యక్షుడు ఆనాల ఆదినారాయణ రావు మాజీ ఏఎంసీ చైర్మన్ పోలిశెట్టి చంటి,మాజీ ఎంపిపి కేతా సత్యనారాయణ, మండల కార్యదర్శి ఆల్తి సత్యనారాయణ, పట్టణ టిడిపి అధ్యక్షుడు పూతినీడి శ్రీనివాసు, నియోజకవర్గ తెలుగు యువత కార్యదర్శి కొరిపల్లి హరి, అత్తిలి మండల బీసీ సెల్ అధ్యక్షుడు వరి శ్రీను, అత్తిలి మండల టిడిపి నాయకులు బోడపాటి సూర్యచంద్రరావు, పోలిశెట్టి రంగారావు,కాసగాని హనుమంతరావు, కాసా వీరభద్రుడు, బోడపాటి నరేంద్ర ,దాసరి నాగరాజు, మన్యం దానయ్య ,బడేటి సత్రామూర్తి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో క్షేత్రస్థాయిలో బిజెపి బలోపేతానికి కృషి చేయండి : పురందరేశ్వరి



ప్రభాతవార్త–ఏలూరు : ఏలూరు జిల్లాలో బిజెపి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త శక్తివంచ లేకుండా కృషి చేయాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు దగ్గుబాటి పురందేశ్వరి సూచించారు. అదేవిధంగా ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చేయాలని పురందరేశ్వరి అన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరికి జిల్లాలోని పెదపాడు మండల పరిధిలో గల కలపర్రు చెక్ పోస్ట్ వద్ద బిజెపి ఏలూరు పార్లమెంట్ కన్వీనర్ గారపాటి సీతారామాంజనేయ చౌదరి ఘన స్వాగతం పలికారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలుగా బాధ్యతలు తీసుకున్న తర్వాత తొలిసారి ఏలూరు మీదుగా విజయవాడ నుంచి రాజమండ్రి బిజెపి గోదావరి జోనల్ సమావేశంలో పాల్గొనేందుకు బుధవారం వెళ్తున్న దగ్గుబాటి పురందేశ్వరికి ఏలూరు జిల్లా బిజెపి నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వాగతం పలకడంతో పాటు గజమాలతో పురందేశ్వరిని సత్కరించారు. అనంతరం కలపర్రు నుండి బిజెపి నాయకులు రాజమండ్రి సమావేశానికి పెద్ద సంఖ్యలో కార్లతో ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో నూజివీడు మాజీ ఎమ్మెల్యే చిన్నం రామకోటయ్య, జిల్లా అధ్యక్షులు సుధాకర్ కృష్ణ, జిల్లా కార్యదర్శి కృష్ణ ప్రసాద్, సత్యనారాయణ తదితర బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తల్లుల గోప్యతకై జనసాంద్రత ప్రదేశాల్లో బ్రెస్ట్ ఫీడింగ్, చైల్డ్ కేర్ గదుల ఏర్పాటు చేయండి : కలెక్టర్ వెంకటేష్



**ప్రభాతవార్త–ఏలూరు :** సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు తల్లుల గోప్యతను కాపాడేందుకు జనసాంద్రత గల పబ్లిక్ ప్రదేశాల్లో తల్లులు పిల్లలకు పాలు ఇచ్చేందుకు (బ్రెస్ట్ ఫీడింగ్) మరియు చైల్డ్ కేర్ గదుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఆదేశించారు. ఈ విషయంపై సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించిన జిల్లా స్థాయి కమిటీ సమావేశానికి కలెక్టర్ వెంకటేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల భద్రత విషయంలో ఎక్కువగా జనసాంద్రత గల బస్టాండ్, రైల్వే స్టేషన్లు, ప్రభుత్వ ఆసుపత్రులు, ఏరియా హాస్పిటల్స్, సిహెచ్సి, పిహెచ్సి, కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయం, తదితర ప్రాంతాల్లో బ్రెస్ట్ ఫీడింగ్ గదులు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఇందులో భాగంగా తొలిగా జిల్లా కలెక్టరేట్, జిల్లా ఎస్పీ కార్యాలయాల్లో ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఇందుకు సంబంధించి అన్ని శాఖలు 15 రోజుల్లో కార్యాచరణ ప్రణాళిక సమర్పించాలన్నారు. అదే విధంగా జిల్లా పరిషత్, ఐసిడిఎస్, డిపివో, డిఆర్డిఏ, డ్వామా తదితర కార్యాలయాలతో పాటు మహిళలు ఎక్కువగా పనిచేసే పరిశ్రమల్లో, షాపింగ్ మాల్స్, విద్యా సంస్థలు, పబ్లిక్ పార్క్లు, వంటి ప్రదేశాల్లో వీటిని ఏర్పాటు చేయాలన్నారు. సమాజంలో ఈ గదుల ఆవశ్యకతపై పోస్టర్ల ద్వారా అవగాహన పెంపొందించాలన్నారు. ఈ ఫీడింగ్ గదులు పాలిచ్చే తల్లులకు గోప్యత మరియు సౌకర్యాన్ని అందిస్తాయన్నారు. ఇటువంటి సౌకర్యం కల్పించడం ద్వారా తల్లి బిడ్డకు పాలివ్వడాన్ని ప్రోత్సహిస్తూ, ఇది తల్లీ బిడ్డా ఇద్దరికి అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగిస్తుందన్నారు. అదే విధంగా మహిళలు వినియోగించే మూత్రశాలల్లో ఇన్సినరేటర్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎవిఎస్ఎస్ మూర్తి,ఇంఛార్జి డియంహెచ్ఓ డా. నాగేశ్వరరావు, జియండిఐసి ఏసుదాసు, డిసిపిఓ సూర్యచక్రవేణి, పోలీసు, పరిశ్రమలు, ఆర్టిసి, నగరపాలక సంస్థ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అర్హత ప్రామాణికంగా పాలన సాగిస్తున్న ఘనత జగన్ కె దక్కుతుంది : జడ్పీ చైర్మన్



**ప్రభాతవార్త–ఏలూరు :** అర్హతే ప్రామాణికంగా పరిపాలన అందిస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ అన్నారు. పెదపాడు మండలం గుడిపాడులో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నుండి అందించే అన్ని రకాల పథకాలలో మహిళలకే పెద్ద పీట వేసిన ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం అలానే ప్రజల అభ్యున్నతకి విద్య ప్రాముఖ్యతను గుర్తించి ప్రతి పేద విద్యార్ది ఎటువంటి ఆటంకం లేకుండా చదువుకోవాలనే ఆకాంక్షతో జగనన్న అమ్మఒడి, జగనన్న విద్యా దీవెన, వసతిదీవేన, నాడు–నేడు వంటి పథకాలతో రాష్ట్ర చరిత్రలో ఏ ప్రభుత్వం చేపట్టని విధంగా విద్యా రంగానికి జగనన్న ప్రోత్సాహం అందిస్తున్నారని అలానే కుల, మత, వర్గ బేధం లేకుండా అర్హతే ప్రామాణికంగా పరిపాలన అందిస్తు అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడం జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమానికి దెందులూరు మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ అప్పన్న ప్రసాద్, ఎంపీపీ బత్తుల రత్నకుమారి, రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు ఆళ్ల సతీష్ చౌదరి, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు ఘంటా ప్రసాదరావు, రాష్ట్ర వడ్డీ కార్పొరేషన్ డైరెక్టర్ ఘంటసాల ప్రభాకర్ లతో కలిసి అర్హులైన వారికి పలు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ విజయకుమార్ రాజు, ఎంపీడీవో నిర్మల జ్యోతి, పలువురు మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# జోగి రమేష్ నోరు అదుపులో పెట్టుకోవాలి

కైకలూరు జులై 26 (ప్రభాతవార్త): రెండుసార్లు రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసిన నారా చంద్రబాబునాయుడు ను వ్యక్తిగతంగా విమర్శించడం సరికాదని మంత్రి జోగి రమేష్ నోరు అదుపులో పెట్టుకోవాలని కైకలూరు తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు పోలవరపు లక్ష్మీరాణి మండిపడ్డారు. ఇటీవల మంత్రి జోగి రమేష్ చేసిన వ్యాఖ్యలపై స్పందించిన లక్ష్మీ రాణి బుధవారం మీడియాతో మాట్లాడుతూ ప్రతిపక్ష నేతలను విమర్శించి పదవులు పొందటం జోగి రమేష్ కి అలవాటుగా మారిందని వ్యాఖ్యానించారు. చంద్రబాబు ఇంటి మీద కెళ్ళినందుకు నీకు మంత్రి పదవి వచ్చిందని మళ్లీ ఆయనపై వ్యక్తిగత విమర్శలు చేసి ఈ ఎన్నికల్లో సీటు పొందాలనుకుంటున్నారని జోగి రమేష్ పై నిప్పులు కురిపించారు. వచ్చే ఎన్నికల్లో ఎక్కడి నుంచి పోటీ చేస్తావో తెలియని నీకు చంద్రబాబును లోకేష్ ను విమర్శించే స్థాయి లేదన్నారు. రాష్ట్ర అభివృద్ధి మర్చిపోయి ప్రతిపక్షాలపై విరుచుకుపడటం పనిగా వైసిపి నేతలు ఉన్నారని విమర్శించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అవినీతి ఊబిలో కూరుకుపోయిందని వ్యాఖ్యానించారు. మహిళలకు రక్షణ లేదు, పేదవారికి సంక్షేమ పథకాలు అంతకంటే లేవు, రహదారులు అధ్వానంగా తయారయ్యాయని మండిపడ్డారు. ఆంధ్ర రాష్ట్రాన్ని రాజధాని లేని రాష్ట్రంగా చేసిన ఘనత మీ ప్రభుత్వానికే దక్కుతుందని వ్యాఖ్యానించారు. చంద్రబాబుపై వ్యక్తిగత విమర్శలు చేస్తే సహించేది లేదని లక్ష్మి రాణి హెచ్చరించారు.

# ప్రజా సంఘాల నిరసన



.అత్తిలి – ప్రభాత వార్త : మణిపూర్ లో బలహీన వర్గాలపై దాడులు నిరోధించాలని కోరుతూ కెవిపిఎస్ , ఏ యూ పిఎఫ్ తదితర సంఘాల ఆధ్వర్యంలో అత్తిలి తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు .కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దాడులను నిరోధించాలని సంఘం నాయకులు చిన్నం చిన నాగేశ్వరరావు, పొన్నమిల్లి సంపత్ రావు కోరారు. రాజ్యాంగాన్ని పరిరక్షించాలని కోరారు.

## ఏజెన్సీ ప్రాంతంలో పాఠశాలలో కళాశాలకు గురు, శుక్రవారాల్లో సెలవు ప్రకటించిన కలెక్టర్

ప్రభాతవార్త–ఏలూరు, : ఏలూరు జిల్లాలో కురుస్తున్న అధిక వర్షాల కారణంగా కుక్కునూరు, వేలేరుపాడు, పోలవరం, బుట్టాయిగూడెం మండలాల్లోని పాఠశాలలు, ఇంటర్మీడియట్ కళాశాలలకు గురు, శుక్రవారాలలో సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ తెలిపారు. జిల్లాలో కురుస్తున్న వర్షాలతో గోదావరి నదికి వరద ఉధృతి పెరుగుతున్న కారణంగా వరద ప్రభావం ఎక్కువగా ఉండే కుక్కునూరు, వేలేరుపాడు, పోలవరం, బుట్టాయిగూడెం మండలాల్లోని పాఠశాలలు, ఇంటర్మీడియట్ కళాశాలలకు గురు, శుక్రవారాలలో సెలవు ప్రకటిస్తున్నామన్నారు. శనివారం, ఆదివారం రెండు రోజులలో కూడా సెలవు రోజులు కావడంతో ప్రభుత్వ హాస్టల్స్ లోని విద్యార్థినీ విద్యార్థులను వారి స్వంత ఇళ్లకు పంపవద్దని, అత్యవసర పరిస్థితులలో వెళ్లే వారిని మాత్రం అనుమతిస్తూ విద్యార్థులను విడివిడిగా పంపకుండా, బృందాలుగా పంపించాలని, ఒకొక్క బృందానికి సదరు పాఠశాల ఉపాధ్యాయులకు బాధ్యత అప్పగించి, విద్యార్థులను ఇంటివద్ద క్షేమంగా చేర్చేలా చర్యలు తీసుకోవాలని సాంఘిక సంక్షేమ శాఖ, ట్రైబల్ వెల్ఫేర్ అధికారులను కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశించారు.

## కాళీపట్నం భూములను పేదలకు శాశ్వత భూహక్కు కల్పించాలని సిపిఎం డిమాండ్



మొగల్తూరు జూలై 26 ప్రభాతవార్త : కాళీపట్నం భూములను శాశ్వత సాగుచేసుకుంటున్న స్థానికపేదల, దళితులకు,బిసిలకు భూహక్కు కల్పించి పెద్దల సాగులో ఉన్న భూములను సెంటు భూమి లేని స్థానిక పేదలకు భూమి పంచి వారికి భూమి పట్టాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని సిపిఎం పార్టీ నా యకులు బుధవారం డిమాండ్ చేశారు స్థానిక మొగల్తూరు సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి జి బలరాం పాల్గొని మాట్లాడుతూ కాళీపట్నం జమీందారీ భూములు ఐదువేల ఎకరాలకు పైగా ఉన్నవని ఆ భూముల కొరకు దశాబ్దాల తరబడి గత ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలు ఆ భూములు పేదలకు పెంచాలని పోరాటాలు చేశారు అన్నారు ప్రభుత్వాలు మారిన అధికారులు మారిన ఎప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని అన్నారు తక్షణమే ఆ భూములను సర్వే చేసి అలాగే ఆ గ్రామంలో ఉన్న పేద కుటుంబాలను సర్వే చేసి వారికి కూడా శాశ్వతం జగనన్న భుహక్కు పట్టాలు పంపించాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కావురు పెద్దిరాజు మొగల్తూరు మండల కమిటీ సభ్యులు ఎడ్ల చిట్టిబాబు కొత్తపల్లి నాగరాజు వీర పాండురంగారావు మువ్వల రాజారావు కొత్త విజయ్ కుమార్ తదితరులుపాల్గొన్నారు

# మైనర్ బాలిక మిస్సింగ్ - పట్టించుకోని పోలీసులు

కైకలూరు జులై 26 (ప్రభాతవార్త) మండలంలోని పల్లెవాడ గ్రామానికి చెందిన వాసుపల్లి సప్న( 14) 9వ తరగతి చదివి ఇంట్లోనే ఉంటుందని, గత 15 రోజుల నుంచి మా అమ్మాయి కనపడలేదంటూ ఈనెల 9వ తేదీ కైకలూరు రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సై గాయత్రీ కి తండ్రి యోహాను ఫిర్యాదు చేశారు . అనుమానం ఉన్న పక్కింటి అబ్బాయి ఏసు, మా అమ్మాయికి మాయ మాటలు చెప్పి కిడ్నాప్ చేసి ఉంటాడని పోలీసులకు వివరించినట్లు తండ్రి తెలుపుతున్నాడు.ఎంత చెప్పినా ఇంతవరకు తన ఫిర్యాదు పట్టించుకున్న దాఖలాలు లేవ్వని,ఎన్నిసార్లు అడిగినా,ఎస్సై సమాధానం చెప్పలేదని, రోజులు గడుస్తున్నా తన కుమార్తె కనకబడపోవటంతో స్వప్న తండ్రి ఆందోళన చెందుతున్నాడు.ఒక బాలిక కనబడలేదని తండ్రి ఫిర్యాదు చేస్తే ఇంతవరకు పట్టించుకోని పోలీసుల పై తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.దీనిపై ప్రస్తుత రూరల్ ఎస్ఐ జ్యోతి బాస్ ను వివరణ కోరగా గతంలో పిర్యాదు ఇచ్చిన మాట వాస్తవమేనని అప్పుడు వున్న ఎస్ఐ గాయిత్రి అదే రోజు కేసు నమోదు చేశారని ప్రస్తుతం తాను దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

# దుప్పట్లు పంపిణీ



అత్తిలి –ప్రభాత వార్త : అత్తిలి తెలుగు దేశం పార్టీ కార్యాలయం వద్ద పోలిశెట్టి అప్పారావు , వెంకట సత్యవతి జ్ఞాపకార్థం పోలిశెట్టి చంటి , బాబ్జి , రంగారావు గోపి , మండల తెలుగు యువత అధ్యక్షుడు పోలిశెట్టి చందు అద్వర్యం.లో పేదలకు దుప్పట్లు పంపిణి చేసారు . టీడీపీ అధ్యక్షుడు అనాల ఆదినారాయణ , కార్యదర్శి ఆల్తి సత్యనారాయణ , దాసం బాబ్జి , బోడపాటి సూర్య చంద్రరావు , వర్రి శ్రీనివాస్ , కొరిపల్లి ప్రసాద్ , దాసరి నాగరాజు ,కొరిపల్లి హరి తదితరులు పాల్గొన్నారు .

# స్వచ్ఛ సర్వేక్షన్ లో అద్భుత ఫలితాలు దిశగా కృషి చేయండి : కలెక్టర్ వెంకటేష్



**ప్రభాతవార్త–ఏలూరు:** జిల్లాను స్వచ్ఛ సర్వేక్షణ్ –2023లో అద్భుతమైన ఫలితాలు సాధించే విధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ తెలిపారు. బుధవారం స్వచ్ఛ సర్వేక్షణ్ 2023 గోడ పత్రికను జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ విడుదల చేశారు. స్వచ్ఛ సర్వేక్షణ్ ప్రపంచంలోనే అతిపెద్ద పట్టణ పారిశుధ్య, పరిశుభ్రత సర్వే అని, 2022లో పట్టణాల్లో మాత్రమే నిర్వహించడం జరిగేదని, 2023లో గ్రామ పంచాయతీ స్థాయిలో నిర్వహించడం జరుగుచున్నదన్నారు. పట్టణాలు, నగరాలు, గ్రామాలు మధ్య ఆరోగ్యకరమైన పోటీ స్ఫూర్తిని పెంపొందించడంలో, పౌరులకు వారి సేవలు మెరుగుపరచడానికి, పరిశుభ్రమైన గ్రామాలు రూపొందించడంలో ఇది కీలకమైనదన్నారు. ప్రతి పంచాయతీ స్వచ్ఛ సర్వేక్షన్ సర్వేలో పాల్గొనాలని, ఈ సంవత్సరం భీమడోలు, దొరమామిడి గ్రామ పంచాయతీలను జాతీయ స్థాయికి ఎంపిక చేసేవిధంగా సిబ్బంది కృషి చెయ్యాలని సూచించారు. అలాగే సంబంధిత అధికారులు సమన్వయంతో స్వచ్ఛ సర్వేక్షన్ సర్వేలో ఏలూరు జిల్లా రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఫలితాలు సూచించారు. ప్రజా చైతన్యంతో స్వచ్ఛ సర్వేక్షన్ ఫలితాలు సాధించవచ్చని ఆ దిశగా అధికారులు పనిచేయాలని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ సూచించారు. వచ్చే ఏడాది 547 గ్రామ పంచాయతీలను లక్ష్యంగా పెట్టుకొని అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

**–బహిరంగ మలవిసర్జన వద్దు :** మరుగుదొడ్డిలో కాకుండా బహిరంగ వాతావరణంలో మలవిసర్జన చేయడం మానుకోవాలని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ పిలుపునిచ్చారు. బహిరంగ మలవిసర్జన అనేక వ్యాధులకు, అంటు రోగాలకు గురి అవుతారని పేర్కొన్నారు. బహిరంగ మలవిసర్జన రహితంపై ప్రజలకు అవగాహనా కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఘన వ్యర్థాల నిర్వహణ, మల వ్యర్థాల నిర్వహణ, మలిన వ్యర్థాల నీటి నిర్వహణ, ప్రజలకు అవగహన, నైపుణ్యత పెంపు పై దృష్టి సారించి సంపూర్ణ స్వచ్ఛత వైపు అడుగు వేద్దామని, మన గ్రామాన్ని, జిల్లాను బహిరంగ మలవిసర్జన రహితంగా మార్చుకుందామని కలెక్టర్ పేర్కొన్నారు. సందర్భంగా జిల్లాలో వివిధ గ్రామాలలో జరుగుతున్న స్వచ్ఛ సర్వేక్షన్ సర్వే వివరాలు జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ రాఘవులు, పరిశ్రమల శాఖ జీఎం ఏసుదాసు, డిఆర్డిఏ పిడి విజయ్ రాజు, డ్వామా పిడి రాము, డిపిఆర్సి జిల్లా కోఆర్డినేటర్ శిరీష పాల్గొన్నారు.

# నిలిచిపోయిన ఎంపీ నిధులు రూ 71 లక్షలు

## జిల్లా కలెక్టర్ ను కలిసిన మాధవ నాయుడు



ప్రభాతవార్త నరసాపురం రూరల్ : ఎంపి లాడ్స్ నిధులతో పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరిన మాజీ ఎమ్మెల్యే గతంలో నియోజకవర్గానికి ఎంపి లాడ్స్ నుండి కేటాయించిన రూ. 71 లక్షలు నిధులు వెనక్కి వెళ్లిపోయాయి. రాజకీయ ప్రయోజనాల కోసం ఎంపి లాడ్స్ నిధులు వినియోగించకుండా ఎమ్మెల్యే ఆపుతున్నారని ఆరోపణ.సరిపల్లి గ్రామంలో హిందూ బరియల్ గ్రౌండ్ ఆధునీకరణ మరియు రామాలయం రోడ్డులో డ్రైనేజీ నిర్మాణం కోసం ఎంపి రఘురామ కృష్ణంరాజు రూ. 15 లక్షలు మంజూరు చేసిన నిధులు వినియోగించకుండా ఎమ్మెల్యే అడ్డుపడుతున్నారని ఇటీవల సబ్ కలెక్టర్ కు నరసాపురం మాజీ ఎమ్మెల్యే బండారు మరియు సరిపల్లి గ్రామ ప్రజలు వినతి పత్రం అందజేసిన విషయం విదితమే. భీమవరం లో కలెక్టర్ కార్యాలయంలో బుధవారం కలెక్టర్ ను మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు కలిసి ఎంపి రఘురామ కృష్ణంరాజు మంజూరు చేసిన ఎంపి లాడ్స్ నిధులు రూ. 15 లక్షలతో సరిపల్లి గ్రామంలో బరియల్ గ్రౌండ్, డ్రైనేజీ పనులకు అడ్డుపడుతున్నారని మాజీ ఎమ్మెల్యే తెలిపారు. గతంలో వేములదివి కి 44 లక్షలు, మల్లవరం కి రూ. 5 లక్షలు, మొగల్తూరు మండలం మొగల్తూరు కి రూ. 10 లక్షలు, ముత్యాలపల్లి కి రూ. 12 లక్షలు, మొత్తం రూ. 76 లక్షలు ఎంపి లాడ్స్ నుండి పనులు జరగకుండా అడ్డుపడటంతో ఎంపి లాడ్స్ నిధులు ఇప్పటికే వెనక్కి వెళ్ళిపోయాయని కలెక్టర్ కు మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు తెలియజేశారు. ఎంపి లాడ్స్ నుండి సరిపల్లి గ్రామానికి కేటాయించిన నిధులతో బరియల్ గ్రౌండ్ అభివృద్ధి, డ్రైనేజీ పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. పార్లమెంట్ జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో ఎంపి లాడ్స్ నిధులతో అభివృద్ధి పనులు చేస్తుంటే, నరసాపురం నియోజకవర్గంలో మాత్రం ఎంపి లాడ్స్ నిధులు వినియోగించకుండా ఎమ్మెల్యే అడ్డుపడటం దారుణమని మాజీ ఎమ్మెల్యే కలెక్టర్ కు తెలిపారు. దీనిపై స్పందించిన కలెక్టర్ పూర్తి వివరాలు తెలుసుకుని ఆ గ్రామంలో పనులు జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని మాధవ నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు.

# వర్షాభావంతో నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా : జడ్పీ చైర్మన్ పద్మశ్రీ



**ప్రభాతవార్త ఏలూరు :** గత ఐదు రోజులుగా జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు వేలాది ఎకరాలు పీట మునిగాయని, రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. జిల్లాలోని పెదపాడు మండలంలోని సత్యవోలు, సకలకొత్తపల్లి, కడిమికుంట గ్రామాలలో పలు ప్రాంతాలలో నీట మునిగిన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ మండల పరిధిలో వరి పండించే 16 వేల ఎకరాలకుగాను 8 వేల ఎకరాలలో రైతులు వరి నాట్లు పూర్తి చేశారని, గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో సుమారుగా 1500 ఎకరాలు నాట్లు వేసిన పొలాలు నీట మునిగి పాడైపోయాయని ఒక్కో ఎకరానికి రూ. 15000/– నష్టపోయారని ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వారికి తగు న్యాయం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో దెందులూరు మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ అప్పన్న ప్రసాద్, పెదపాడు ఎంపీపీ బత్తుల రత్నకుమారి, ఏలూరు జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు ఆళ్ల సతీష్ చౌదరి, బిసి సెల్ అధ్యక్షులు ఘంటా ప్రసాద రావు, అగ్రికల్చర్ ఏడి సుబ్బారావు, పెదపాడు తహసిల్దార్ విజయకుమార్ రాజు, సత్యవోలు సర్పంచ్ రంభ ఉమామహేశ్వరి, ఎంపిటిసి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# 14 శాతం ఫీజు కడితే నాన్ లే అవుట్ స్థలాలలో బిల్డింగ్ ప్లాన్



తాడేపల్లిగూడెం,జూలై26,ప్రభాతవార్త : భూమి మార్కెట్ విలువపై 14 శాతం ఫీజు కడితే నాన్ లేఅవుట్ స్థలాలలో ఇల్లు కట్టుకునే వారికి బిల్డింగ్ ప్లాన్ ఇస్తామని తాడేపల్లిగూడెం మునిసిపల్ కమిషనర్ డాక్టర్ అనపర్తి శామ్యూల్ వెల్లడించారు. స్థానిక పురపాలక సంఘం కార్యాలయంలో కమిషనర్ ఛాంబర్లో బుధవారం తనను కలిసిన విలేకరులతో ఆయన మాట్లాడారు. పట్టణ జనాభా రోజురోజుకీ పెరుగుతున్న దృష్ట్యా అభివృద్ధిపరంగా ముందంజలో ఉండవలసిన అవసరం ఉందన్నారు. గత 11 సంవత్సరాలుగా 60 లే అవుట్లు జరిగాయన్నారు. ఇవి కాకుండా అనేక నాన్ లేఅవుట్లు వచ్చాయన్నారు. రియల్టర్లు వెంచర్లు వేసి ప్లాట్లు విడగొట్టి అమ్ముకుని చేతులు దులిపేసుకుంటున్నారని తెలిపారు. ఆ తర్వాత ఆ స్థలాలు కొనుక్కుని ఇల్లు కట్టుకోవాలనుకునే వారు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కమిషనర్ శామ్యూల్ చెప్పారు. నాన్–లేఅవుట్ లో ప్లాన్ రాదనే ఉద్దేశ్యంతో ఎటువంటి ప్లాన్ పెట్టకుండానే చాలామంది అనధికారికంగా బిల్డింగ్లు కట్టినట్లు, కడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఎటువంటి ప్లాన్ తీసుకోకుండా ఇల్లు కట్టుకున్న వారు ఆ తర్వాత చాలా తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కోవలసి ఉంటుందని చెప్పారు. ఎటువంటి అనుమతులు తీసుకోకుండా నిర్మించిన అక్రమ కట్టడాలపై అవసరమైతే ఛార్జిషీటు వరకు కూడా వెళతామని కమిషనర్ శామ్యూల్ హెచ్చరించారు. కాబట్టి నాన్ లే అవుట్ లో అయినా ఇల్లు కట్టుకోవాలనుకునే వారు ముందుగానే ప్లాన్ పెట్టుకుని అనుమతి తీసుకుని ఇల్లు కట్టుకోవాలని ఆయన సూచించారు. అయితే ఇలాంటి వారు తమ భూమి మార్కెట్ విలువపై 14 శాతం ఫీజు మునిసిపాలిటీకి చెల్లించవలసి ఉంటుందని స్పష్టం చేసారు. అలా చెల్లించిన వారిని నిబంధనల ప్రకారం బిల్డింగ్ ప్లాన్ ఇస్తామని కమిషనర్ తెలియజేసారు. అలాగే రెసిడెన్షియల్ జోన్, కమ్మర్షియల్ జోన్లకు సంబంధించి కూడా పరిశీలన చేపట్టామన్నారు. రెసిడెన్షియల్ జోన్ లో కమ్మర్షియల్ కట్టడాలు కడుతున్నారని, అలాంటి వారికి నోటీసులు జారీ చేసి వాటిని క్రమబద్ధీకరించే ఆలోచనలో ఉన్నట్లు వెల్లడించారు. ప్లాన్ తీసుకుని ఇల్లు కట్టుకున్నవారు ప్లాన్ ప్రకారం కట్టారా, లేదా ఏమైనా ఉల్లంఘించారా...అనేది కూడా పరిశీలిస్తామని తెలిపారు. పరిమితికి లోబడి ఉల్లంఘనలు ఉంటే అనుమతిస్తామని, దానికి మించి ఉంటే మాత్రం అలాంటి వాటిని కూడా క్రమబద్ధీకరించే దిశగా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అపార్ట్మెంట్లలో ఫ్లాట్ కొనుక్కుని అందులోకి వెళ్లేటపుడు యజమాని ఆక్యుపేషన్ సర్టిఫికెట్ మునిసిపాలిటీ నుంచి పొందడం తప్పనిసరని సూచించారు. అగ్ని మాపక శాఖ నుంచి నిరభ్యంతకర ధృవీకరణ పత్రంతో పాటు అపార్ట్మెంట్ కు డ్రెయినేజీ, నీటి సదుపాయం ఉన్నాయో, లేదో పరిశీలించి తమ సిబ్బంది ధృవీకరిస్తారన్నారు. ఇటీవల తాను ఒక అపార్ట్మెంట్కు వెళ్లి చూసినపుడు అక్కడ డ్రెయినేజీ సదుపాయం లేదన్నారు. మరి అలాంటపుడు ఆ అపార్ట్మెంట్ ఫ్లాట్లలో ఉన్నవారు వాడుకునే ముగురునీరు ఎక్కడకు వెళుతుందనేది ప్రశ్నార్థకమవుతుందన్నారు. కాబట్టి ఇవన్నీ ముందుగానే పరిశీలించి ఆక్యుపేషన్ సర్టిఫికెట్ ఇస్తామన్నారు. బిల్డర్లు, ఫ్లాట్ యజమానులు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలన్నారు. లైసెన్సుడ్ సర్వేయర్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్లాన్ పెట్టాలని, లేకపోతే తిరస్కరిస్తామన్నారు. యజమానులు నష్టపోకుండా చూడవలసిన బాధ్యత లైసెన్సుడ్ సర్వేయర్లు పై ఉందని మునిసిపల్ కమిషనర్ డాక్టర్ అనపర్తి శామ్యూల్ స్పష్టం చేసారు. ఈయనతో పాటు టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ కె.హరిప్రసాద్ ఉన్నారు.

# కేన్సర్‌ను స్పర్శతో కనిపెడుతున్న అంధులు..



నూరున్నీసా

ఆయేషా

శరీరంలో పైకి కనిపించని రొమ్ము కేన్సర్‌ను ప్రాథమిక దశలోనే వీరిద్దరూ స్పర్శతో గుర్తించగలరు. అలాగని వీరు వైద్య నిపుణులు కాదు. కంటి చూపూ లేదు. అయినా ఈ వ్యాధిని ఇట్టే కనిపెట్టి వేల మంది మహిళలనుప్రాణాపాయం నుంచి కాపాడుతున్నారు. మహిళారోగ్య సంరక్షణ వ్యవస్థలో ప్రముఖ పాత్ర వహిస్తున్న మెడికల్ టెక్టైల్ పరీక్షకులు **ఆయేషా బాను, నూరున్నీసా** స్ఫూర్తి తెలుసుకుందాం..

బెంగళూరులోని నిట్టే మీనాక్షి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రాంగణమంతా విద్యార్థులు, ఉపాధ్యాయులతో కిక్కిరిసిపోతుంటుంది. రొమ్ము కేన్సర్‌పై ప్రసంగించే ఆయేషా బాను, నూరున్నీసా అవగాహనా పాఠాల గురించి వినడానికి అందరూ అక్కడికి వస్తుంటారు. అంధులైన వీరిద్దరూ మెడికల్ టెక్టైల్ ఎగ్జామినర్స్ (ఎటిఈ)గా క్యాన్సర్‌ను ఎలా గుర్తించగలుగుతారు. దానివల్ల ప్రయోజనాలు చెబుతుంటే ఉత్సాహంగా వింటారు. ఈ పరీక్షను తాము నిర్వహిస్తామ న్నప్పుడు కొందరు మహిళలు తమతో సహకరించరంటారు 23 ఏళ్ల ఆయేషా. 'ఎనేబుల్ ఇండియా ఎన్జీవో అందించిన ఈ శిక్షణ తృప్తినిస్తోంది. మొదట్లో రోజుకి ఒక్కరినే టెస్ట్ చేయగలిగే నేనిప్పుడు ఏడెనిమిది మందికి చేయగలుగుతున్నా. క్యాన్సర్‌ను ముందుగా కనిపెట్టడంలో వైద్యులకు మేం సహాయకులం. రొమ్ముపై అదుముతూ కేవలం నాలుగు చేతి వేళ్లతో చేసే ఈ పరీక్షకు చాలామంది అభ్యంతరం తెలుపుతారు. వారికి అవగాహన కలిగిస్తాం. రొమ్ము క్యాన్సర్‌ను ప్రాథమిక దశలోనే గుర్తిస్తే ప్రాణాంతక పరిస్థితి నుంచి బయట పడొచ్చని చెబుతాం. అలా అనుమానాస్పదమైన కణతులను మా చేతివేళ్ల చివర్లలోని హై టెక్టైల్ సెన్స్ ద్వారా గుర్తిస్తామటున్నారీమె.

**దేశవ్యాప్తంగా....** క్యాన్సర్ ఆసుపత్రి సైట్‌కేర్‌లో ఆయేషాబాను, నూరున్నీసాలు విధులు నిర్వహిస్తూనే, ఆసుపత్రులు, విద్యాసంస్థలు, ఎన్జీవోలు, మారుమూల గ్రామీణ ప్రాంతాలంటూ దేశవ్యాప్తంగా పర్యటించి మహిళలకు అవగాహన కలిగిస్తున్నారు. దేశంలో 60శాతం మందికి నాలుగో స్టేజిలోనే గుర్తించగలుగుతున్నారు. దీంతో బయట పడేవారి సంఖ్యచాలా తక్కువ. మేం చేసే ఈ పరీక్షలో ముందుగా బ్రెయిలీ మార్క్‌డ్ డాక్యుమెంటేషన్ టేప్స్‌ను రొమ్ములపై ఉంచి ఆ ప్రాంతాన్నంతా నాలుగుభాగాలుగా విభజిస్తాం. ఆ తర్వాత చేతివేళ్ల స్పర్శద్వారా అసాధారణ కణతులున్నాయా అని ప్రతి సెంటీమీటర్‌నూ నాలుగువైపులా పరీక్షిస్తాం. అలా అరగంట నుంచి 40 నిమిషాలు చేసే స్పర్శ ద్వారా మార్క్‌చేసే డాక్యుమెంట్‌ను వైద్యుల పరిశీలనార్థం మెయిన్‌లో పంపుతాం. ఆ నివేదికను చూసి అవసరమైతే మామోగ్రఫీ లేదా అల్ట్రాసౌండ్ పరీక్షలను వైద్యులు సూచిస్తారని చెబుతారు 20 ఏళ్ల నూరున్నీసా, ఇప్పటివరకు వేలాదిమందికి పరీక్ష జరిపిన ఈ ఇరువురూ నిర్వహిస్తున్న విధులు అభినందదాయకం కదూ..❑

# రక్త హీనతతో బాధపడుతున్నారా ?



అలసట, బలహీనత, శ్వాస తీసుకోవడంతో ఇబ్బందులు, తరచుగా తలనొప్పి రావడం, గుండె వేగంగా కొట్టుకోవడం, ఆకలి వేయకపోవడం వంటి సమస్యలను ఎదుర్కొంటు న్నారా? ఇవన్నీ రక్తంలో హిమోగ్లోబిన్ (హెచ్‌బి) స్థాయిలు తగ్గడం వల్లనే వస్తాయి అంటున్నారు నిపుణులు. పెరగాలంటే ఇలా చేసి చూడండి.

**ఫోలిక్ యాసిడ్..** రోజువారి ఆహారానికి ఫోలిక్ యాసిడ్ ఎక్కువగా ఉన్న పదార్థాలను జోడించండి. శరీరంలో ఇది లోపించినప్పుడే హిమోగ్లోబిన్ శాతం తగ్గుతుంది. అందుకే ఆకు కూరలు, వేరుశనగ, లివర్, మొలకలు, తృణధాన్యాలు, అరటిపండ్లను తినాలి.


**ఐరన్ :** రక్తంలో హిమోగ్లోబిన్ తగ్గడానికి ఐరన్ లోపం కూడా ప్రధాన కారణం. మాంసం, బచ్చలికూర, బాదం, ఖర్జూరం వంటివి ఐరన్ స్థాయుల్ని పెంచుతాయి. హెచ్‌బి శాతం మరీ తక్కువగా ఉంటే వైద్యున్ని సంప్రదించి ఐరన్ సప్లిమెంట్లనూ తీసుకోవచ్చు.

**విటమిన్ సి..** శరీరంలో విటమిన్ సి తగిన స్థాయిలో లేకపోవడం వల్ల కూడా హెచ్‌బి శాతం తగ్గుతుంది. నారింజ, నిమ్మ, స్ట్రాబెర్రీ, టొమాటో, ద్రాక్షపండ్లు, బొప్పాయి తినడం వల్ల ఈ సమస్య నుంచి బయటపడొచ్చు.

**బీట్‌రూట్..** రక్తంలో హెచ్‌బి శాతంపెంచడంలో ఇది ఎక్కువగా సహాయపడుతుంది. దీనిలో ఐరన్, ఫోలిక్ యాసిడ్, ఫైబర్, పొటాషియం పుష్కలంగా ఉంటాయి. రక్తహీనతతో బాధపడుతున్న వారు దీన్ని రోజూ జ్యూస్ చేసుకుని తాగితే మంచిది. సలాడ్‌లా తీసుకున్నా.. ఆరోగ్యమే. ❑

# అందమైన వేలంత ఉంగరం !







హోల్ ఫింగర్ రింగ్స్, డబుల్ రింగ్.. వేలంతా నిండిపోయే ఉంగరాలు పాశ్చాత్య ఫ్యాషన్ ప్రపంచానికి సుపరిచితమే. కానీ.. వేడుకల్లో సంప్రదాయ నగలకే ఓటేసే మన అమ్మాయిలకు మాత్రం అవి అంతగా నప్పవు. ఈ విషయం తయారీదారులకీ తెలుసు. అందుకే మన మనసు దోచేలా వాటికీ ఇలా సంప్రదాయ హంగులద్దేశారు. కుందన్లు, పూసలు, రంగు రాళ్లతో చూపు దోచేలా.. చేతికి మరింత అందాన్ని అద్దేలా.. ఈ వేలంతా నిండిన ఉంగరాలు భలేగున్నాయి కదూ!











# పొట్ట కారాదు చెత్తబుట్ట !

ఆకలి ఉన్నా లేకపోయినా, మంచివైనా కాకపోయినా.. పొట్టలోకి అదే పనిగా ఏదో ఒకటి పంపిస్తుంటారు కొందరు. అయితే, ఆ ఆహారం ప్రభావం ప్రధానంగా మెదడు మీద పడుతుంది. అది అదుపు తప్పితే ఆందోళన కలిగిస్తుంది, ఏకాగ్రతను చెడగొడు తుంది. మొద్దుబారేలా చేస్తుంది. మరి పొట్ట ఆరోగ్యంగా ఉండాలంటే..

- పొట్టలో లక్షల సంఖ్యలో బ్యాక్టీరియా, వైరస్, ఫంగస్, లంటి సూక్ష్మజీవులు ఉంటాయి. వాటిలో మంచివీ ఉంటాయి. అమెరికన్ గట్ ప్రాజెక్ట్ పరిశోధన ప్రకారం వారంలో 30 రకాల కూరగాయలూ, ఆకుకూరలూ, పండ్లూ తీసుకుంటే పొట్టలో మేలుచేసే సూక్ష్మజీవులకి మంచిది.
- మంచి బ్యాక్టీరియా రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఒత్తిడిని తగ్గిస్తాయి. స్థూలకాయాన్ని తగ్గిస్తాయి. ఇవి విటమిన్-కె, షార్ట్-చెయిన్ ఫ్యాటీ ఆమ్లాల (ఎస్‌సిఎఫ్‌ఎ) ఉత్పత్తికీ సాయపడతాయి. ఈ ఎస్‌సిఎఫ్‌ఎలే పెద్దపేగు పనితీరులోనూ కీలకం. పొట్ట మెదడు మధ్య సమాచార మార్పిడిలోనూ వీటి పాత్ర ప్రధానం.
- మంచి బ్యాక్టీరియా కోసం పెరుగు, మజ్జిగలతోపాటు పులియబెట్టిన పిండితో చేసే ఇడ్లీ, దోశ, ఢోక్లా లాంటివీ తీసుకోవచ్చు. ఈ తరహా బ్యాక్టీరియా పెరుగుదలకు అవసరమయ్యే పదార్థాలు అరటి, ఆపిల్, ఓట్స్, ఉల్లి, వెల్లుల్లిలో ఎక్కువగా ఉంటాయి.
- ఆహారాన్ని నిల్వ చేసేందుకూ, రంగు కోసమూ, పురుగుమందుల నివారణకూ వాడే రసాయనాలవల్ల పొట్టలో మంచి బ్యాక్టీరియా చనిపోతుంది.ఆహారాన్ని నిల్వ చేసేందుకూ రంగు కోసమూ, పురుగుమందుల



నివారణకూ వాడే రసాయనాలవల్ల పొట్టలో మంచి బ్యాక్టీరియా చనిపోతుంది.

- మద్యం ఎక్కువగా తీసుకున్నా అది మంచి బ్యాక్టీరియాని చంపేస్తుంది.
- మితాహారం, క్రమమైన ఉపవాసాలూ, వ్యాయామాలూ.. పొట్టకి మేలు చేస్తాయి.❑

# పొటాటో పాప్‌కార్న్



**కావాల సినవి :**
బంగాళ దుంపలు- 3 (తొక్కతీసి, చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసుకుని పెట్టుకోవాలి)
చాట్ మసాలా- పావు టీస్పూన్,
కార్న్ పౌడర్-1 టేబుల్ స్పూన్,
ఉప్పు-తగినంత, కారం - కొద్దిగా,
నూనె - డీప్ ఫ్రైకి సరిపడా.

**తయారీ :**
- ముందుగా బంగాళదుంప ముక్కల్ని నీటిలో ఐదు నిమిషాల పాటు ఉడికించి.. ఒక ప్లేట్‌లోకి తీసుకోవాలి.
- చల్లారాక మెత్తటి క్లాత్‌తో పైన ఒత్తుకుని తడిలేకుండా చేసుకోవాలి.
- అనంతరం వాటిని ఒక బౌల్లో వేసుకుని కొద్దిగా ఉప్పు, చాట్ మసాలా, కార్న్ పౌడర్ ఒకదాని తర్వాత ఒకటి వేసుకుని బౌల్‌తోనే అటు ఇటు కుదపాలి.
- అప్పుడే కార్న్ పౌడర్, చాట్ మసాలా ఉప్పు, ముక్కలకు బాగా పడతాయి.
- తర్వాత వాటిని కాగుతున్న నూనెలో దోరగా వేయించుకుని ఒక ప్లేట్‌లోకి తీసుకుని వాటిపైన కొద్దిగా ఉప్పు, కొద్దిగా కారం జల్లి సర్వ్ చేసుకోవాలి. ❑

**చెలి చిట్కా**

విరిగిన పాలలో బంగారం, వెండి ఆభరణాలను పావుగంట పాటు ఉంచి శుభ్రపరిస్తే కొత్తవాటిలా కనిపిస్తాయి.

# చికిత్స సరైన పరిష్కారం

**వ్యధ**

**ప్రశ్న:** మూలిగే నక్కపై తాటి పండుపడ్డట్టు ఉంది మా పరిస్థితి. మా అమ్మాయికి అప్పులు చేసి పెళ్లి చేశాము. అలాగే నాకు మా అమ్మ వాళ్ళు పెట్టిన పది సవర్ల బంగారం కూడా అమ్ముకున్నాము. పెళ్ళికి చేసిన అప్పులకు నెలనెలా వడ్డీలు కట్టలేక సతమతం అవుతున్నాము. పెళ్లయి ఆరునెలలు తిరక్కముందే మా అల్లుడు, మా అమ్మాయిని మా ఇంట్లో దిగబెట్టి వెళ్లిపోయారు. మానసిక రుగ్మతలు ఉన్న విషయం దాచిపెట్టి తనను మోసం చేశామని చివాట్లుపెట్టారు. అమ్మాయికి చికిత్స చేసి, ఆరోగ్యం కుదటపడిన తరువాత తెలియజేస్తే వచ్చి తీసుకెళతానని చెప్పారు. తనకు మానవత్వం ఉన్నందున మర్యాదగా చెప్పి వెళుతున్నాని, మరొకరు అయితే పోలీసుకేసు పెట్టే వారని హెచ్చరించారు. ఇంతకూ మా అమ్మాయి చేసిన తప్పేమిటని అడిగాము. అందుకు ఆయన చాలకోపంతో సమాధానం చెప్పారు. మీ అమ్మాయి లోపం మీకు తెలియదా అంటూ నిలదీశాడు. కొంత జాగ్రత్త, శుభ్రత పాటించడం నిదానంగా పనులు చేయడం తప్పెలా అవుతుందని నిలదీశాము. అందుకు అతను మరింత రెచ్చిపోయారు. శుభ్రత పాటిస్తే తప్పుకాదని, భర్తముట్టుకుంటే మైలపడిపోతామన్నంత శుభ్రత ఉంటే ఎలాగని ప్రశ్నించారు. భార్యాభర్తలు కలవడంకూడా అపరిశుభ్రత అంటుందని చెప్పారు. అసలు ఒక బెడ్‌పై పడుకోవడానికి ఇష్టపడదని, అసలు పట్టుకున్నా, ముట్టుకున్నా కసురుకుంటుందని తెలిపారు. వారానికో, పదిరోజులకో ఒకసారి ప్రేమగా కలిస్తే అపరాధం జరిగి పోయిందని, అర్ధరాత్రి తలస్నానం చేస్తుందని చెప్పారు. రోజుకు పదిసార్లు చేతులు, ముఖం కడుగుతుందని స్నానానికి వెళితూ బాత్‌రూమ్‌లోనే అర్ధగంట గడుపుతుందని అన్నారు. తలస్నానం చేసేరోజు గంటకుపైగా బాత్‌రూంకే అంకితం అవుతుందని చెప్పారు. అలా భోజనం చేయడం, పనులు చేయడంలో నత్తల నెమ్మదిగా కదులుతుందని చెప్పారు. ఇంకా చాల విషయాలు చెప్పి, విమర్శచేసి, చీవాట్లుపెట్టి వెళ్ళి పోయారు. మా అమ్మాయికి ఈ లక్షణాలు చిన్నప్పటి నుంచి ఉన్నాయి. కొంత పద్ధతి, నిష్ఠ, నియమాలు పాటిస్తున్నదని భావించాము. అయితే డిగ్రీ చదివే సమయంలో హాస్టల్లో అమ్మాయి ప్రవర్తన సమస్యగా మారడంతో వార్డెన్ సలహాతో సైకియాట్రిస్టుకు చూపాము. మా అమ్మాయి ఓసిడి అనే మానసిక రుగ్మతతో బాధపడుతున్నదని చెప్పి మందులు ఇచ్చారు. రెండేళ్ళు వాడిన తరువాత కొంత తీవ్రత తగ్గింది. డాక్టరు సలహా మేరకే పెళ్లి కూడ చేశాము. అయితే పెళ్ళివారికి మా అమ్మాయి సమస్య గూర్చి చెప్పమన్న డాక్టరు మాటను విస్మరించాము. పెళ్లి తలపెట్టినప్పటి నుంచి మందులు వాడటం నిలిపివేశాము. పెళ్లయిన తరువాత మందులు వాడితే అనుమానం వస్తుందన్న భయంతో వాడటంమానేశాము. రెండేళ్ళు మందులు వాడాము కాబట్టి సరిపోతుందని భావించాము. పెళ్లయితే ఇలాంటి రుగ్మతలు అన్ని తగ్గిపోతాయని నా స్నేహితురాలు చెప్పిన మాటను నమ్మము. ఆఖరికి సమస్య జటిలం అయ్యింది. అయితే ఇలాంటి చిన్న సమస్యలకే భార్యను పుట్టింటికి పంపేయడం నేరమని, పోలీసుస్టేషన్‌లో కేసుపెటితే సరిపోతుందని మాకు తెలిసిన వారు కొందరు చెప్పారు. మావారు చిన్న కొట్టులో గుమాస్తాగా పనిచేసి నెలకు 15 వేల సంపాదిస్తున్నారు. నేను టైలరింగ్ ద్వారా మూడునాలుగువేలు మిగలబెడుతున్నాను. ఈ డబ్బుతో ఇల్లుగడవడం, వడ్డీలు కట్టడమే కష్టంగా ఉంది. ఈ దశలో ఏమి చేస్తే మంచిదో తెలియని సందిగ్ధంలో ఉన్నాము తగిన సలహా ఇవ్వగలరు.

**- ఒక సోదరి, కాకినాడ.**

**జవాబు :** అమ్మా, మీ సమస్య అర్థమయ్యింది. మీ అమ్మాయి తీవ్రమైన అబ్సెసివ్ కంపల్సివ్ డిజార్డర్ (ఓసిడి)తో బాధ పడుతున్నది. ప్రాథమిక దశలో గుర్తించి తగ్గిన చికిత్స చేస్తే తగ్గిపోతుంది. అయితే మీరు ఆమె బాల్యంలోనే గుర్తించినప్పటికి అవగాహనలేకపోవడం వల్ల చికిత్స చేయించ లేదు. తీవ్రస్థాయికి చేరుకున్న తరువాత చికిత్స ప్రారంభించారు. కాబట్టి చికిత్సను దీర్ఘకాలం కొనసాగించవలసి ఉంది. రెండేళ్ల తరువాత కొంత తగ్గిందని మందులు మానేయడం మీరు చేసిన తప్పు. అలాగే లోపాలను దాచిపెట్టి పెళ్లిచేయడం మరొక తప్పు. ఇప్పుడు చికిత్స కొనసాగించడం మాని, పోలీసు కేసుపెడితే మూడవ తప్పు చేసినట్టు అవుతుంది. పోలీసులు, కోర్టులు బలవంతంగా సంసారాలు చేయించలేవు. పైగా కోర్టుల చుట్టూ సంవత్సరాలు తిరిగితే కాని తీర్పులు రావు. కాబట్టి ఆలోచన మానుకోండి. మీ అల్లుడు మంచి వారని అర్థమవుతున్నది. కోపం వల్ల మీ ఇంటిలో వదిలేసినప్పటికి పూర్తిగా భార్యను వదిలేస్తానని చెప్పలేదు. చికిత్స చేయించి రుగ్మతను తగ్గిస్తే మళ్లీ తనవెంట తీసుకెళతానని చెప్పారు. కాబట్టి వెంటనే మీ అమ్మాయికి గతంలో చికిత్స చేసిన డాక్టరును కలసి తిరిగి చికిత్స ప్రారంభించండి. అలాగే ఒక సైకాలజిస్టును కలిసి కౌన్సెలింగ్ చేయించండి. ఆమె సమస్యపట్ల ఆమెకు పూర్తి అవగాహన కల్పించడం అవసరం. అలాగే తపించే మనసును నియంత్రించడం ఎలాగో నేర్పించాలి. ఆత్మ విశ్వాసం పెంచుకుని సమస్య నుంచి బయటపడటానికి అవసరమైన మానసిక స్థితిని పెంపొందించాలి. చికిత్స కౌన్సెలింగ్ ద్వారా కొంత కుదుటపడిన తరువాత అల్లుడు అతని కుటుంబ సభ్యులను కలసి క్షమించమని కోరండి. చాలా సమస్యలు క్షమాపణ కోరడంతో సమసిపోతాయి. తరువాత మీ అమ్మాయి మార్పు మొదలయినదని త్వరలో తగ్గుముఖం పడుతుందని చెప్పండి. సన్నితంగా ఒప్పించి సైకాలజిస్టు వద్దకు తీసుకెళ్లండి. అతను కూడ వారిలో అవగాహన కల్పించి, సహకారం పొందేందుకు ప్రయత్నం చేస్తారు. వారు కూడా కొంత మెత్తబడి అమ్మాయిని అత్తారింటికి తీసుకెళ్లి చికిత్స కొనసాగిస్తూ సంసారం సాగిస్తారు. ❑




డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి,
సైకాలజిస్టు



# ఆనాడు ఈనాడు అదే సాయి

ఆధ్యాత్మికం

సాయిబాబా అక్టోబరు 15, 1918న మహాసమాధి చెందారు. సాయి మహాసమాధి, సాయి చిత్రపటం ఆరాధనీయమైనాయి ఆనాటి నుండి 1954 అక్టోబరు 7వరకు. అనంతరం నిలవువెత్తు సాయి విగ్రహం ఆరాధనీయమైంది. సాయి భక్తుడు శ్రీ స్వామి కేశవయ్యజీ. ఆయన గృహమే 'సాయి నిలయం. అది మద్రాసు మహానగరంలో షెనాయ్‌నగర్ ఉన్నది. సాయి నిలయం నుండే గురువార పూజలు జరుగుతూ ఉండేవి. తగినంత స్థలం లేకపోవటంచేత కొన్ని గంటల సేపు భక్తులు వీధిలోనే క్యూలో నిలబడేవారు. ఈ అసౌకర్యం తీర్చటానికి ఎదురుగా ఉన్న ప్రదేశంలో సాయి నిలయం ఏర్పాటు చేశారు. నిర్మాణం పూర్తయింది. మార్చి 14, 1975న వేలాది మంది భక్తుల సమక్షంలో ప్రారంభోత్సవం జరిగింది. షెనాయ్‌నగర్‌లోని సాయి నిలయం ఆ నాడే రెండవ షిరిడీగా పేరు గడించుకున్నది. ఆ నాడే మూడున్నర లక్షల రూపాయల వ్యయంతో రూపుదాల్చిన ఈ మందిరం చూడచక్కని, ప్రశాంత ప్రదాయిని. ఒకేసారి 3 వేల మంది దర్శించుకోదగ్గ హాలు ఉన్నది. చక్కని పాలరాళ్లతో నిర్మితమైన గర్భాలయంలో అంతకంటే చక్కని మందహాసంతో జగదేక సంసేవ్యుడయిన శ్రీ సాయిబాబా నిలువెత్తు చిత్రపటం ఉంచారు. సాయిబాబా పటానికి ముందు షిరిడీలో వలె పాదుకలు ఉంచబడ్డాయి. ఒకే మాటలో చెప్పాలంటే జీవకళతో 

ఉట్టిపడే శ్రీ సాయిబాబా పటం భక్తుల హృదయాలలో నిశ్చలమైన భక్తి భావం కలిగించేది. ఈ మందిరం నిర్మాణంలో ఉన్న రోజులలో, ఈ మందిరాన్ని తిలకించిన ప్రముఖ వైద్యులు సురేంద్రగారిలా అనుకున్నారు. స్వామి కేశవయ్యాజీ అనంతరం ఈ మందిరం ఏమవుతుందో, ఏమిటోఅని. ఆ రాత్రే ఆయనకు కల వచ్చింది. సాయిబాబా కలలో కనిపించి 'వెర్రివాడా! నా భక్తులను విడిచిపెట్టి నేనెక్కడకు వెడతాను? కంటికి రెప్పలాగా నేను వాళ్లను కాపాడుతూ ఉంటాను. నేను ఆ మందిరంలోనే ఉంటాను అంటూ శ్రీ సాయిబాబా మందిరం లోనికి ప్రవేశించి ఆశీనులయి నారట. నేటికి, సాయిబాబా ఆ సుందర దివ్య చిత్రపటంలోనే సాక్షాత్మరిస్తూ ఉంటారు. (ఈనాటికి విగ్రహం లేదు)ఆ నాడు-ఈనాడు ఆ సాయి వెన్నెల వ్యాపిస్తూ ఉంటుంది. మార్చి 14 ఆ సాయి నిలయంలో వలె సాయి మనలో కూడ ఉండుగాక.

**- యం.పి.సాయినాథ్**




## 14 టోర్నీల్లో ఏడోసారి అదే తీరు

**న్యూఢిల్లీ:** భారత స్టార్ షట్లర్, తెలుగమ్మాయి పివి సింధు వరుస వైఫల్యాలు కొనసాగుతున్నాయి. గాయాల నుంచి కోలుకొని రీఎంట్రీ ఇచ్చిన తర్వాత ఆమె ఆట గాడి తప్పింది. వరుస టోర్నీల్లో నిరాశపరుస్తూనే ఉంది. గతవారం కొరియా ఓపెన్‌లో మొదటి రౌండ్‌లో ఓడిన ఆమె ఈ రోజు జపాన్ ఓపెన్‌లోనూ పేలవ ఆటతీరు కనబరిచింది. మహిళల సింగిల్స్ తొలి రౌండ్‌లోనే ఓడి ఇంటి దారి పట్టింది. ప్రపంచ 17వ ర్యాంక్‌కు పడిపోయిన సింధు 12,21, 13,21తో వరుస గేమ్స్‌ల్లో చైనాకు చెందిన జాంగ్ యి మన్ చేతిలో చిత్తుగా ఓడిపోయింది. ప్రపంచ 18వ ర్యాంకర్ అయినా జాంగ్ యి తో ఆడిన గత మూడు మ్యాచ్‌ల్లో సింధుకు ఇది రెండో ఓటమి కావడం విశేషం. ఇక ఈ ఏడాది ఆడిన 14 టోర్నమెంట్లలో సింధు తొలి రౌండ్‌లోనే ఓడి ఇంటి దారి పట్టడం ఇది ఏడోసారి కావడం గమనార్హం.

## శ్రీశాంత్‌కు మూఢనమ్మకాలు ఎక్కువ

### టీమిండియా మాజీ క్రికెటర్ వసీం జాఫర్

ముంబయి: మానేకాక అప్పట్లో టీమిండియాతో ప్రయాణించేవాడు. మసాజ్ చేయడంతో పాటుగా పూజలు కూడా చేసేవాడు. నిజానికి శ్రీశాంత్‌కు మూఢనమ్మకాలు ఎక్కువ. తనలాంటి ఫాస్ట్‌బౌలర్‌ను నైనేతే ఎప్పుడూ చూడలేదు. మానేకాక పూజ సమయంలో అగర్‌బత్తీలు అరటిపండుకు కుచ్చి నిలబెట్టేవాడు. అయితే శ్రీశాంత్ నమ్మకాల గురించి తెలిసిన ఓ క్రికెటర్ అతడిని ఆటపట్టించాలని భావించాడు. శ్రీశాంత్ నువ్వు గనుక ఇప్పటికిప్పుడు అరటిపండు తింటే ఈ మ్యాచ్‌లో అయిదు వికెట్లు తీస్తావు తెలుసా అని ఊరించాడు. అప్పటికే ఆ అగర్‌బత్తీలు పెట్టిన అరటిపండు అక్కడ పెట్టి రెండురోజులు అయింది. అయినా శ్రీశాంత్ దానిని తిన్నాడు. వికెట్లు తీయాలనే కోరికతో అలా చేశాడు అని టీమిండియా మాజీ క్రికెటర్ వసీం జాఫర్ భారత మాజీ పేసర్ శ్రీశాంత్ గురించి చెప్పుకొచ్చాడు. జియో సినిమా షోలో భాగంగా టీమిండియా ఆటగాళ్ల వింత నమ్మకాల గురించి ప్రస్తావన రాగా 2006 నాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నాడు. కాగా నాడు ఆ అరటిపండు తిన్న శ్రీశాంత్ అప్పటి మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్స్‌లలో కలిపి అయిదు వికెట్లు తీశాడు. జమైకాలో వెస్టిండీస్‌తో టెస్టుసందర్భంగా మొత్తంగా 49పరుగులు ఇచ్చి ఈమేరకు వికెట్లు పడగొట్టాడు. ఇక ఇదే షోలో పాల్గొన్న టీమిండియా మాజీ పేసర్ జహీర్‌ఖాన్ మాట్లాడుతూ భారత క్రికెటర్లలో చాలా మందికి ఇలాంటి మూఢనమ్మకాలు ఉంటాయని చెప్పుకొచ్చాడు. రంజీ అడే రోజుల్లో కొంతమంది ఏదైనా ఒకరోజు అయిదు వికెట్లు తీస్తే ఆ బట్టలు, ఆఖరికి లోదుస్తులు కూడా ఉతక్కుండా ఉంచుకునే వాళ్లని తెలిపాడు. అదృష్టం తమతో పాటు అలాగే అతుక్కుపోవాలని ఇలా చేసే వాళ్లని చెప్పుకొచ్చారు. శ్రీశాంత్ ఒక్కడికే కాకుండా చాలా మందికి ఇలాంటి నమ్మకాలు ఉంటాయని జహీర్ ఖాన్ పేర్కొన్నాడు. కాగా కేరళకు చెందిన శ్రీశాంత్ ప్రస్తుతం జింబాబ్వే ఆఫ్రో టీ10 లీగ్‌తో బిజీగా ఉన్నాడు.

# విండీస్‌తో వన్డే సిరీస్, ఆసియా ట్రోఫీకి అంకురార్పణ!




**న్యూఢిల్లీ:** వర్షం కారణంగా రెండు టెస్టుల సిరీస్‌ను 1,0 ఆధిక్యంతో సొంతం చేసుకున్న టీమిండియా గురువారం నుండి వెస్టిండీస్‌తో మూడు వన్డేల సిరీస్‌కు సిద్ధం కానుంది. ఆసియా కప్ టోర్నీకి ముందు భారత్ ఆడే చివరి వన్డే సిరీస్ ఇదే. ఆ తర్వాత వచ్చే వన్డే ప్రపంచకప్‌కు సన్నాహకంగా ఈ సిరీస్‌ను టీమిండియా సద్వినియోగం చేసుకోవాలి. టెస్టుల్లో కనీసం పోరాడలేకపోయిన విండీస్‌ను ఈసారి తక్కువగా అంచనా వేయకూడదు. స్టార్లతో కూడిన జట్టునే ఎంపిక చేయడంతో పోరు రసవత్తరంగా సాగుతుండడంలో ఎలాంటి అనుమానం లేదు. ఇప్పుడు బరిలోకి దిగే కాంబినేషన్‌లో పెద్దగా మార్పులు లేకుండానే మెగా టోర్నీని టీమిండియా ఇదే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కాబట్టి కెప్టెన్ రోహిత్ శర్మతో ఇన్నింగ్స్‌ను ప్రారంభించే అవకాశం ఎప్పటిలానే శుభ్‌మన్‌గిల్‌కే వస్తుందా? లేకపోతే రుతురాజ్‌గైక్వాడ్‌కు అవకాశం ఇస్తారా? అనేది ప్రశ్నార్థకం. మూడో స్థానంలో ఎలాగు విరాట్ కోహ్లి ఉండనే ఉంటాడు. సూర్యకుమార్, సంజూశాంసన్, ఇషాన్‌కిషన్‌లో ఇద్దరు మాత్రమే తుది జట్టులోకి వస్తారు. సూర్యకుమార్‌కు వన్డేల్లో పెద్దగా రికార్డులు లేవు. కానీ ఇటీవల ఐపిఎల్ సీజన్‌లో సూపర్ ఇన్నింగ్స్‌లు ఆడాడు. సంజూ శాంసన్ ఫర్వాలేదు. అదేవిధంగా వన్డేల్లో డబుల్ సెంచరీ సాధించిన ఇషాన్ కిషన్‌కు పక్కన పెట్టడం కష్టమే. వికెట్ కీపర్‌గా కిషన్‌కే ఎక్కువ అవకాశాలు ఉంటాయనేది విశ్లేషకుల అంచనా. బౌలింగ్ విభాగం విషయానికొస్తే వైస్ కెప్టెన్ హార్థిక్ పాండ్యా నాయకత్వంలో సీమర్లు ముకేశ్‌కుమార్, సిరాజ్ తుది జట్టులో ఉంటారు. ఉమ్రాన్ మాలిక్, జయదేవ్‌కు నిరీక్షణ తప్పదు. ఇక స్పెషలిస్ట్ స్పిన్నర్ల జాబితాలో కుల్‌దీప్‌ను తీసుకునేందుకు అవకాశాలు పుష్కలం. అయితే మణికట్టు మాంత్రికుడు చాహల్‌ను పక్కన పెట్టడం కష్టమే. ఆల్‌రౌండర్లు రవీంద్రజడేజా, అక్షర్‌పటేల్ ఇద్దరినీ తీసుకుంటే బ్యాటింగ్‌కు ఉపయోగపడతారు. అప్పుడు ప్రత్యేకంగా మరో బ్యాటర్‌ను తీసుకోవాల్సిన అవసరం ఉండదు. ముగ్గురు స్పిన్నర్లు, ముగ్గురు పేసర్లు అందుబాటులో ఉన్నట్లు ఉంటుంది. ఇందులో ముగ్గురు బ్యాటింగ్ చేయగల సత్తా ఉన్న ఆటగాళ్లు కావడం విశేషం. హార్డ్ హిట్టర్ హెట్‌మయర్, పేసర్ ఒషేన్ థామస్ వెస్టిండీస్ వన్డే జట్టులోకి పునరాగమనం చేశారు. భారత్‌తో మూడు వన్డేల సిరీస్‌కు ప్రకటించిన 15 మంది సభ్యుల జట్టులో వారికి స్థానం లభించింది. నికోలస్ పూరన్, జేసన్ హోల్డర్ సెలక్షన్‌కు అందుబాటులో లేరు. హెట్‌మయర్ దాదాపు ఏడాదిగా ఏ ఫార్మాట్లోనూ విండీస్ జట్టులో లేడు. అతడు చివరిసారి 2021 జులైలో వన్డే మ్యాచ్ ఆడాడు. సెలక్షన్‌కు అందుబాటులో ఉన్నా ప్రపంచకప్ క్వాలిఫయర్స్‌కు విండీస్ సెలక్టర్లు అతన్ని ఎంపిక చేయలేదు. విండీస్ వన్డే ప్రపంచకప్‌కు అర్హత సాధించని సంగతి తెలిసిందే. భారత్, విండీస్‌ల మధ్య తొలి రెండు వన్డేలు ఈ నెల 27,29వ తేదీల్లో కింగ్‌స్టన్‌లో జరుగుతాయి. ఆగస్టు 1న మూడో వన్డేకు ట్రినిడాడ్ ఆతిథ్యమిస్తుంది. వన్డేల తర్వాత రెండు జట్లు అయిదు మ్యాచ్‌ల టి20 సిరీస్‌లో తలపడతాయి.

భారత్: రోహిత్ శర్మ, శుభమన్‌గిల్, రుతురాజ్ గైక్వాడ్, విరాట్ కోహ్లి, సూర్యకుమార్ యాదవ్, సంజూశాంసన్, ఇషాన్ కిషన్, హార్దిక్ పాండ్యా, శార్దూల్ ఠాకూర్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, యుజ్వేంద్ర చాహల్, కుల్‌దీప్ యాదవ్, జయ్‌దేవ్ ఉనద్కత్, సిరాజ్, ఉమ్రాన్ మాలిక్, ముకేశ్‌కుమార్. విండీస్: షైహోప్, రోవ్‌మన్ పావెల్, అలిక్ అథనేజ్, యనిక్ కారియా, కీసీ కార్టీ, డొమినిక్ డ్రేక్స్, షిమ్రాన్ హెట్‌మయేర్, అల్జారీ జోసెఫ్, బ్రాండన్ కింగ్, కేల్‌మేయర్స్, మోతీ, జయ్‌దెన్ సీలెస్, రొమారియో షెపెర్డ్, కెవిన్ సిన్‌క్లెయిర్, ఒషానె థామస్.



## అమ్మాయిలకు అంత కోపమా? హర్మన్‌ప్రీత్‌ను తప్పుబట్టిన షాహిద్ అఫ్రిది!

**న్యూఢిల్లీ:** టీమిండియా మహిళల కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ తీరును పాక్ మాజీ క్రికెటర్ షాహిద్ అఫ్రిది కూడా తప్పుబట్టారు. ఔట్ విషయంలో హర్మన్‌ప్రీత్ కౌర్ అంతలారియాక్ట్ అవ్వాల్సిన అవసరంలేదని అభిప్రాయపడ్డాడు. బంగ్లాదేశ్‌తో ఇటీవల ముగిసిన మూడో వన్డేలో అంపైర్ నిర్ణయంపై అసహనం వ్యక్తం చేసిన హర్మన్‌ప్రీత్‌పై ఐసిసి కఠిన చర్యలు తీసుకున్న విషయం తెలిసిందే. ఇప్పటికే హర్మన్ ప్రవర్తనను టీమిండియా మాజీ క్రికెటర్లు మదన్‌లాల్, డయానా ఎడుల్జీ తప్పుబట్టగా తాజాగా షాహిద్‌అఫ్రిది కూడా ఆమెతీరుపైవిమర్శలు గుప్పించాడు. అయితే మహిళా క్రికెట్‌లో ఇలాంటివి జరగడం చాలా అరుదు. ఎందుకంటే మహిళలు ఇంతగా ఆగ్రహానికి గురవరు. హర్మన్‌ప్రీత్‌కు విధించిన ఈ శిక్షతో భవిష్యత్తులో ఇలాంటివి జరగవనుకుంటున్నా. క్రికెట్‌లో దూకుడు సహజమే. అయితే నియంత్రించుకునే శక్తి కూడా ఉండాలి. హర్మన్ ప్రవర్తహద్దులు దాటింది. ఔట్ విషయంలో అంతగా రియాక్ట్ అవ్వాల్సిన అవసరంలేదు అని అఫ్రిది చెప్పుకొచ్చాడు.

## హెచ్‌ఎఐకు కేంద్ర క్రీడాశాఖ గుర్తింపు

### జాతీయ హ్యాండ్‌బాల్ సెక్రటరీగా జగన్‌మోహన్‌రావు ఏకగ్రీవం

### అభినందించిన మంత్రులు హరీష్‌రావు, శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్, జూలై 26,ప్రభాతవార్త:** గ్రూప్ రాజకీయాలు, వర్గపోరు, వివాదాల సుడిగుండంలా ఇన్నాళ్లూ నలిపోయిన జాతీయ హ్యాండ్‌బాల్ సంఘాన్ని తన చాణిక్యంతో తెలంగాణ హ్యాండ్‌బాల్ సంఘం అధ్యక్షులు అర్శనపల్లి జగన్మోహన్‌రావు ఎట్టకేలకు బయటపడేశారు. జగన్మోహన్‌రావు సారథ్యంలోని హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (హెచ్‌ఏఐ) జాతీయ క్రీడా సంఘంగా గుర్తిస్తూ కేంద్ర క్రీడాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. గతనెలలో జస్టిస్ దీపక్ కుమార్ శ్రీవాత్సవ్ పర్యవేక్షణలో ఎన్నికైన హెచ్‌ఏఐ నూతన కార్యవర్గాన్ని అమోదిస్తున్నట్లు కేంద్ర క్రీడాశాఖ తన ఉత్తర్వుల్లో తెలిపింది. హెచ్‌ఏఐ అధ్యక్షుడిగా దిగ్విజయ్ చౌతాలా, ప్రధాన కార్యదర్శిగా జగన్‌మోహన్‌రావు, కోశాధికారిగా కేజ్‌రాజ్‌సింగ్ ఎన్నికను ధృవీకరిస్తున్నట్లు తెలిపింది. దేశంలో హ్యాండ్‌బాల్ కార్యకలాపాలను ఇక నుంచి పూర్తిగా హెచ్‌ఏఐనే నిర్వహిస్తుందని పేర్కొంది. అంతర్జాతీయ హ్యాండ్‌బాల్ సంఘం (ఐహెచ్‌ఎఫ్), భారత ఒలింపిక్‌సంఘం ( ఐఓఏ), ఇంతకుముందే హెచ్‌ఏఐకే జైకొట్టడంతో కేంద్ర క్రీడాశాఖ కూడా హెచ్‌ఎఫ్‌ఐను పక్కనపెట్టి తెలంగాణ హ్యాండ్‌బాల్ సంఘం అధ్యక్షులు అర్శనపల్లి జగన్మోహన్‌రావు సారథ్యంలోని హెచ్‌ఏఐకి గుర్తింపు ఇచ్చింది. ఈనేపథ్యంలో ఆర్థికమంత్రి హరీష్‌రావు, క్రీడామంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్సీ కవిత, భారత ఒలింపిక్‌సంఘం ఉపాధ్యక్షులు గగన్‌నారంగ్, శాట్స్ చైర్మన్ ఆంజనేయగౌడ్, పుల్లెల గోపీచంద్, అంబటి రాయుడువంటి వారు జగన్మోహన్‌రావుకు ట్విట్టర్‌లో అభినందించారు.

**హ్యాండ్‌బాల్ అభివృద్ధే ఏకైక అజెండా : జగన్మోహన్‌రావు**

కేంద్ర క్రీడాశాఖ నుంచి హెచ్‌ఏఐకి గుర్తింపు రావడంపట్ల జగన్మోహన్‌రావు హర్షం వ్యక్తం చేశారు. హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియాపై విశ్వాసం ఉంచిన ప్రతి రాష్ట్ర సంఘానికి, క్రీడాకారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. గతరెండేళ్లుగా తన నాయత్వంపై విశ్వాసం ఉంచి హెచ్‌ఏఐతో ప్రయాణం చేసిన హ్యాండ్‌బాల్ కుటుంబసభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. త్వరలో జరగబోయే ఆసియా క్రీడల్లో భారత్ మెరుగైన ప్రదర్శన చేయడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. వచ్చే నేషనల్ గేమ్స్‌లో తిరిగి హ్యాండ్‌బాల్‌ను ప్రవేశపెట్టనున్నారని గతనెలలో ప్రీమియర్ హ్యాండ్‌బాల్ లీగ్ (పిహెచ్‌ఎల్)ను విజయవంతంగా నిర్వహించామని ,భవిష్యత్‌లో మహిళా హ్యాండ్‌బాల్‌లీగ్ కూడా నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు జగన్మోహన్‌రావు వెల్లడించారు.

# వాణిజ్యం

## బియ్యం ఎగుమతులపై ఇండియా బ్యాన్ ఎత్తేయాలి: ఐఎంఎఫ్

**న్యూఢిల్లీ, జులై 26:** బియ్యం ఎగుమతులపై భారతదేశం విధించిన నిషేధంతో గ్లోబల్ ఇన్‌ఫ్లేషన్ ముప్పు పొంచి ఉందని అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) ఆందోళన వ్యక్తంచేసింది. ఇప్పటికే పలు దేశాల్లో బియ్యం కొరత ఏర్పడిందని పేర్కొంది. అమెరికా, ఆస్ట్రేలియాలతో పాటు పలు దేశాల్లో బియ్యం కొనుగోలుకు జనం బారులు తీరుతున్నారని వెల్లడించింది. దీంతో బియ్యం ధరలు విపరీతంగా పెరిగిపోతాయని ఆందోళన వ్యక్తం చేసింది. దేశీయ అవసరాల కోసమే భారత ప్రభుత్వం బియ్యం ఎగుమతులపై బ్యాన్ విధించిందనే విషయం తమకు తెలుసని ఐఎంఎఫ్ చీఫ్ ఎకనామిస్ట్ పీరే అలివర్ గౌరించాస్ పేర్కొన్నారు. అయితే ఎకాఎకిన బ్యాన్ విధించడం వల్ల విదేశాలలో బియ్యం కొరత ఏర్పడుతుందని, సడెన్‌గా డిమాండ్ పెరగడం వల్ల ధరల్లో ఒడుదుడుకులు ఏర్పడతాయని చెప్పారు. ఇది గ్లోబల్ ఇన్‌ఫ్లేషన్‌కు దారితీస్తుందని వివరించారు. ఈ నేపథ్యంలో రైస్‌పై విధించిన బ్యాన్‌ను సాధ్యమైనంత త్వరగా ఎత్తివేసేలా తాము ఇండియాను ప్రోత్సహిస్తామని ఆయన వివరించారు. ఈ నెల 20న కేంద్ర ప్రభుత్వం రైస్ ఎగుమతులపై ఆంక్షలు విధించింది. నాన్ బాస్మతి రైస్ ఎగుమతులపై బ్యాన్ విధించింది.



దేశీయ అవసరాల దృష్ట్యా ఈ నిర్ణం తీసుకుంది. అయితే బాస్మతి రైస్, పారాబాయిల్డ్ రైస్‌లపై ఎలాంటి ఆంక్షలు విధించలేదు. వైట్‌రైస్‌ను అమెరికాతో పాటు ఆస్ట్రేలియా, థాయ్‌లాండ్, ఇటలీ, స్పెయిన్, శ్రీలంక తదితర దేశాలకు ఇండియా ఎగుమతి చేస్తోంది. భారత ప్రభుత్వ నిర్ణయంతో అమెరికాలో బియ్యం కోసం డిపార్ట్‌మెంట్ స్టోర్ల ముందు జనం బారులుతీరారు. బియ్యం బస్తాలను అర్జెంటుగా కొని తీసుకెళ్లేందుకు క్యూ కట్టారు. దీంతో డిపార్ట్‌మెంట్ స్టోర్లలో తాత్కాలికంగా రైస్‌కు కొరత ఏర్పడింది. తాజాగా ఆస్ట్రేలియాలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. బియ్యం కొనుగోలు చేసేందుకు క్యూలలో నిల్చున్న జనం ఫోటోలు, విడి యోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

## ఆర్‌బిఎల్ వాటాలపై మహీంద్రా ఫోకస్!

**న్యూఢిల్లీ, జులై 26:** రత్నాకర్ బ్యాంకు లిమిటెడ్‌లో దేశీయ కార్పొరేట్ దిగ్గజం మహీంద్రా గ్రూప్ వాటాలు కొనుగోలు చేయనున్నట్లు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్నవారు వెల్లడించారు. దాదాపు 4శాతం వాటాను ఓపెన్ మార్కెట్‌లో కొనుగోలు చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంపై స్పందించడానికి ఆర్‌బిఎల్ బ్యాంకు నిరాకరించింది. ఈ బ్యాంకులో వ్యూహాత్మక వాటాదారుగా ఉండేందుకు అనుమతి లభిస్తే 15-20 శాతం వాటాను దక్కించుకోవాలని మహీంద్రా భావిస్తోంది. ప్రస్తుతం ఆర్‌బిఐ నిబంధనల ప్రకారం దిగ్గజ పారిశ్రామిక సంస్థలు అత్యధికంగా ఏదైనా బ్యాంకులు 10శాతం వరకూ వాటాలను కొనుగోలు




చేయవచ్చు. కానీ ప్రమోటర్లుగా మాత్రం ఉండకూడదు. అంతేకాకుండా ఈ సంస్థలకు బ్యాంకింగ్ లైసెన్స్‌లను ఇవ్వడాన్ని కూడా నిషేధించింది. వాస్తవానికి ఈ గ్రూప్ గతంలో మహీంద్రా అండ్ మహీంద్రా ఫైనాన్షియల్ సర్వీస్ ద్వారా ఆర్థిక సేవల రంగంలోకి అడుగు పెట్టింది. మరోవైపు ఆర్‌బిఎల్ బ్యాంకు గత కొన్నేళ్లుగా ఒడుదుడుకులను ఎదుర్కొంటోంది. పదవీకాలం పొడిగించకపోవడంతో బ్యాంకు ఎండి, సిఇఒగా విశ్వేశ్వర్ అహుజా వైదొలిగారు. ఆయన హఠాత్తుగా వైదొలగడం, ఆర్‌బిఐ ఈ బ్యాంకు కార్యకలాపాలు, ఆర్థిక పటిష్టతపై దృష్టి పెట్టింది. ఈ బ్యాంకులో బేరింగ్స్ ఏషియాకు 10 శాతం వాటా, గజా కేపిటల్, సిడిసిలు ఈ బ్యాంక్‌లో వాటాదారులుగా ఉన్నారు. ఇటీవల ఆర్‌బిఐ బ్యాంకు జూన్ త్రైమాసికంలో రూ.288 కోట్ల నికరలాభాన్ని ప్రకటించింది. గత ఆర్థికసంవత్సరం ఇదే సమయంలో వచ్చిన లాభంతో పోలిస్తే ఇది 43శాతం అధికం. నికర వడ్డీ ఆదాయం 21శాతం పెరిగి రూ.1,246 కోట్లకు చేరింది. రుణాలు 21 శాతం వృద్ధి చెందడంతో నికర వడ్డీ మార్జిన్ కూడా 0.48శాతం పెరిగి 4.84 శాతానికి చేరింది.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జులై 26:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎల్‌అండ్‌టి, టాటా మోటార్స్ వంటి ప్రధాన షేర్లలో కొనుగోళ్లు జోరందుకోవడం, అమెరికా ఫెడ్ నిర్ణయం కారణంగా అంతర్జాతీయంగా మార్కెట్లలో మిశ్రమంగా ట్రేడవుతున్న వేళ దేశీయ సూచీలు రాణించాయి. ఉదయం సెన్సెక్స్ 66,434 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 66,897 వద్ద గరిష్టానికి చేరిన సూచి చివరికి 351.49 పాయింట్లు లాభపడి 66,707.20 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 97.70 పాయింట్ల లాభంతో 19,778.30 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82 వద్ద నిలిచింది. ఎల్‌అండ్‌టి, ఐటిసి, రిలయన్స్ ఇండస్ట్రీస్, సన్‌ఫార్మా, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు పుంజుకున్నాయి. బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, మహీంద్రా అండ్ మహీంద్రా, టెక్ మహీంద్రా, ఏసియన్




పెయింట్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. మొదటి త్రైమాసికంలో లార్సెన్ అండ్ టూబ్రో ఏకీకృత ప్రాతిపదికన రూ.3,116.12 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. గతేడాదితో పోలిస్తే ఇది 36శాతం అధికం. చరిత్రలో తొలిసారి రూ.10వేల కోట్ల విలువైన షేర్లను టెండర్ ఆఫర్ పద్ధతిలో కొనుగోలు చేసేందుకు నిర్ణయించింది. ఈ నేపథ్యంలో కంపెనీ షేర్లు రాణించాయి. మార్కెట్ ముగిసే సమయానికి ఎన్‌ఎస్‌ఇలో 3.56శాతం లాభంతో రూ.2,652 వద్ద ఆ కంపెనీ షేర్లు నిలిచాయి. టాటా మోటార్స్ మొదటి త్రైమాసికంలో ఏకీకృత ప్రాతిపదికన రూ.3,300.65 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. 2022-23 ఇదే కాలంలో సంస్థ రూ.4,950.97 కోట్ల నికర నష్టాన్ని చవిచూసింది. బ్రిటన్‌లోని అనుబంధ సంస్థ జాగ్వార్ లాండ్ రోవర్ పనితీరు మెరుగవ్వడం, వాణిజ్య వాహనాల వ్యాపారం రాణించడం వల్లే ఈ సారి భారీ లాభాలు నమోదు చేయగలిగింది. ఈ క్రమంలో ఉదయం 4శాతం మేర రాణించినప్పటికీ, చివరికి 0.26శాతం లాభంతో 641 రూపాయల వద్ద నిలిచింది.

## 'వీసా'తో అదానీ గ్రూప్ డీల్!

**న్యూఢిల్లీ, జులై 26:** ఈ మధ్య జనం క్రెడిట్ కార్డులను విపరీతంగా వాడేస్తున్నారు. అందులోనూ ఆయా కంపెనీలతో చేతులు కలిపిన కో బ్రాండెడ్ కార్డులకు విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. తద్వారా ఆ సంస్థలు ఇచ్చే ఆఫర్ల ద్వారా పెద్ద మొత్తంలో ఆదా చేసుకునే అవకాశం ఉండడంతో ఎక్కువగా ఆసక్తి చూపిస్తున్నారు. ప్రముఖ దేశీయ దిగ్గజ వ్యాపార సంస్థ అదానీ గ్రూప్‌తో పేమెంట్ కంపెనీ వీసా చేతులు కలిపింది. కోబ్రాండెడ్ కార్డులు జారీ చేసేందుకు వీలుగా ఇరు కంపెనీల మధ్య ఒప్పందంపై సంతకాలు కూడా జరిగాయి. తద్వారా ఇండియాలో మరింతగా విస్తరించేందుకు వీసాకు అవకాశం ఏర్పడనుంది. 'రిటైల్, ఎయిర్‌పోర్ట్స్, ఆన్‌లైన్ ప్రయాణ సేవల ద్వారా ఇప్పటికే 400 మిలియన్ల వినియోగదారులకు సేవలందిస్తునాము. కాగా ప్రస్తుతం తీసుకున్న



ఈ చర్య వల్ల బిజినెస్ ఉన్నత శిఖరాలకు చేరుతుందని ఆశిస్తున్నాం' అని వీసా సిఇఒ ర్యాన్ మెక్‌ఇనెర్నీ తెలిపారు. అదానీ ఆధ్వర్యంలోని విమానాశ్రయాల ద్వారా ప్రయాణించే కస్టమర్‌లకు, ఆన్‌లైన్ ట్రావెల్ బుకింగ్ పోర్టల్ క్లియర్‌ట్రిప్, ట్రైన్ బుకింగ్ ప్లాట్‌ఫారమ్ అదానీ వన్ ఉపయోగించే వారికి ఈ ఒప్పందం వల్ల వీసా యాక్సెస్ లభిస్తుంది.

## రియల్‌మీ నుంచి ఉన్నతోద్యోగులు అవుట్!

**ముంబై, జులై 26:** ప్రముఖ స్మార్ట్‌ఫోన్ల తయారీ సంస్థ రియల్‌మీకి మరో షాక్ తగిలింది. కొంతమంది సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లతో సహా డజను మందికిపైగా ఉద్యోగులు రియల్‌మీ ఇండియా సంస్థకు రాజీనామా




చేసినట్లు తెలిసింది. కొన్ని రోజుల క్రితం రాజీనామా చేసిన మాజీ సిఇఒ మాధవ్ సేత్ పెట్టిన కొత్త సంస్థ హానర్ టెక్‌లో చేరేందుకే ఆ ఉద్యోగులు రియల్‌మీని వీడినట్లు సమాచారం. రియల్‌మీ ఇండియా సంస్థకు చెందిన అత్యున్నత డైరెక్టర్లతో పాటు పలువురు ఉద్యోగులు మాధవ్ సేత్ కొన్ని కంపెనీ హానర్ టెక్‌లో చేరిన నేపథ్యంలో రియల్‌మీ ఇండియా సంస్థలో మరిన్ని సామూహిక రాజీనామాలు ఉండే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రాజీనామా చేసిన సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లలో మాజీ సేల్స్ డైరెక్టర్ సేల్స్ డైరెక్టర్ దీపేష్ పునమియా కూడా ఉన్నారు. ఇటీవల ఆయన హానర్ టెక్ కంపెనీలో అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్‌గా చేరారు. కాగా ఉద్యోగుల రాజీనామాల విషయంపై రియల్‌మీ సంస్థ నుంచి ఎటువంటి స్పందనా లేదు. ఎగుమతులకు సంబంధించిన కొత్త వెంచర్‌ను ప్రారంభించడం కోసమని మాధవ్ సేత్ జూన్ నెల్లో రాజీనామా చేశారు. అప్పటి వరకు కంపెనీలో ఆయన ఐదేళ్లు పనిచేశారు. రియల్‌మీ కంపెనీకి వైస్ ప్రెసిడెంట్‌గా, రియల్‌మీ ఇంటర్నేషనల్ బిజినెస్ గ్రూప్‌నకు ప్రెసిడెంట్‌గా వ్యవహరించారు.

## అసర్ఫీ హాస్పిటల్ లిస్టింగ్ అదుర్స్

**ముంబై, జులై 26:** స్టాక్ మార్కెట్లోకి అసర్ఫీ హాస్పిటల్ షేర్లు బుధవారం ఎంట్రీ ఇచ్చింది. తొలి రోజే దాదాపు 100శాతం ప్రీమియంతో బిఎస్‌ఇ ఎన్‌ఎస్‌ఇ ఎక్స్ఛేంజ్‌లో అడుగుపెట్టాయి. దీని లిస్టింగ్ ధర ఒక్కో షేరుకు 98.80 రూపాయలుగా ఉంది. ఆ తర్వాత కొద్ది సేపటికే ఇంట్రాడే ట్రేడింగ్‌లో స్టాక్ గరిష్టమైన 103.74 రూపాయలకు చేరింది. అయితే కంపెనీ షేర్లను అసలు 52 రూపాయలకి విక్రయించింది. దీంతో ఇన్వెస్టర్ల పెట్టుబడి ఏకంగా రెండింతలైంది. అసర్ఫీ హాస్పిటల్ ఐపిఒ జులై 17న ప్రారం భమై జులై 19న ముగిసింది. దీని కోసం ఐపిఒ ప్రైస్ బ్యాండ్ విడుదల చేసిన కంపెనీ 51-52 రూపాయలుగా నిర్ణయించింది. ఈ క్రమంలో కంపెనీ 51.80 లక్షల ఈక్విటీ షేర్లను విక్రయించింది. వీటి మొత్తం విలువ 26.94 కోట్ల రూపాయలుగా ఉంది. ఐపిఒకు హేమ్ సెక్యూరిటీస్ లిమిటెడ్ పబ్లిక్ ఇష్యూకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్‌గా ఉండగా, కామియో కార్పొరేట్ సర్వీసెస్ ఐపిఒ రిజిస్ట్రార్‌గా వ్యవహరించింది. ఐపిఒలో రిటైల్ ఇన్వెస్టర్లు కనీసం




1,04,000 రూపాయల మొత్తాన్ని పెట్టుబడిగా పెట్టాల్సి ఉంటుంది. ఇందుకోసం ఒక్కో లాట్ సైజ్ రెండు వేల షేర్లుగా కంపెనీ నిర్ణయించింది. ఐపిఒ ద్వారా సేకరించిన నిధులను కంపెనీ జార్ఖండ్‌లోని రంగూని కేన్సర్ ఆసుపత్రికి ఖర్చు చేయనున్నట్లు వెల్లడించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.